ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

site.singidinews.com

మంగళవారం 17 నవంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 151 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

మనీలాలో వందేమాతరం నినాదాలతో

మోదీకి గ్రాండ్ వెల్కమ్

రెండు రోజుల పాటు ఫిలిప్పీన్స్‌లో ప్రధాని పర్యటన

23వ ఆసియాన్-ఇండియా, 21వ తూర్పు ఆసియా సదస్సుల్లో పాల్గొననున్న మోదీ

2





ఎలాంటి యుద్ధానికైనా

భారత నేవీ సిద్ధం!

నేవీ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ స్పష్టీకరణ

నాలుగు దశాబ్దాల్లో నౌకాదళం గణనీయ అభివృద్ధి

సైబర్, స్పేస్ వార్‌ఫేర్‌తో మారుతున్న యుద్ధ స్వరూపం

2

‘ఇటీవల విన్న అత్యుత్తమ జోక్ ఇదే’

ఉత్తమ్ వ్యాఖ్యలపై కేటీఆర్ సెటైర్లు!

కాంగ్రెస్ జోకర్లను ఎన్నుకుంటే ఇలాంటి సర్కస్ చూడాల్సిందేనని విమర్శ



నగరంలో తాగునీటి కొరత లేదని, వచ్చే వర్షాకాలం వరకు రిజర్వాయర్లలో సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’లో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మంత్రి ప్రకటన ఈ మధ్యకాలంలో తాను విన్న అత్యుత్తమ జోక్ అని ఎద్దేవా చేశారు. ‘కాంగ్రెస్ జోకర్లను ఎన్నుకుంటే ఇలాంటి సర్కస్‌నే ఆశించాలి మరి’ అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. నగరంలో క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మంత్రివర్యుల ప్రకటనలకు భిన్నంగా ఉన్నాయని విమర్శించారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా తాగునీటి లభ్యతపై ప్రభుత్వం ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు.

2

-హైదరాబాద్, నవంబర్ 16 (సింగిడి)

ఆ బాజా.. పోలీసు ఖలేజా

క్రమశిక్షణకు, ఐక్యతకు పోలీస్ బ్యాండ్లు ప్రతీకలు

సంగీతంతో పోలీసులకు, ప్రజలకు మధ్య అనుబంధం

27వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలను ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్



ఆ అడుగుల్లో ఓ క్రమం.. ఆ స్వరాల్లో ఓ శక్తి.. ఆ రిథమ్‌లో ఓ ప్రత్యేకత. కవాతుకు సంగీతం తోడైతే ఆ దృశ్యమే స్ఫూర్తిదాయకం. పోలీస్ బ్యాండ్ల(బాజా)స్వరాలు సిబ్బందిలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా వీక్షకుల్లోనూ ఉత్సాహాన్ని నింపుతాయి.



మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి నవంబర్16 (సింగిడి):

పోలీస్ వ్యవస్థలో బ్యాండ్లు కేవలం సంగీత బృందాలు మాత్రమే కాదు.. సంస్థాగత గౌరవం, ఐక్యతకు ప్రతిరూపాలని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, జవహర్‌నగర్‌లో ఉన్న సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో సోమవారం 27వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ బ్యాండ్లు క్రమ శిక్షణ, సమన్వయం, బృందస్ఫూర్తికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని అన్నారు.ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ నిర్వహిస్తున్న ఈ పోటీలు నవంబర్ 16 నుంచి 20వ తేదీ వరకు ఐదు రోజులపాటు కొనసాగనున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల పోలీస్ విభాగాలు, కేంద్ర సాయుధ బలగాలకు చెందిన 25కు పైగా బ్యాండ్ బృందాలు పాల్గొంటుండగా, సుమారు 1,500 మంది సిబ్బంది తమ సంగీత నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు.



సంగీతంతో సమైక్యత

జాతీయ వేడుకలు, అధికారిక కవాతులు, గౌరవ వందనాలు, పోలీసు స్మారక దినోత్సవాల్లో బ్యాండ్లకు విశిష్ట స్థానం ఉందని డీజీపీ తెలిపారు. సంగీతానికి భాష, ప్రాంతం, సంస్కృతి వంటి భేదాలు అడ్డుకావని, పోలీసులకు, ప్రజలకు మధ్య సాన్నిహిత్యాన్ని పెంచడంలో అది కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. నిరంతర సాధనతో ప్రతిభను మెరుగుపరుచుకుంటూ క్రమశిక్షణను చాటుతున్న బ్యాండ్ సభ్యులను అభినందించారు.1999లో తొలిసారిగా అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలకు సీఆర్‌పీఎఫ్ ఆతిథ్యమిచ్చిందని, అప్పటి నుంచి ఈ పోటీలు దేశవ్యాప్తంగా పోలీస్, కేంద్ర సాయుధ బలగాల సంగీత ప్రతిభకు ప్రతిష్ఠాత్మక వేదికగా మారాయని గుర్తుచేశారు. 2023 నుంచి మహిళా పోలీస్ సిబ్బంది బ్యాండ్ బృందాల్లో అధిక సంఖ్యలో పాల్గొనడం సమానత్వం, ప్రగతిశీల దృక్పథానికి నిదర్శనమన్నారు.ఈ పోటీల్లో భాగంగా వివిధ రాష్ట్రాల పోలీస్ విభాగాలు, కేంద్ర సాయుధ బలగాల బ్యాండ్ సభ్యులు ఒకే బృందంగా ఏర్పడి సంయుక్త కవాతు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

హైదరాబాద్‌లో ప్రత్యేక ప్రదర్శనలు.

పోలీస్ బ్యాండ్ల సంగీత వైభవాన్ని సామాన్య ప్రజలకు చేరువ చేసేందుకు హైదరాబాద్‌లో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. నవంబర్ 17న సాయంత్రం హైటెక్స్ శిల్పారామం వద్ద ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ సమక్షంలో, నవంబర్ 18న హైదరాబాద్‌లోని మినీ పార్కులో సంగీత దర్శకుడు తమన్ సమక్షంలో బ్యాండ్ ప్రదర్శనలు జరగనున్నాయి.ఈ కార్యక్రమాలతో నగరవాసులు, పర్యాటకులు పోలీస్, కేంద్ర సాయుధ బలగాల సంగీత ప్రతిభను ప్రత్యక్షంగా ఆస్వాదించే అవకాశం కలగనుంది. మొత్తంగా ఐదు రోజులపాటు జరిగే ఈ జాతీయ స్థాయి పోటీలు సంగీతం, క్రమశిక్షణ, సంప్రదాయాలు, జాతీయ సమైక్యతకు వేదికగా నిలవనున్నాయి.



ఇచ్చిన హామీలు నెరవేర్చాకే

సిద్ధిపేటకు రావాలి!

సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు విమర్శలు

రుణమాఫీ, రైతుబంధుపై నిలదీత.. 230 రోజులైనా హామీ అమలు కాలేదని ఆరోపణ

ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్న

2



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధిపేట పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. గతంలో రెండుసార్లు సిద్ధిపేటకు వచ్చిన సీఎం ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని ఆరోపించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తర్వాతే సిద్ధిపేటకు రావాలని డిమాండ్ చేశారు.

-సిద్ధిపేట, నవంబర్ 16 (సింగిడి)



ఏదేశీ నేత వ్యాఖ్యలపై రగడ

దేశ వ్యతిరేక శక్తులకు కాంగ్రెస్ అండ

రాహుల్ గాంధీపై బీజేపీ ఫైర్..

తెలంగాణ నిధుల ఖర్చుపై నిలదీత

2

కుటుంబంపై అవాస్తవ కథనాలే

ఆత్మకథకు ప్రేరణ!



తన కుటుంబం గురించి ప్రచారంలో ఉన్న అవాస్తవ, బాధాకరమైన కథనాలే ఆత్మకథ రాయడానికి ప్రేరణగా నిలిచాయని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ వెల్లడించారు. ‘బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్’ పేరుతో ఆమె రచించిన ఆత్మకథను సోమవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అధికారికంగా ఆవిష్కరించారు.

-న్యూఢిల్లీ, నవంబర్ 16 (సింగిడి)

‘బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్’ పుస్తకావిష్కరణలో సోనియా గాంధీ వెల్లడి

ఇందిర, రాహుల్, ప్రియాంకపై బాధాకరమైన కథనాలు ప్రచారం

పుస్తకం రాయాలని పిల్లలే ప్రోత్సహించారు

2

భారతీయ సంస్కృతిలో ఇమిడిపోవడానికి తొలినాళ్లలో ఇబ్బందులు పడ్డా.. క్రమంగా అలవాటు చేసుకున్నా

రెండో దశ పంచాయతీ

ఎన్నికలకు నోటిఫికేషన్

4,970 గ్రామ పంచాయతీలు, 49,274 వార్డులకు ఎన్నికలు

ఈ నెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణ

29న పోలింగ్.. అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి

డిసెంబర్ 2తో ముగియనున్న మూడు దశల ఎన్నికల ప్రక్రియ

2

ఆంధ్రప్రదేశ్‌లో రెండో దశ పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ విడతలో 4,970 గ్రామ పంచాయతీలతో పాటు 49,274 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. 29న పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. అవసరమైన చోట ఈ నెల 30న రీపోలింగ్ నిర్వహిస్తారు. ఈ వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా వెల్లడించారు.

- అమరావతి, నవంబర్ 16 (సింగిడి)



7 లక్షల మందికి ఊరట..

తనఖా పట్టాలు వెనక్కి!

గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు తిరిగి ఇవ్వాలని నిర్ణయం

కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు

2



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణ పథకాల కింద ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. గతంలో బ్యాంకు రుణాల కోసం తనఖా పెట్టిన ఇంటి పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల మందికి ప్రయోజనం కలగనుంది. ఈ విషయాన్ని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

-హైదరాబాద్, నవంబర్ 16 (సింగిడి)



రాష్ట్ర పండుగగా రామోజీ జయంతి

ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

2

రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ సభలో పాల్గొన్న అమిత్ షా, గవర్నర్, చంద్రబాబు, పవన్

తొమ్మిది రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు అవార్డుల ప్రదానం

రాజధాని అమరావతి పేరును శాస్త్రీయంగా సూచించింది రామోజీరావేనన్న సీఎం

త్వరలో ‘భైరవ’ యాత్ర చేపడతా!

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటన

పాంచజన్య సంకల్పంలో భాగంగా రాష్ట్రవ్యాప్త పర్యటన

హరీశ్‌రావు అవినీతిపై సీబీసీఐడీ, సీవీసీకి ఆధారాలు

రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్



జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ‘వారాహి’ పేరుతో యాత్ర చేపట్టిన తరహాలోనే తాను ‘భైరవ’ యాత్రతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ‘పాంచజన్య సంకల్పం’లో భాగంగా భైరవ వాహనంపై త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నట్లు వెల్లడించారు.

2

- నిజామాబాద్, నవంబర్ 16 (సింగిడి)



మనీలాలో వందేమాతరం నినాదాలతో

మోదీకి గ్రాండ్ వెల్కమ్

న్యూఢిల్లీ, నవంబర్ 16 (సింగిడి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం నుంచి రెండు రోజుల పాటు ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో పర్యటించనున్నారు. ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్. మార్కోస్ జూనియర్ ఆహ్వానం మేరకు ఆయన ఈ పర్యటన చేపట్టనున్నారు. మంగళవారం జరిగే 23వ ఆసియాన్-ఇండియా సదస్సు, 21వ తూర్పు ఆసియా సదస్సు (ఈఏఎస్)లో మోదీ పాల్గొంటారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన హాజరవుతున్న 13వ ఆసియాన్-ఇండియా సదస్సు ఇది. ఈ ఏడాది ఆసియాన్ కూటమికి ఫిలిప్పీన్స్ అధ్యక్షత వహిస్తోంది.

పర్యటనలో భాగంగా ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఏర్పాటు చేసే విందులో మోదీ పాల్గొననున్నారు. పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించడంతో పాటు ప్రవాస భారతీయులతోనూ భేటీ అయ్యే అవకాశం ఉంది. 49వ ఆసియాన్ సదస్సు కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు వివిధ దేశాల అధినేతలు మనీలాకు చేరుకోనుండటంతో ఈ పర్యటనకు అంతర్జాతీయంగా ప్రాధాన్యత ఏర్పడింది.

సముద్ర భద్రతకు ప్రాధాన్యం

2026ను 'ఆసియాన్-ఇండియా సముద్ర సహకార సంవత్సరం'గా ప్రకటించిన నేపథ్యంలో మోదీ పర్యటన కీలకంగా మారింది. సముద్ర భద్రత, రక్షణ రంగంలో సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరు పక్షాలు దృష్టి సారించనున్నాయి. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన మిలన్-2026, కొచ్చిలో జరిగిన సముద్ర భద్రత సదస్సు, రక్షణ ఎగుమతుల పెరుగుదల భారత్-ఆసియాన్ సంబంధాలకు మరింత బలాన్నిచ్చాయి.

వాణిజ్యం, పెట్టుబడులపై చర్చలు

ఆసియాన్-ఇండియా సదస్సులో 2026-2030 కార్యాచరణ ప్రణాళిక అమలుపై నేతలు సమీక్షించనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. ప్రాంతీయ ఆర్థిక సంబంధాలను మరింత విస్తరించుకునే దిశగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

ఇండో-పసిఫిక్ భద్రతపై భారత్ గళం

21వ తూర్పు ఆసియా సదస్సులో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత నౌకాయానం, అంతర్జాతీయ చట్టాల గౌరవం వంటి అంశాలను భారత్ ప్రధానంగా ప్రస్తావించనుంది. ఉగ్రవాదం, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా కట్టడికి ప్రాంతీయ దేశాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని మోదీ వివరించనున్నారు. సముద్ర మార్గాల భద్రతతో పాటు ప్రాంతీయ శాంతి, స్థిరత్వం కోసం భారత్ తన వైఖరిని స్పష్టం చేయనుంది.

ఇచ్చిన హామీలు నెరవేర్చాకే సిద్ధిపేటకు రావాలి!

ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేట పర్యటనకు రానున్న నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు బహిరంగ లేఖ విడుదల చేశారు. సిద్ధిపేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. గత పర్యటనల్లో సీఎం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నిలిపివేసిన అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని ప్రజల పక్షాన డిమాండ్ చేశారు.

రుణమాఫీ, రైతు భరోసా హామీలు నెరవేర్చాలి

ముఖ్యమంత్రి సిద్ధిపేటకు వస్తున్నారంటే మేలు జరుగుతుందని ప్రజలు ఆశిస్తారని.. గతంలో కేసీఆర్ వస్తే మల్లన్న సాగర్, మెడికల్ కాలేజీ, కలెక్టరేట్ వంటివి ప్రారంభించారని హరీశ్ రావు గుర్తుచేశారు. కానీ రేవంత్ రెడ్డి రెండుసార్లు సిద్ధిపేటకు వచ్చినా ఒక్క మేలూ జరగలేదని విమర్శించారు.

రుణమాఫీ లెక్కలు: 2024 మే 2న అంబేద్కర్ చౌరస్తాలో కొమురవెల్లి మల్లన్న సాక్షిగా ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం హామీ ఇచ్చారని, మూడు ఆగస్టు 15లు గడిచినా పూర్తిస్థాయిలో మాఫీ కాలేదని హరీశ్ రావు ఆరోపించారు. ఒక్క సిద్ధిపేట నియోజకవర్గంలోనే 20,514 మందికి మాఫీ అయితే, ఇంకా 22,819 మందికి కాలేదని తెలిపారు.

రైతు భరోసా జాప్యం: రెండోసారి 2026 మార్చి 22న కేసీఆర్ నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్పుడు 45 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా వేస్తామని చెప్పి, 230 రోజులు గడిచినా నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ హామీలను నెరవేర్చి సిద్ధిపేటకు వస్తే తానే స్వయంగా బొకే ఇచ్చి స్వాగతం పలుకుతానని హరీశ్ రావు పేర్కొన్నారు.

వెటర్నరీ కాలేజీ రద్దు, రూ.1,070 కోట్ల పనుల నిలిపివేతపై ఆగ్రహం

కేసీఆర్ మంజూరు చేసి పనులు జరుగుతున్న సిద్ధిపేట వెటర్నరీ కాలేజీని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే (2024 ఫిబ్రవరి 29న) రద్దు చేసి కొడంగల్‌కు తరలించారని హరీశ్ రావు ఆరోపించారు. ఆ కాలేజీని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే సిద్ధిపేట ప్రాంతానికి మంజూరైన ఔటర్ రింగ్ రోడ్డు (రూ.160 కోట్లలో 90% పనులు పూర్తి), బీఎస్సీ అగ్రికల్చర్ కాలేజీ, శిల్పారామం, ఎస్సీ మహిళా రెసిడెన్షియల్, స్పోర్ట్స్ స్టేడియం, ఆడిటోరియం, వెజ్-నాన్ వెజ్ మార్కెట్ సహా మొత్తం రూ.1,070 కోట్ల పనులను నిలిపివేశారని, వాటిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు.



సిద్ధిపేటపై వివక్ష తగదు

రాష్ట్రంలోని 87 నియోజకవర్గాలకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లను మంజూరు చేసి, సిద్ధిపేటకు ఎందుకు ఇవ్వలేదని హరీశ్ రావు ప్రశ్నించారు. సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని సిద్ధిపేట పాఠశాలల్లో నిలిపివేశారని, రిబ్బన్ కట్ చేసి ఏడాదైనా 50 పడకల ఆయుష్ ఆసుపత్రిలో వైద్య సేవలు మొదలుపెట్టలేదని విమర్శించారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల, పొన్నం పరామర్శించి వెళ్లినా, ఇప్పటివరకు ఒక్క పైసా పరిహారం అందలేదని అన్నారు.

సాగునీటి కాలువలు, మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలు

మల్లన్న సాగర్ నిర్వాసితులకు కోర్టు స్టేలు క్లియర్ అయినా మూడేళ్లుగా పరిహారం ఇవ్వడం లేదని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం నుంచి నీళ్లు ఎత్తిపోయకపోవడం, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ కాలువల తవ్వకాన్ని నిలిపివేయడం వల్ల జిల్లాకు కృత్రిమ కరువు తెచ్చారని ఆరోపించారు. 95 శాతం పూర్తయిన ఇర్కోడ్ లిఫ్ట్ పథకం మిగిలిన 5 శాతం పనులను, 50 శాతం పూర్తయిన తపాస్‌పల్లి కాలువ పనులను, గౌరవెల్లి రిజర్వాయర్ కాలువలను పూర్తి చేసి రైతులకు నీళ్లివ్వాలని డిమాండ్ చేశారు.

ఆరు గ్యారెంటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు

పంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని బాండ్ పేపర్లు రాసిచ్చిన ప్రభుత్వం.. రూ.4 వేల పింఛన్ కింద ఒక్కో అవ్వాతాతకు రూ.72 వేలు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున రూ.90 వేలు బాకీ పడిందని హరీశ్ రావు విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.19,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.600 కోట్లు కూడా ఇవ్వక పోవడంతో 20 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

కాళేశ్వరంపై ఢిల్లీ వ్యాఖ్యలకు కౌంటర్

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాళేశ్వరం ప్రాజెక్టుపై అవాస్తవాలు మాట్లాడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని నాటి కేంద్ర మంత్రి ఉమాభారతి, సీడబ్ల్యూసీ ఇచ్చిన లేఖలను, మహారాష్ట్ర సీఎం పృథ్వీరాజ్ చౌహాన్ అభ్యంతరాలను అసెంబ్లీ సాక్షిగా చూపించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాంలో మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరుతో కమీషన్లు తీసుకున్నారని, మూడేళ్ల పాలనలో కృష్ణా జలాల్లో అత్యల్ప నీటిని ఎత్తిపోయడం వల్లే వానాకాలంలో 25 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని ఆరోపించారు. కొడంగల్‌లో ఓడించానన్న కోపాన్ని సిద్ధిపేట ప్రజలపై చూపొద్దని, ఇచ్చిన హామీలను నెరవేర్చి సీఎం కుర్చీ గౌరవాన్ని కాపాడుకోవాలని హరీశ్ రావు హితవు పలికారు.

రెండో దశ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్

18 నుంచి నామినేషన్లు

రెండో దశ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి బుధవారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఈ ప్రక్రియ ముగియనుంది. రాష్ట్రంలోని 13,167 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది.

మూడో దశలో విశాఖ జిల్లా

రెండో దశ ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లాలోని ఏ గ్రామ పంచాయతీకి కూడా పోలింగ్ నిర్వహించడం లేదు. జిల్లాలోని నాలుగు మండలాల పరిధిలో ఉన్న 79 గ్రామ పంచాయతీలు, 802 వార్డులకు మూడో దశలో ఎన్నికలు జరగనున్నాయి. రెండో దశలో అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో 383 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు, గుంటూరు జిల్లాల్లో 87 చొప్పున పంచాయతీలకు పోలింగ్ జరగనుంది.

డిసెంబర్ 2తో ముగింపు

తొలి దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఈ నెల 26న జరగనుంది. ఈ విడత నామినేషన్ల స్వీకరణ గడువు మంగళవారంతో ముగియనుంది. మూడో దశ ఎన్నికలకు ఈ నెల 19న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. గుంటూరు జిల్లాలో తొలి దశ ఎన్నికలు లేవు.

రెండో, మూడో దశల్లో కలిపి ఆ జిల్లాలో 2,018 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మూడు దశల ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ 2తో పూర్తికానుంది.

కుటుంబంపై అవాస్తవ కథనాలే ఆత్మకథకు ప్రేరణ!

తన అత్త ఇందిరా గాంధీ, పిల్లలు రాహుల్, ప్రియాంకతో పాటు కుటుంబ సభ్యుల గురించి ప్రచారంలో ఉన్న అసత్యాలకు వాస్తవాల రూపంలో సమాధానం చెప్పాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని రాసినట్లు తెలిపారు. తమ కుటుంబం చుట్టూ ఎన్నో కథలు, అబద్ధాలు అల్లుతున్నారని, వాస్తవాలతో సంబంధం లేని బాధాకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని సోనియా గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. తన భావాలను, కుటుంబం గురించి తనకు తెలిసిన విషయాలను ప్రజలతో పంచుకోవడానికి ఈ పుస్తకం ఒక మార్గంగా భావించానని చెప్పారు. ఇతరులు రాసిన కథనాలకు భిన్నంగా తమ కుటుంబ జీవితాన్ని అర్థం చేసుకునే అవకాశం పాఠకులకు కల్పించడమే తన ప్రయత్నమని వివరించారు.

పిల్లల ప్రోత్సాహంతోనే రచన

మొదట్లో వ్యక్తిగత జీవితంలోని విషయాలను బయట పెట్టేందుకు తాను సంకోచించానని సోనియా తెలిపారు. అయితే పిల్లలు రాహుల్, ప్రియాంక పుస్తకం రాయాలని ప్రోత్సహించడంతో అంగీకరించినట్లు వెల్లడించారు. గతంలోని కొన్ని బాధాకరమైన సంఘటనలను మళ్లీ గుర్తుచేసుకోవడం కూడా కష్టంగా అనిపించిందన్నారు. తానెప్పుడూ దైరీ రాసే అలవాటు చేసుకోలేదని, అందువల్ల తన జీవితం, రాజకీయ అనుభవాలను అక్షరబద్ధం చేయడం సవాలుగా మారిందని పేర్కొన్నారు.



భారతీయ సమాజంలో ఇమిడిపోవడానికి కష్టాలు

తన ఆత్మకథకు 'బిలాంగింగ్' అనే పేరు పెట్టడం వెనుక ఉన్న భావనను కూడా సోనియా వివరించారు. ఒక కొత్త సమాజంలో భాగంగా మారడానికి తాను ఎంతగా ప్రయత్నించాల్సి వచ్చిందో పుస్తకంలో ప్రస్తావించినట్లు తెలిపారు. పెళ్లి తర్వాత అత్తవారింట్లో, కొత్త కుటుంబంలో ఇమిడిపోవడానికి తాను మాత్రమే కాకుండా ఎంతోమంది మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటారని చెప్పారు. పరిస్థితులకు అనుగుణంగా సర్దుకుపోతూ కొత్త వాతావరణానికి అలవాటు పడాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను అర్థం చేసుకోవడానికి తొలినాళ్లలో చాలా ఇబ్బందులు పడ్డానని, క్రమంగా వాటిని అర్థం చేసుకుని అభినందించడం నేర్చుకున్నానని సోనియా వెల్లడించారు. రాజీవ్ గాంధీని వివాహం చేసుకోబోతున్నానే విషయం తప్ప, ఆ తర్వాత తన జీవితంలో చోటుచేసుకోబోయే మార్పుల గురించి పెద్దగా ఆలోచించలేదని ఆనాటి అనుభవాలను గుర్తుచేసుకున్నారు.

విపక్ష నేతల సందడి

ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కేరళ కాంగ్రెస్ నేత వీడీ సతీశన్, తమిళనాడు సీఎం విజయ్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, అభిషేక్ బెనర్జీ, ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, మాజీ సీఎం అమరీందర్ సింగ్, సుప్రియా సూలే తదితర విపక్ష నేతలు పాల్గొన్నారు.

ఎలాంటి యుద్ధానికైనా భారత నేవీ సిద్ధం!

న్యూఢిల్లీ, నవంబర్ 16 (సింగిడి)

న్యూఢిల్లీ: భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి యుద్ధాన్నైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత నౌకాదళం సిద్ధంగా ఉందని నేవీ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ స్పష్టం చేశారు. గత నాలుగు దశాబ్దాలుగా అనేక సవాళ్లను అధిగమిస్తూ భారత నౌకాదళం సాంకేతికంగా, వ్యూహాత్మకంగా ఎంతో బలోపేతమైందని తెలిపారు. టెక్నాలజీ, నిఘా వ్యవస్థలు, స్టెల్త్ పరిజ్ఞానం, ఆయుధ సామర్థ్యాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు.

న్యూఢిల్లీలో జరిగిన ఏఎన్ఐ నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 3.0లో ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యుద్ధ స్వరూపం పూర్తిగా మారిపోతోందని చెప్పారు. గత నాలుగు దశాబ్దాల్లో అనేక మార్పులు చోటు చేసుకోగా.. ముఖ్యంగా గత ఐదేళ్లలో సైనిక రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు.

సైబర్, స్పేస్ వార్‌ఫేర్ కీలకం

ఆధునిక యుద్ధం అంటే కేవలం తుపాకులు, క్షిపణులతో పోరాడటం మాత్రమే కాదని అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ వివరించారు. సైబర్ దాడులు, అంతరిక్ష యుద్ధం (స్పేస్ వార్‌ఫేర్), అత్యాధునిక నిఘా వ్యవస్థలు సైనిక కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. దాదాపు అన్ని సైనిక విభాగాల్లో కొత్త సాంకేతిక తలు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాయని చెప్పారు.

గతంలో అత్యంత ఖరీదైనవిగా ఉన్న ఆధునిక యుద్ధ సాంకేతికతలు ఇప్పుడు తక్కువ వ్యయంతోనే అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. దీంతో చిన్న దేశాలు సైతం ప్రమాదకరమైన సైనిక సామర్థ్యాలను సమకూర్చుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.

నాలుగు దశాబ్దాల్లో భారీ పురోగతి

భారత నౌకాదళం గత నాలుగు దశాబ్దాలుగా ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ తన సామర్థ్యాలను పెంచుకుందని నేవీ చీఫ్ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం, నిఘా, స్టెల్త్ టెక్నాలజీ, ఆయుధ వ్యవస్థల్లో సాధించిన పురోగతి భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి దోహదపడుతుందని చెప్పారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేలా నౌకాదళాన్ని సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

పాకిస్థాన్, చైనా నేపథ్యంలో ప్రాధాన్యం

భారత్‌కు పొరుగున ఉన్న పాకిస్థాన్, చైనాల నుంచి భద్రతాపరమైన సవాళ్లు కొనసాగుతున్న నేపథ్యంలో నేవీ చీఫ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పాకిస్థాన్ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ టర్కీ, సౌదీ అరేబియా తదితర దేశాల నుంచి ఆధునిక ఆయుధ సామగ్రిని సమకూర్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా టర్కీ నుంచి లక్ష ఎఫ్‌పీవీ డ్రోన్లు కొనుగోలుకు పాకిస్థాన్ ఆర్డర్ ఇచ్చినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో భారత నౌకాదళం యుద్ధ సన్నద్ధతపై చేసిన ప్రకటన చర్చనీయాంశంగా మారింది.

త్వరలో 'భైరవ' యాత్ర చేపడతా!

సోమవారం నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆమె మీడియాతో మాట్లాడారు.

హరీశ్‌రావు అవినీతిపై పోరాటం

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అవినీతి ఆరోపణలపై నిగ్గు తేల్చాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రజాక్షేత్రంలో పోరాటం చేయడంతో పాటు చట్టపరంగా, న్యాయపరంగా ఉన్న అన్ని మార్గాలను అనుసరిస్తామని చెప్పారు. హరీశ్‌రావుకు సంబంధించిన అవినీతి ఆరోపణల ఆధారాలను సీబీఐబీడీ, కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ)కు పంపిస్తామని తెలిపారు. తప్పు చేసిన వారెవరైనా శిక్ష పడాలన్నదే తమ విధానమని స్పష్టం చేశారు.

కరువుపై సీఎం నిర్లక్ష్యం

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కవిత విమర్శించారు. ఇటీవల ప్రధాని మోదీని కలిసిన సీఎం రాష్ట్రంలో కరువు పరిస్థితులు, రైతుల సమస్యలు, పంటల పరిస్థితిపై ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. రైతులకు కేంద్రం నుంచి సాయం కోరాలన్న ఆలోచన కూడా చేయలేదని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లు అంశాన్ని కూడా ప్రధాని దృష్టికి తీసుకెళ్లకపోవడం అన్యాయమన్నారు. కేవలం కాంట్రాక్టులు, కమీషన్ల గురించే చర్చించుకున్నారని విమర్శించారు.రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు పంటలు వేయవద్దని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పంటలు సాగు చేయని రైతులకు ఎలాంటి పరిహారం ఇస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని, ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించలేదని కవిత విమర్శించారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో బీఆర్ఎస్, బీజేపీలు విఫలమవుతున్నాయని ఆరోపించారు.

7 లక్షల మందికి ఊరట..

తనఖా పట్టాలు వెనక్కి!

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు అమలైన గృహ నిర్మాణ పథకాలలో ప్రభుత్వ సబ్సిడీ, లబ్ధిదారుల వాటాతో పాటు బ్యాంకు రుణాల ద్వారా ఇళ్ల నిర్మాణానికి నిధులు సమకూర్చేవారు. రుణాలు పొందేందుకు లబ్ధిదారులు తమ ఇంటి పట్టాలను బ్యాంకుల్లో తనఖా పెట్టేవారు. రుణ వాయిదాలు పూర్తిగా చెల్లించిన అనంతరం ఆ పట్టాలను తిరిగి ఇవ్వాల్సి ఉండేది. అయితే వివిధ కారణాలతో లక్షలాది మంది లబ్ధిదారులకు సంబంధించిన పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పటికీ తహసీల్దార్ కార్యాలయాల్లోనే ఉండిపోయాయి.

కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు

ఇటీవల 22ఏ వివాదానికి సంబంధించి నిర్వహించిన సమీక్ష సందర్భంగా తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణ పట్టాల అంశం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో అర్హులైన లబ్ధిదారులకు వారి పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను వెంటనే తిరిగి అందజేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయంతో ఏళ్ల తరబడి తమ పత్రాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది కుటుంబాలకు ఊరట లభించనుంది.

విదేశీ నేత వ్యాఖ్యలపై రగడ

హైదరాబాద్ వేదికగా జరిగిన 'భారత్ సమ్మిట్' చుట్టూ రాజకీయ దుమారం రేగుతోంది. నవంబర్ 14న నిర్వహించిన ఈ సదస్సు ద్వారా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'భారత వ్యతిరేక శక్తులకు' వేదిక కల్పించారని బీజేపీ సోమవారం తీవ్రస్థాయిలో ఆరోపించింది. దేశ ప్రతిష్ఠను దెబ్బతీసి, అస్థిరత సృష్టించేందుకే ఈ సమ్మిట్ నిర్వహించారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా విమర్శించారు. అంతేకాకుండా, ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజల పన్నుల డబ్బును ఖర్చు చేయడంపై ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. సోమవారం బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గౌరవ్ భాటియా మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిర్వహించిన ఈ సదస్సును 'యాంటీ-ఇండియా సమ్మిట్'గా పిలవడమే సరైనదని పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌లో పాల్గొన్న పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్స్ సెక్రటరీ జనరల్ జియాకోమో ఫిలిబెక్.. భారత వేదికపై నుంచే 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్' (ఓట్ల దొంగ, గద్దె దిగు) అంటూ నినాదాలు చేశారని భాటియా ఆరోపించారు. భారత ఎన్నికల తీర్పును ఒక విదేశీయుడు అవమానిస్తుంటే రాహుల్ గాంధీ అడ్డుకోకపోగా, నవ్వుతూ చప్పట్లు కొట్టడం దేశ ప్రజలను తీవ్రంగా బాధించిందని అన్నారు.

ప్రధానిపై ద్వేషంతోనే

ప్రధాని నరేంద్ర మోదీపై ద్వేషంతో రాహుల్ గాంధీ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని భాటియా మండిపడ్డారు. ఇప్పటివరకు 99 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓటమి పాలు చేసిన ఫ్రస్ట్రేషన్ ఆయనలో కనిపిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్న మాటలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. థాయిలాండ్, వియత్నాం, కొలంబియా, అమెరికా, యూకే వంటి విదేశీ పర్యటనలు తగ్గించుకుని, భారతదేశంలోని గ్రామాలు, నగరాల్లో పర్యటిస్తే 140 కోట్ల మంది ప్రజలు బీజేపీని ఎందుకు ఆశీర్వదిస్తున్నారో రాహుల్‌కు అర్థమవుతుందని హితవు పలికారు.

టాక్స్ పేయర్స్ డబ్బేగా ఖర్చు చేసింది

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరిగే ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ల ద్వారా పెట్టుబడులు, ఆర్థిక ప్రగతిపై చర్చ జరిగితే, కాంగ్రెస్ పాలిత తెలంగాణలో మాత్రం దేశ వ్యతిరేక ప్రచారానికి వేదిక కల్పించారని భాటియా ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్ ప్రకారం ఈ సమ్మిట్‌కు పబ్లిక్ ఫండ్స్ ఖర్చు చేశారని పేర్కొన్న ఆయన.. భారత్‌ను విమర్శించే ఈ కార్యక్రమానికి టాక్స్ పేయర్స్ డబ్బు ఎంత ఖర్చు చేశారో, కాంగ్రెస్ పార్టీ ఎంత ఖర్చు చేసిందో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. వక్తల బ్యాక్‌గ్రౌండ్ పరిశీలించకుండానే ఆహ్వానించారని విమర్శించారు.

కాంగ్రెస్ అంతరించిపోయే రోజు దగ్గర్లోనే

భారత ప్రజాస్వామ్యం అంతరించిందని గతంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. ఆ తర్వాత కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, దీన్నిబట్టే దేశంలో డెమోక్రసీ ఎంత బలంగా ఉందో అర్థమవుతోందని భాటియా అన్నారు. జార్జ్ సోరోస్, జకీర్ నాయక్, ఇల్హాన్ ఒమర్, జెరెమీ కార్బిన్ వంటి వారితో రాహుల్ అంటకాగుతున్నారని ఆరోపించారు. గత మూడు లోక్‌సభల్లో రాహుల్ అటెండెన్స్ వరుసగా 43%, 52%, 51% మాత్రమేనని, 17వ లోక్‌సభలో ఎంపీల సగటు చర్చలు 47 అయితే రాహుల్ కేవలం 8 చర్చల్లోనే పాల్గొని, నాలుగు బడ్జెట్ చర్చలకు గైర్హాజరయ్యారని విమర్శించారు. రాహుల్ నాయకత్వంలోని కాంగ్రెస్ డైనోసార్లలా అంతరించిపోయే రోజు దగ్గర్లోనే ఉందని జోస్యం చెప్పారు.

రాష్ట్ర పండుగగా రామోజీ జయంతి

రామోజీరావు 90వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక 'రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు ఈ మేరకు ప్రకటన చేశారు. విజయవాడలోని బీఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకాగా.. ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్



సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 16 (సింగిడి)

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 29 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

నేడు గోదావరిఖనిలో 'విద్యుత్ ప్రజావాణి'

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 16 (సింగిడి):

రామగుండం మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను నేరుగా విని, అక్కడికక్కడే పరిష్కరించేందుకు విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక CGRF–1 వరంగల్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు CGRF–1 చైర్మన్ కె. మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మంగళవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు 33/11 కేవీ సబ్ స్టేషన్, రామ్ మందిర్ గోదావరిఖని నందు జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గోదావరిఖని ఈస్ట్, గోదావరిఖని వెస్ట్, మార్కండేయ కాలనీ, పీజీ సెంటర్ సెక్షన్ల పరిధిలోని వినియోగదారులు తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని తెలిపారు. విద్యుత్ బిల్లుల్లో హెచ్చుతగ్గులు, మీటర్ల లోపాలు, సరఫరాలో అంతరాయాలు, కొత్త కనెక్షన్ల జారీలో జాప్యం తదితర సమస్యలు ఉన్నవారు సంబంధిత పత్రాలతో నేరుగా హాజరై పరిష్కారం పొందవచ్చని ఆయన సూచించారు. ఆయా సెక్షన్ల పరిధిలోని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని గోదావరిఖని పట్టణ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులను ఆయన కోరారు. వ్యక్తిగత ఫిర్యాదులతో పాటు పట్టణంలోని సామూహిక విద్యుత్ సమస్యలను కూడా ఫోరం దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

అర్హులకు చేయూత పెన్షన్ మంజూరు



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 16 (సింగిడి)

అర్హులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.తంగళ్లపల్లి మండలంలోని లబ్ధిదారులకు పెన్షన్ అర్హత మంజూరు పత్రాలను తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో సోమవారం పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.పెన్షన్ కోసం ఇప్పటికే దరఖాస్తుదారులు స్వీకరించామని తెలిపారు. అర్హుల ఎంపిక కోసం అధికారులతో విచారణ చేయించామని పేర్కొన్నారు. ఆగస్టు 01 వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని, ఆయా దరఖాస్తులను అధికారులు విచారణ చేయించామని తెలిపారు. ఈ నెల 18 వ తేదీ వరకు మంజూరు పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. 19వ తేదీన తర్వాత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. పెన్షన్ తీసుకునే వారిలో పని చేసేంత ఆరోగ్యంగా ఉన్న వారు ఏదైనా ఆదాయం వచ్చే పనులు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా మొత్తం 8,209, తంగళ్లపల్లి మండలంలో 802 నూతన పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ చేశామని వెల్లడించారు.రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు త్వరలో ఇస్తామని, డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.ఐదు లక్షల విలువైన బీమా వర్తిస్తుందని, అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలు ఇవ్వాలని, ఒక నెల రోజుల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వీర భద్రయ్య, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్ పాల్గొన్నారు.

భీమేశ్వర ఆలయంలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన

వేములవాడ నవంబర్16(సింగిడి)

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి. గీతే ఆదేశాల మేరకు, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ఆలయ పరిసరాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి తో డీఎస్పీ మాట్లాడారు. భద్రత కోసం అదనపు పోలీసు బలగాలు (ఎక్స్‌ట్రా ఫోర్స్) ఏమైనా అవసరమా అని ఆరా తీయడంతో పాటు, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశీలించారు



(కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 15 సింగిడి)

తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన జిల్లాల్లో కామారెడ్డి ఒకటి. ఒకప్పుడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో భాగంగా ఉన్న ఈ ప్రాంతం, నూతన జిల్లాగా ఆవిర్భవించిన తర్వాత ప్రత్యేక పరిపాలనా గుర్తింపును సొంతం చేసుకుంది. చారిత్రక నేపథ్యం, సారవంతమైన భూములు, జలవనరులు, వ్యవసాయ ఆధారిత జీవన విధానం, విస్తారమైన గ్రామీణ ప్రాంతాలతో కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎన్నో అవకాశాలను కలిగి ఉంది. అయితే ఆ అవకాశాలకు తగిన స్థాయిలో అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరాయా? ప్రజల ఆశలు, ఆకాంక్షలు ఎంతవరకు నెరవేరాయి? అన్న ప్రశ్నలు ఇప్పటికీ చర్చనీయాంశంగానే ఉన్నాయి.

వ్యవసాయమే జిల్లాకు వెన్నెముక

కామారెడ్డి జిల్లా ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోంది. వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ తదితర పంటలు సాగు చేస్తూ వేలాది కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు వంటి జలవనరులు జిల్లాకు ఎంతో ప్రాధాన్యతను కల్పిస్తున్నాయి. అయినప్పటికీ వర్షాభావ పరిస్థితులు, సాగునీటి సమస్యలు, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, గిట్టుబాటు ధరల కొరత రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. వ్యవసాయానికి ఆధునిక సాంకేతికత, పంటల వైవిధ్యీకరణ, మార్కెటింగ్ సదుపాయాలు అందుబాటులోకి వస్తే రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉంది.

మౌలిక వసతుల అభివృద్ధి అవసరం

జిల్లా కేంద్రంగా కామారెడ్డి పట్టణం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక వసతులను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. రహదారుల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.కామారెడ్డి కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, రైల్వే స్టేషన్, బస్టాండ్, మున్సిపల్ కార్యాలయం వంటి ప్రధాన సంస్థలు జిల్లా పరిపాలనా వ్యవస్థకు కీలక కేంద్రాలుగా నిలుస్తున్నాయి. వీటితో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన రవాణా, వైద్య, ఇతర ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండాలి.

మారుమూల మండలాల అభివృద్ధిపై దృష్టి

గాంధారి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్, సదాశివనగర్, మాచారెడ్డి, ఎల్లారెడ్డి వంటి మండలాల్లో గ్రామీణ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా మారుమూల

అవకాశాలకు కొదవలేదు
పాలనలో చిత్తశుద్ధి, అభివృద్ధిలో వేగం ఉంటే జిల్లాకు మహర్దశ!
వ్యవసాయం నుంచి పారిశ్రామిక రంగం వరకు అపార అవకాశాలు
ప్రజల ఆకాంక్షలు నెరవేరేదెప్పుడు?

ప్రగతి పథంలో కామారెడ్డి జిల్లా!



తండాలు, గ్రామాలకు రహదారులు, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, విద్యా సదుపాయాలు మెరుగుపడితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్ సౌకర్యాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉండటం గ్రామీణ ప్రజలకు ఎంతో అవసరం. జిల్లా కేంద్రానికే పరిమితం కాకుండా ప్రతి మండలానికి సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

యువతకు ఉపాధి.. జిల్లాకు కొత్త దిశ

కామారెడ్డి జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు పెరగడం అత్యంత కీలకం. చదువులు పూర్తి చేసుకున్న వేలాది మంది యువకులు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. జిల్లాలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తే స్థానికంగానే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.పెట్టుబడిదారులను ఆకర్షించడం, పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించడం ద్వారా కామారెడ్డి ఆర్థికంగా మరింత బలోపేతం కావచ్చు.

విద్య, వైద్య రంగాల్లో నాణ్యతే లక్ష్యం కావాలి

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రుల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత అవసరం. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులు, మెరుగైన చికిత్సా సదుపాయాలు కల్పించాలి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చిన్నపాటి వైద్యం కోసం కూడా దూరప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు తగ్గాలి.

పర్యాటక రంగానికి అపార అవకాశాలు

జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి అందాలకు సంబంధించిన ప్రాంతాలను గుర్తించి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తే స్థానికంగా ఆదాయం, ఉపాధి పెరిగే అవకాశం ఉంది. నిజాంసాగర్ జలాశయం, చారిత్రక ప్రదేశాలు, గ్రామీణ ప్రకృతి అందాలను పర్యాటక రంగంతో అనుసంధానించాలి. సరైన ప్రచారం, రవాణా, వసతి సదుపాయాలు కల్పిస్తే కామారెడ్డి పర్యాటక రంగంలోనూ ప్రత్యేక గుర్తింపు పొందగలదు.

రాజకీయ హామీలు కాదు..
క్షేత్రస్థాయిలో ఫలితాలు కావాలి!

జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు కేవలం ప్రసంగాలకే పరిమితం కాకుండా ఆచరణలో కనిపించాలి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలి. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు తగ్గాలి. అభివృద్ధి పనుల నాణ్యత, ప్రభుత్వ నిధుల వినియోగం, సంక్షేమ పథకాల అమలుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి.

సమగ్ర అభివృద్ధే కామారెడ్డి భవిష్యత్తు!

కామారెడ్డి జిల్లాకు సహజ వనరులు ఉన్నాయి. కష్టపడే రైతులు ఉన్నారు. ప్రతిభావంతులైన యువత ఉన్నారు. అభివృద్ధికి అవసరమైన అవకాశాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. కావాల్సిందల్లా సమర్థవంతమైన ప్రణాళిక, పాలకుల చిత్తశుద్ధి, అధికారుల బాధ్యతాయుతమైన పనితీరు. జిల్లా కేంద్రం నుంచి మారుమూల పల్లె వరకు అభివృద్ధి ఫలాలు సమానంగా చేరిన ప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది. ప్రతి గ్రామానికి రహదారి, ప్రతి ఇంటికి తాగునీరు, ప్రతి పేద కుటుంబానికి వైద్య భరోసా, ప్రతి యువకుడికి ఉపాధి అవకాశం, ప్రతి రైతుకు గిట్టుబాటు ధర అందినప్పుడే కామారెడ్డి జిల్లా అభివృద్ధి లక్ష్యం నెరవేరుతుంది.కామారెడ్డి జిల్లా వెనుకబాటుతనం నుంచి బయటపడి రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా ఎదగాలంటే మాటలకంటే చేతల్లో అభివృద్ధి కనిపించాలి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసినప్పుడే ప్రగతి పథంలో కామారెడ్డి సరికొత్త చరిత్ర సృష్టిస్తుంది.

పేద కుటుంబాలకు చేయూత.. 1,784 మందికి కొత్త పెన్షన్లు!

మూడు మండలాల్లో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే మదన్ మోహన్

కామారెడ్డి/లింగంపేట్ నవంబర్ 16 (సింగిడి)లింగంపేట్:



అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి జీవనానికి అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంలో భాగంగా నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.లింగంపేట్ పట్టణంలోని జీఎంఆర్ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లింగంపేట్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాలకు చెందిన మొత్తం 1,784 మంది నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.మండలాల వారీగా పరిశీలిస్తే లింగంపేట్ మండలంలో 643 మందికి, ఎల్లారెడ్డి మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో 661 మందికి, నాగిరెడ్డిపేట్ మండలంలో 480 మందికి పెన్షన్లు మంజూరయ్యాయి. వీరిలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, ఫైలేరియా బాధితులు తదితర అర్హులైన వారు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. పెన్షన్ అనేది కేవలం నెలవారీ ఆర్థిక సహాయం మాత్రమే కాదని, సమాజంలో గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు పేదలకు ప్రభుత్వం అందించే భరోసా అని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే నిరుపేద కుటుంబాలకు ఈ పెన్షన్లు ఎంతో తోడ్పాటునందిస్తాయని అన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో పాటు సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు.మూడు మండలాల్లో ఒకేసారి 1,784 కుటుంబాలకు కొత్త పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది. ప్రభుత్వ నిర్ణయం తమ కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో అండగా నిలుస్తుందని పలువురు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, నూతన పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వరి వద్దు.. ఆరుతడే ముద్దు

రైతుల అవసరాల నమోదు ప్రారంభం

పెద్దపల్లి ప్రతినిధి,
నవంబర్ 16 (సింగిడి):

ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల కారణంగా రాబోయే 2026–27 రబీ సీజన్‌లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున అన్నదాతలు పరిసాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ (ఆరుతడి) పంటలను ఎంచుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు రైతులకు కావాల్సిన సబ్సిడీలు సాగు పరికరాలను ముందుగానే సమకూర్చేందుకు ప్రత్యేక యాప్ ద్వారా అవసరాల నమోదు ప్రక్రియను ప్రారంభించినట్లు పెద్దపల్లి జిల్లా ఉద్యానశాఖ అధికారి గద్దం శ్యామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

యాప్‌లో నమోదు చేసే వివరాలు ఇవే...

ప్రభుత్వ ప్రోత్సాహకాలను పారదర్శకంగా అందించేందుకు ఉద్యాన వ్యవసాయ శాఖ అధికారులకు ప్రత్యేక లాగిన్ ఐడీలను కేటాయించారు. రైతులు సాగు చేయాలనుకుంటున్న పంటలతో పాటు కింది అవసరాలను అధికారులు యాప్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు మల్చింగ్ షీట్లు బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్), తుంపర సేద్యం (స్ప్రింక్లర్) పరికరాలు, తీగజాతి కూరగాయల సాగుకు అవసరమైన



శాశ్వత పందిళ్లు రైతులకు సమకూర్చనుంది. రబీ సీజన్ మొదలయ్యేలోపే రైతులకు అవసరమైన పరికరాలు, ప్రోత్సాహకాలను సిద్ధం చేసేందుకు ఈ ముందస్తు సర్వే ఎంతో కీలకమని జిల్లా ఉద్యానశాఖ అధికారి పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వరికి ప్రత్యామ్నాయంగా వేయదలచిన పంటలు, తమకు అవసరమైన సాగు సదుపాయాల వివరాలను వెంటనే స్థానిక ఉద్యానశాఖ (HOs, HEOs) వ్యవసాయ శాఖ (AOs, AEOs) అధికారులకు అందజేసి నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.

బాన్సువాడలో భూ కబ్జాల కలకలం!

ప్రభుత్వ భూములపై అక్రమార్కుల కన్ను
డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లోనూ అక్రమాల ఆరోపణలు!
అధికార పార్టీ నాయకుల అండదండలతోనే ఆక్రమణల పర్వం సాగుతోందా?
కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తృప్తి ప్రసాద్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి:
నవంబర్ 16(సింగిడి)

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, నిరుపేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువైందా? పేదలకు అందాల్సిన ఇళ్ల పథకంలోనూ అక్రమార్కులు చొరబడ్డారా? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.బాన్సువాడ పట్టణ పరిధిలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల అండదండలతో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తున్నారని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తృప్తి ప్రసాద్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులు ఆక్రమణల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుంటూ కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.పేదల ఇళ్లలోనూ అ క్రమాలా? నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపుల్లోనూ



అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నిజమైన అర్హులను పక్కనపెట్టి అనర్హులకు లబ్ధి చేకూరిందా అనే కోణంలో విచారణ జరపాలని కోరారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పరిశీలించాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.అధికారులు స్పందిస్తారా? చర్యలు తీసుకుంటారా?ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని, ఆక్రమణలకు పాల్పడిన వారు ఎవరైనా సరే రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తృప్తి ప్రసాద్ డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల వివరాలను కూడా బహిర్గతం చేసి, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉండగా, పేదలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు పక్కదారి పట్టకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలో బాన్సువాడలో వెలుగులోకి వచ్చిన ఆరోపణలపై జిల్లా యంత్రాంగం ఎలా స్పందిస్తుందో, విచారణకు ఆదేశిస్తుందో లేదో వేచి చూడాలి. ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది

దుర్కి చౌరస్తా వద్ద ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపాలి!

బస్సులు నిలపకపోవడంతో ఆరు గ్రామాల ప్రజలకు తప్పని ప్రయాణ ఇబ్బందులు
బాన్సువాడ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన దుర్కి గ్రామస్తులు, అంబేద్కర్ సంఘం నాయకులు

కామారెడ్డి ప్రతినిధి
నవంబర్ 16(సింగిడి)



దుర్కి: దుర్కి చౌరస్తా వద్ద ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలపాలని, తద్వారా పరిసర గ్రామాల ప్రజల ప్రయాణ కష్టాలను తొలగించాలని కోరుతూ దుర్కి గ్రామస్తులు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు బాన్సువాడ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. దుర్కి చౌరస్తా పరిధిలోని మీర్జాపూర్, వీరాపూర్, ఇబ్రహీంపేట్, పోచారం, రాంపూర్, బస్వాయిపల్లి తదితర గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకల కోసం ఈ చౌరస్తాపైనే ఆధారపడుతున్నారు. అయితే ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు దుర్కి చౌరస్తా వద్ద ఆగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వృద్ధులు, మహిళలు బస్సుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ముఖ్యంగా అత్యవసర పనుల నిమిత్తం ప్రయాణించే ప్రజలకు ఈ సమస్య మరింత భారంగా మారుతోందని వివరించారు. ప్రజా రవాణా సౌకర్యం అందరికీ అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, దుర్కి చౌరస్తా వద్ద ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులకు స్టాప్ కల్పించి ప్రయాణికుల సమస్యను పరిష్కరించాలని మేనేజర్‌ను కోరారు. గ్రామస్తులు బంగారు హరిప్రసాద్, సక్కి సురేష్, గంగాధర్, వెం కటేష్‌తో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, బాన్సువాడ ఏఎంసీ మాజీ చైర్మన్ ఎన్. నర్సింలు, డివిజన్ అధ్యక్షులు దేశాయిపేట్ ప్రశాంత్, డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొర్రి బాలయ్య, గైని రవి పాల్గొన్నారు.

గాంధారిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి!

ఉన్నత విద్యకు దూరమవుతున్న గ్రామీణ, గిరిజన విద్యార్థులు ప్రభుత్వానికి సానుకూల నివేదిక పంపాలని అధికారులకు స్వాన్ ఇండియా వినతి

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 16(సింగిడి)



గాంధారి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని స్వాన్ ఇండియా ఆర్గనైజేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గాంధారి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు వినతి

ఎడిటోరియల్

Editorial

దేశ ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామికవేత్తల పాత్ర అమూల్యం

(17 నవంబర్ : "జాతీయ పారిశ్రామికవేత్తల లేదా వ్యవస్థాపకుల దినోత్సవం" సందర్భంగా)

ఆర్థిక వృద్ధి, ఉద్యోగ కల్పన, సాంకేతిక ఆవిష్కరణల పురోగతి వెనుక ఉన్న చోదక శక్తి పారిశ్రామిక వేత్తలు అని గుర్తించాలి. భారతదేశంలో పారిశ్రామికవేత్తల లేదా వ్యవస్థాపకుల లేదా వ్యాపారవేత్తల లేదా ఎంటర్‌ప్రూనర్స్ ఆవిష్కరణలు, వారు ప్రదర్శించే మానసిక ధైర్యం, దేశ ఆర్థికాభివృద్ధిలో వారి భాగస్వామ్యం, తమ ఉత్పత్తులతో ప్రజల జీవనశైలినా సులభతరం చేయడం లాంటి ప్రధాన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. నూతనంగా స్టార్ట్‌ఆప్‌లను స్థాపించి, బాలారిష్టాలను అధిగమించి, సవాళ్లకు సవాళ్లు విసిరి తమదైన శైలిలో పరిశ్రమలను గాడిలో పెట్టి , వందల కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధిని కల్పించి, లాభాల పంటలను పండిస్తూ, దేశ సుస్థిరాభివృద్ధిలో పాలు పంచుకుంటున్న పారిశ్రామికవేత్తలు దేశానికి వ్యవసాయం తర్వాత స్థానాన్ని ఆక్రమించి, గౌరవ ప్రదంగా సమాజంలో గుర్తింపు పొంది మనకు ఆదర్శంగా నిలుస్తున్నారు. దేశాభివృద్ధిలో పారిశ్రామికవేత్తల పాత్రను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 3వ మంగళవారం రోజున, అనగా 17 నవంబర్ 2026 రోజు "జాతీయ పారిశ్రామికవేత్తల దినోత్సవం (నేషనల్ ఎంటర్‌ప్రూనర్స్ డే)" పాటించడం 2010 నుంచి ఆనవాయితీగా మారింది. చిన్న మొత్తంలో పరిశ్రమలను స్థాపించి, వ్యాపారాలను పెంచుకుంటూ, మార్పులకు అనుగుణంగా తాము మారుతూ, భవిష్యత్తు నాయకులకు స్ఫూర్తినిస్తూ, నూతన ఆవిష్కరణలకు పెద్ద పీట వేస్తూ, ఆర్థిక సామాజిక ప్రగతిలో మద్దతునిస్తూ ఎంటర్‌ప్రూనర్స్ శక్తివంతమైన స్థాయికి చేరుతూ, దేశాన్ని అగ్రభాగాన నిలుపుతూ ఎంతో మేలును చేస్తున్నారు.

శూన్యం నుంచి ఒక సామ్రాజ్య నిర్మాతలు – పారిశ్రామికవేత్తలు:

శూన్యం నుంచి ఒక సామ్రాజ్యాన్ని నిర్మించిన వ్యక్తులు సామాన్యులు కాదు, అసాధారణ ఘనులు అని అభివర్ణించాలి. చిన్న వ్యాపార యజమానుల నుంచి టెక్ స్టార్టప్ వ్యవస్థాపకుల వరకు అందరూ తమ మేధస్సుకా పని పెట్టి పౌర సమాజ ఆలోచనలకు అనుగుణంగా తమ ఉత్పత్తులను రూపొందిస్తూ మన జీవితాలను సులభతరం చేస్తున్నారు. పారిశ్రామికవేత్తలు కేవలం కంపెనీ పెట్టడమే కాకుండా ఉద్యోగ ఉపాధులను కల్పించడం ఒక ముఖ్య అంశంగా గమనించాలి. ఈ దినోత్సవ వేదికగా వర్ధమాన, అనుభవజ్ఞులైన పారిశ్రామికవేత్తలకు అనువుగా వాతావరణాన్ని కల్పించడం, రుణాల రూపంలో ఆర్థిక చేయూత ఇవ్వడం, పరిశ్రమల స్థాపనకు చవకగా స్థలాలను కేటాయించడం లాంటి చర్యలను చర్చించడం జరుగుతుంది. పారిశ్రామికవేత్తల కీలక సహకారాల్లో ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను బలపరచడం, పోటీతత్వాన్ని పెంచడం, నాణ్యతకు పెద్ద పీట వేయడం, పురోగతిలో భాగం కావడం లాంటివి ప్రధాన అంశాలుగా పేర్కొనబడ్డాయి.

ప్రపంచ, జాతీయ స్థాయి ప్రముఖ పారిశ్రామికవేత్తలు:

ప్రపంచ స్థాయిలో అత్యుత్తమ ఎంటర్‌ప్రూనర్స్ జాబితాలో థామస్ ఎడిసన్, హెన్రీ ఫోర్డ్, ఓప్రా విన్‌ఫ్రే, సామ్ వాల్టన్, స్టీవ్ జాబ్స్, బిల్ గేట్స్ లాంటి ఎందరో మహామహులు ఉన్నారు. భారత్‌లో అత్యుత్తమ పారిశ్రామిత వేత్తల జాబితాలో రితేశ్ అగర్వాల్, ఫాల్గుని నాయర్, కిరణ్ మజుందార్, ధీరూభాయ్/ముఖేశ్ అంబానీ, సచిన్ బన్సల్, అజిమ్ ప్రేమ్ జీ, కునాల్ షా, నారాయణ మూర్తి, రతన్ టాటా, ఆనంద్? మహింద్రా, దీపిందర్ గోయల్, లక్ష్మీమిట్టల్ లాంటి ప్రముఖులు చాలా మంది ఉన్నారు.

జాతీయ పారిశ్రామితవేత్తల దినోత్సవం వేదికగా కార్యశాలల నిర్వహణ, వ్యాపారవేత్తలకు మద్దతు, విజయగాధలను చర్చించడం, ఎంటర్‌ప్రూనర్ విద్యను ప్రోత్సహించడం, సోషల్ మీడియాల్లో ప్రచారం రూపంలో పాల్గొనడం, మహిళా పారిశ్రామితవేత్తలకు చేయూత ఇవ్వడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించవచ్చు. ఇన్ఫోసిస్ అధినేత నారాయణ మూర్తి ప్రారంభంలో వారి సతీమణి ఇచ్చిన పది వేల రూపాయల పెట్టుబడితో ఒక రూపంలో ప్రారంచించిన టెక్ కంపెనీ నేడు 3. 23 లక్షల ఉద్యోగులతో 1. 63 లక్షల కోట్ల టర్నోవర్‌తో ప్రపంచ స్థాయిలో అగ్రభాగాన నిలవడం చూస్తున్నాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

విద్యార్థి దశలోనే బంగారు భవితకు పునాది

నవంబర్ 17... అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం

విద్యార్థుల పోరాటానికి , వారి బలిదానానికి గుర్తుగా నవంబర్ 17వ తేదీని అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవంగా జరుపు కుంటారు. 1939 లో సామ్రాజ్య విస్తరణ కాంక్షతో నాజీలను పొరుగు దేశాలతో యుద్దానికి తరలించాడు... హిట్లర్. ఈ క్రమంలో జకోస్లోవేకియా దేశంలో ప్రాగ్ నగరములోని విశ్వవిద్యాలం లోనికి నాజీ సేనల ప్రవేశాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. తమ ప్రవేశాన్ని నిలవరించిన విశ్వ విద్యాలయ విద్యార్థులపై పాశవికంగా కాల్పులు జరిపి పదిమంది విద్యార్థి నాయకులను సంహరించి మరో 1200 మందిని నాజీలు సృష్టించిన కాంసంట్రేషన్ క్యాంప్ అనే నరకం లోనికి తరలించారు. ఆ సంఘటన జరిగింది 1939 నవంబర్ 17 న. ఆ తర్వాత రెండేళ్ళకు లండన్ లో సమావేశమైన అంతర్జాతీయ విద్యార్థుల సమైక్య మండలి నాటి వీరోచిత విద్యార్థి పోరాటానికి, వారి బలిదానానికి గుర్తుగా నవంబర్ 17 ను " అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం" గా ప్రకటించింది. అయితే పోరాటాలు మాత్రమే విద్యార్థి జీవితంలో ముఖ్యమైనవి కావు. ప్రతి విద్యార్థికి లక్ష్య నిర్దేశం అత్యవసరం, అనివార్యం. భారత దేశంలో 2004లో ముంబైలో ప్రపంచ సామాజిక సదస్సు నవంబర్ 17న జరిగింది. అంతర్జాతీయ విద్యార్థి సంఘాలు, జాతీయ సంఘాలు, ఇటాలియన్ సంఘాలు హాజరయ్యాయి. విద్యార్థుల అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన అంశాలపై చర్చించాయి.

విద్య "కొరకై" అర్థించువాడు 'విద్యార్థి. కాని నేడు విద్యార్థి అనే పదానికి పరిమితి కుదించి స్కూలు, కాలేజీ , విశ్వ విద్యాలయములలో చదివే వారినే విద్యార్థులుగా భావిస్తున్నారు . కాలంతో పాటే అన్నీ మారాయి... అంతే వేగంగా చదువుకునే విద్యార్థుల్లో కూడా మార్పులు చోటు చేసుకున్నాయి... ఒకప్పుడు ఐదేళ్లు నిండితే కాని అక్షరాభ్యాసం చేసి పాఠశాలల్లో చేర్చే వారు కాదు... అది మారి రెండేళ్ల ప్రాయానికే పూర్వ ప్రాథమిక పాఠశాలలు... నర్సరీ విద్యలు, కాన్సెప్ట్ పాఠశాలలు అంటూ ఏమీ తెలియని, అడుగులు సరిగా వేయలేని వయస్సులో బడిబాట పట్టి పసి వయసులోనే విద్యార్థిగా మారుతున్నాడు. పలక బలపం పట్టి అఆఇఈలు దిద్దే చేతులు పెన్ను పేపరు పట్టి ఎబిసిడిలు రాస్తున్నాయి. ఒకప్పుడు ఐదవ తరగతి దాటితే ఆరులో ఇంగ్లీష్ విద్య అందుబాటు లోకి వచ్చేది. అమ్మా... ఆవు అంటూ పలికే నాలుకలు ఎ ఫర్ ఆపిల్.. బి ఫర్ బాల్ అనే శబ్దాలను ఉచ్చరిస్తున్నాయి... పలకా బలపం మాయమై పెన్ను పేపరుతోనే చదువులు మొదలవుతున్నాయి. పరిసరాల విజ్ఞానం అంటూ అంతో ఇంతో చదివే వయసులోనే కంప్యూటర్ ముందు కూర్చొని చేతిలో మౌస్ తీసుకొని ప్రపంచ పరిజ్ఞానాన్ని, అంతరిక్ష రహస్యాలు తెలుసుకునే స్థాయికి ఎదిగ చూస్తున్నారు విద్యార్థులు... ఐదేళ్లు నిండిన తర్వాత బడి దుమ్మాలు కొట్టే దశ నుండి ఎప్పుడు బడివేళ అవుతుందా అని ఎదురు చూసే విధంగా తయారయ్యారు నేటి విద్యార్థులు. పాఠశాల సమయంలోనే ఆటలకు ప్రాధాన్యం ఇచ్చే రోజులు పోయి పుస్తకాల్లో మునిగే స్థితికి మారాయి. బాల భానుని లేలేత కిరణాలు పడీ పడడంతో కాలంతో పరుగులు తీస్తూ చకచకా తయారై డ్రెస్సులు, మోయలేనంత బరువున్న పుస్తకాల బ్యాగులతో స్కూలు బస్సుల్లో కాన్వెంట్ చదువులంటూ పరుగులు. వచ్చి రాగానే ట్యూషన్‌లు, ఆలోపు స్పెషల్ క్లాసులు ఇలా నిద్రించే సమయం తప్ప ఆడిపాడే వయస్సంతా అక్షరాలతో కుస్తీ పడుతూనే కాలం వెళ్లదీస్తున్నారు విద్యార్థులు. ఒకప్పుడు ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యలు చదవాలంటే మహా నగరాలకు వెళ్లాల్సి వచ్చేది... మారిన



కాలానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రొఫెషనల్ విద్యలు అందుబాటులోకి రావడంతో విద్యార్థులు సదరు విద్యాభ్యాసంపై ఆసక్తి కనబరుస్తున్నారు.

జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనది, మరువలేనిది. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుంది. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలి . ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించు కోవడం ద్వారానే ఉపాధి అవకాశాలు పొందేందుకు వీలుంటుంది. విద్యార్థులు విద్యార్థి దశను వృధా చేయకుండా జీవితానికి పూలబాట వేసుకునేందుకు వినియోగించు కోవాలి. అదేవిధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి .

డిగ్రీ కోసం కాక విజ్ఞానము కోసం తపించే వారంతా నిజమైన విద్యార్థులని ప్రపంచము నేడు అంగీకరిస్తుంది. మన దేశములో పురాతన శాసనాల గురించి, ప్రాచీన గ్రంధాల గురించి , చరిత్ర , ఆర్కియాలజీ, వివిధ శాస్త్రాలలో, అంశాలలో కృషి చేసి పేరెన్నికగన్న చాలా మందికి డిగ్రీలు లేవు. అయినప్పటికీ ఆయా అంశాలలో నిష్ణాతులు వారు. నిత్య విద్యార్థులుగా శ్రమిస్తారు.విద్యను ఆర్జించడానికి వయసుతో సంబంధం లేదు. ప్రతిఒక్కరూ జీవించి ఉన్నంత కాలము ఏదో ఒక కొత్త విద్యను నేర్చుకుంటూనే ఉంటారు. కనుక ప్రతి ఒక్కరిని విద్యార్థిగానే భావించాల్సి వుంటుంది. వయసుతో సంబంధం లేనిది విద్య అని అర్థము చేసుకున్నందునే వయోజన విద్య పధకము మొదలైనవి అమలు చేశారు. గృహిణి , ఉద్యోగి , ఏస్థాయిలో, ఏ వయసులో ఉన్నవారైనా విద్యార్థిగా ఆలోచించ వచ్చున్నది నేటి భావన.

విజ్ఞానము సంపాదించడం , అదికూడా సక్రమ మార్గంలో ఉండడం , కృషి , పట్టుదల , క్రమశిక్షణ మున్నగునవి విద్యార్థికి ఉండాల్సిన లక్షణాలు. పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల అవగాహన విద్యార్థికి అదనపు లక్షణాలు. తాను ఆర్జించిన విద్యను సక్రమ మార్గములో వినియోగిస్తూ విద్యార్జనకు అంతం లేనన్నది గ్రహించిన వాడే నిజమైన విద్యార్థి. వారే సమాజానికి ఉపయోగ పడతారు. అలాగే విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి. సామాజిక బాధ్యతతో కూడిన నైతిక విలువలను పెంపొందించు కోవాలి. నవసమాజ నిర్మాణ స్థాపకులుగా ఎదగాలి. అదే అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవ సందేశము.

రాము కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

మోకాళ్లలో గుజ్జు వస్తుందా..?

యూట్యూబ్ డాక్టర్ల మాటలు నమ్మితే ముప్పే!



మోకాళ్ల నొప్పులు.. వృద్ధాప్యంలో చాలామందిని వేధించే సమస్య. నడవాలన్నా, మెట్లు ఎక్కాలన్నా, కూర్చొని లేవాలన్నా ఇబ్బందులు పడేవారు ఎందరో. ఇలాంటి వారి బలహీనతను కొందరు యూట్యూబ్ ఛానళ్లు వ్యాపారంగా మార్చుకుంటున్నాయి.

"ఈ ఒక్క ఆకు తింటే మోకాళ్లలో అరిగిపోయిన గుజ్జు తిరిగి వస్తుంది.. ఈ పొడి వాడితే ఏడు రోజుల్లో నొప్పి మాయం.. ఈ నూనె రాస్తే ఆపరేషన్ అవసరమే ఉండదు" అంటూ ఆకర్షణీయమైన ప్రచారాలతో ప్రజలను నమ్మిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు ఇలాంటి వీడియోలను నమ్మి డబ్బులు ఖర్చు చేస్తూ ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నారు.

యూట్యూబ్‌లో వీడియో ఉంటే వైద్యమైపోతుందా?

వైద్య విద్య, అర్హతలు లేని కొందరు తెల్లకోటు వేసుకుని కెమెరా ముందు కూర్చొని వైద్యుల్లా సలహాలు ఇస్తున్నారు. లక్షల వ్యూస్ కోసం శాస్త్రీయ ఆధారాలు లేని విషయాలను ప్రచారం చేస్తున్నారు. వాటిని నమ్మిన సామాన్యులు తమ ఆరోగ్యం పై ప్రయోగాలు చేసుకుంటున్నారు.

మోకాళ్లలో గుజ్జు అంటే ఏమిటి?

మోకాలి కీళ్లలో ఎముకల మధ్య కదలిక సజావుగా సాగేందుకు మృదులాస్థి (కార్టిలేజ్) కీలక పాత్ర పోషిస్తుంది. వయస్సు, గాయాలు, అధిక బరువు తదితర కారణాలతో ఇది అరిగిపోవచ్చు. దీనిని ఆస్టియో ఆర్థరైటిస్ అంటారు.

అయితే అరిగిపోయిన మృదులాస్థి ఏదో ఒక ఆకు తినడం వల్ల, పొడి లేదా నూనె వాడటం వల్ల తిరిగి పెరుగుతుందని చెప్పడానికి విశ్వసనీయమైన శాస్త్రీయ ఆధారాలు లేవు. వ్యాయామం, ఫిజియోథెరపీ, బరువు నియంత్రణ, అవసరమైన మందులతో ఉపశమనం పొందవచ్చు. చికిత్స మాత్రం వైద్యుల సూచనల మేరకే ఉండాలి.

వ్యూస్ కోసం వృద్ధుల జీవితాలతో ఆటలాడతారా?

నొప్పి తగ్గుతుందనే ఆశతో కొందరు వందలు, వేల రూపాయలు పెట్టి ఆకులు, పొడులు, నూనెలు కొనుగోలు చేస్తున్నారు. మరికొందరు ఆపరేషన్ అవసరం లేదన్న వీడియోలను నమ్మి సరైన వైద్య చికిత్సను వాయిదా వేస్తున్నారు. చివరకు వ్యాధి ముదిరితే బాధపడేది వారే, వారి కుటుంబాలే.

ప్రజలకు ఉచిత సలహాలు ఇస్తున్నామని చెప్పేవారు తమ ఉత్పత్తులను మాత్రం భారీ ధరలకు విక్రయించడం ఎంతవరకు సమంజసం? ఆరోగ్యంపై ఆశలు కల్పించి, భయాలు సృష్టించి వ్యాపారం చేయడం ఆందోళనకరం.

ప్రభుత్వం, వైద్యశాఖ స్పందించాలి

తప్పుడు వైద్య ప్రచారాలపై వైద్య ఆరోగ్యశాఖ, డ్రగ్స్ కంట్రోల్ విభాగం, వినియోగదారుల వ్యవహారాల శాఖ అప్రమత్తం కావాలి. వైద్య అర్హతలు లేకుండా వైద్యులుగా ప్రచారం చేసుకునేవారిపై చర్యలు తీసుకోవాలి. నిరూపితం కాని ఔషధ గుణాలతో ఉత్పత్తులను విక్రయించే వారిని నియంత్రించాలి. డిజిటల్ వేదికలు కూడా ప్రజారోగ్యం విషయంలో బాధ్యతగా వ్యవహరించాలి.

భక్తిలోనైనా.. ఆరోగ్యంలోనైనా మూఢనమ్మకాలకు చోటుండకూడదు!

19వసారి అయ్యప్ప మాల ధరించిన ఒక భక్తుడిగా నా అభిప్రాయం ఒక్కటే. భక్తి మనిషికి క్రమశిక్షణ నేర్పాలి. ఆరోగ్యం పట్ల బాధ్యతను పెంచాలి. కానీ భక్తి పేరుతోనైనా, ప్రకృతి వైద్యం పేరుతోనైనా శాస్త్రీయ అవగాహనకు దూరం కాకూడదు.

మోకాళ్ల నొప్పులు ఉంటే అర్హత కలిగిన ఆర్థోపెడిక్ వైద్యుడిని సంప్రదించాలి. వైద్యుల సూచన మేరకు వ్యాయామం, ఫిజియోథెరపీ, బరువు నియంత్రణ పాటించాలి. యూట్యూబ్‌లో లక్షల మంది చూసిన వీడియో అయినంత మాత్రాన అందులోని చికిత్స నిజమని నమ్మకూడదు.

చివరగా ఒక్కప్రశ్న.. నొప్పితో బాధపడుతున్న వృద్ధులకు ఆశ చూపి వారి జేబులు ఖాళీ చేసే యూట్యూబ్ వైద్యులకు అడ్డుకట్ట వేసేది ఎవరు?

గుర్తుంచుకోండి.. మోకాళ్లలో గుజ్జు యూట్యూబ్‌లో పుట్టదు.. ఆరోగ్యం క్లిక్‌లతో బాగుపడదు!

– ఉక్కల్నర్ రాజేందర్ నాథ్
సీనియర్ జర్నలిస్ట్, NUJ(I) జాతీయ ఉపాధ్యక్షులు
కామారెడ్డి జిల్లా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు
9440287170

ఎపిలెప్సీ : అదుపు చేయగల నాడీ సంబంధ రుగ్మత



(17 నవంబర్ "జాతీయ మూర్ఛరోగ దినం" సందర్భంగా)

మెదడుకు అకస్మాత్తుగా, అనియంత్రిత విద్యుత్తు సంభవించుట (ఫిట్స్) వల్ల వచ్చే దీర్ఘకాల నాడీ సంబంధ రుగ్మతను మూర్ఛ వ్యాధి లేదా ఎపిలెప్సీ అంటారు. ఈ వ్యాధిగ్రస్తుల ప్రవర్తన, కదలికలు, భావాలు, స్పృహ కోల్పోవడం లేదా స్పృహ స్థాయిలు మారుతూ ఉంటాయి. పునరావృతం కాగల మూర్ఛలు వచ్చినపుడు ఎపిలెప్సీ నిర్ధారించబడుతుంది. తలకు గాయాలు కావడం, ఆల్కహాల్ పాయిజనింగ్, ఆక్సీజన్ లేకపోవడం, కొన్ని ప్రత్యేక మందులు తీసుకోవడం, విపరీతమైన ఉష్ణోగ్రతలు, రక్తంలో గ్లూకోజ్ చాలా తక్కువగా ఉండడం లాంటి ప్రధాన కారణాలు మూర్ఛ రోగానికి దారి తీస్తాయి. వయో, లింగ, జాతి భేదాలు లేని మూర్ఛ రోగం అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో (75 శాతం వరకు) అధికంగా కనిపిస్తున్నది. మందులతో నయం కాని సందర్భాల్లో శస్త్ర చికిత్స చేసి నియంత్రణ చేయవచ్చు. కొంత మందిలో జీవితకాలం పాటు చికిత్సలు కొనసాగించాల్సి రావచ్చు.

భారత్‌లో ఎపిలెప్సీ కేసులు ఎక్కువే:

ఇలాంటి ప్రమాదకర మూర్ఛ రోగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏట నవంబర్ 17న భారతదేశవ్యాప్తంగా "జాతీయ మూర్ఛ రోగ దినం లేదా నేషనల్ ఎపిలెప్సీ డే"ను నిర్వహించుటమే కాకుండా నవంబర్ మాసాన్ని జాతీయ ఎపిలెప్సీ అవగాహన మాసంగా పాటించడం కొనసాగుతున్నది. జాతీయ ఎపిలెప్సీ దినం–2026 ఇతివృత్తం "సమాజం ఆశలు రేకెత్తించే చోట" అనబడే అంశాన్ని తీసుకొని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7 కోట్లు (ప్రతి వెయ్యి మందిలో 5 – 9 మందికి), ఇండియాలోనే 1. 2 కోట్ల మూర్ఛ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు అంచనా. భారత్‌లో 8 – 12 ఏండ్ల వయస్సు కలిగిన బాలలు వెయ్యిలో 22 మంది చిన్నారుల్లో మూర్ఛ రుగ్మత కనిపిస్తుంది. మూర్ఛ రోగ నిర్ధారణ, చికిత్స, వ్యాధిగ్రస్తు లకు చేయూత ఇవ్వడం లాంటి అంశాలను అవగాహన పర్చడానికి జాతీయ మూర్ఛ రోగ దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి.

జాతీయ మూర్ఛరోగ దిన లక్ష్యాలు – చికిత్స మార్గాలు:

ఎపిలెప్సీకి సంబంధించిన ప్రధాన అంశాల్లో అవగాహన, వ్యాధిగ్రస్తులు ఎదుర్కొంటున్న సవాళ్లు, రోగులకు/కుటుంబాలకు సహాయం చేయడం, మూర్ఛ రోగం పట్ల దురభిప్రాయాలను రూపుమాపుతూ ధైర్యాన్నివ్వడం, చికిత్స వివరాలు తెలుపడం, సదస్సులు/కార్యశాలలు/చర్చలు/వీధి ప్రదర్శనలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టవచ్చును. ఎపిలెప్సీని నయం చేయడానికి ఆంటీఎపిలెప్సీ ఔషధాలు వినియోగిస్తారు. ఈ మందులు పని చేయని స్థితిలో శస్త్ర చికిత్సలు చేయడం కూడా జరుగుతుంది. కొన్ని కేసుల్లో ఆహార నియమాల మార్పులు, జీవనశైలి మార్పులు, మానసిక ధైర్యం ఇవ్వడం లాంటివి కూడా సత్ఫలితాలను ఇవ్వవచ్చు.

నియంత్రించగల మూర్ఛ రోగం పట్ల అపోహలను తొలగిస్తూ, సమాజంలో వారికి తగు ప్రాధాన్యం లేదా ధైర్యాన్ని నూరిపోస్తూ, సహానుభూతిని అందిస్తూ, అవగాహనలను కొనసాగిస్తూ, రోగగ్రస్తమైన కుటుంబాలకు చేయూతనిస్తూ, వైద్య చికిత్సలను అవగాహన పరుస్తూ, వారి జీవన ప్రమాణాలను పెంచే ప్రయత్నాలను చేద్దాం, వారికి మేమున్నామనే ధైర్యాన్ని కలిగిద్దాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

బాలల సమస్యల పరిష్కారానికి చర్యలు

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
ఐడీఓసీ లో ప్రత్యేక ప్రజావాణి నిర్వహణ
బాలల నుంచి అర్జీల స్వీకరణ

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి
నవంబర్ 16 (సింగిడి)

బాలల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.పిల్లల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా సాధారణ ప్రజావాణితో పాటు బాలల ప్రత్యేక ప్రజావాణి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బోర్డుపై చిల్డ్రన్ యూ ఆర్ ద ఫ్యూచర్.ఫ్లై హై వీ ఆర్ విత్ యూ అనే సందేశాన్ని జిల్లా కలెక్టర్ రాసి సంతకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన బాలల నుంచి అర్జీలు స్వీకరించారు. దివ్యాంగులు పెన్షన్, అదనపు తరగతి గదులు, విద్యాలయంలో వసతులు, ఇందిరమ్మ ఇండ్లు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రవేశం కల్పించాలనే అంశాలపై దరఖాస్తులు ఇవ్వగా,



వాటిని సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకు వచ్చి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బాలలకు మెరుగైన భవిష్యత్తును అందించడంతో పాటు, వారి హక్కులను కాపాడి, సమస్యలకు పరిష్కారం చూపడమే బాలల ప్రజావాణి ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అంజయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, విద్యాధికారి విజయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి రూ.ఐదు లక్షల చెక్కు అందించిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 16 (సింగిడి)

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చెక్కును జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన వెంగల వెంకటేశం ఇటీవల మరణించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యుల ఆర్థిక ఇబ్బందులు గమనించి.. రాష్ట్ర ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేసింది.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం వెంగల వెంకటేశం భార్య సులోచన కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు అయిన రూ.ఐదు లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి వెంగల సులోచన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ఉమారాణి తదితరులు ఉన్నారు.

బాలల ప్రజావాణి విజయవంతం

ఉమ్మడి నల్గొండ బ్యూరో నవంబర్ 16 (సింగిడి)

జిల్లా మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిటీ సెక్రటరీ ఆదేశాల ప్రకారం అన్ని జిల్లాలలో బాలల సమస్యల పరిష్కారానికై పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా లో కూడా వారికోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఆరుగురు పిల్లల నుండి అర్జీలు స్వీకరించడం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన పిల్లల యొక్క దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల ద్వార పరిష్కారం చేస్తామని. కలెక్టర్ తెలిపినారు. ఈ పిల్లల ప్రజావాణి లో జిల్లా రెవెన్యూ కలెక్టర్ వెంకారెడ్డి .డీ ఆర్ ఓ జయమ్మ జడ్పి సీఈవో శోభారాణి.జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్ బీ ఆర్ బీ కో ఆర్డినేటర్ అనంత లక్షి . తదితర జిల్లా అధికారులు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది.బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది స్కోప్ ఎన్జీవో కోఆర్డినేటర్ సోమ నర్సయ్య. తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 16 (సింగిడి):

బాలల హక్కుల పరిరక్షణ భద్రత సంక్షేమం పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. చిల్డ్రన్స్ డే వీక్ వేడుకల్లో భాగంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'సిగ్నేచర్ క్యాంపెయిన్', 'ఫోటో ఫన్ బూత్' కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ సందేశంపై కలెక్టర్ సంతకం చేసి క్యాంపెయిన్‌లో భాగస్వాములయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నివారణ, బాలలపై జరిగే హింస, వేధింపుల నిరోధంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాలల రక్షణలో ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. చిల్డ్రన్స్ డే వీక్ పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా బాలల సంక్షేమం, హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజావాణికి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు సిద్దిపేట క్రీడాకారుడు

సిద్దిపేట ప్రతినిధి, నవంబర్.16, (సింగిడి):

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో సిద్దిపేట జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించిన 70వ తెలంగాణ రాష్ట్ర ఎస్‌జీఎఫ్ అండర్–14 బాలబాలికల తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ఒక స్వర్ణం, నాలుగు కాంస్య పతకాలు సాధించారని సిద్దిపేట జిల్లా తైక్వాండో సంఘం కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు.అండర్–32 కిలోల విభాగంలో ఎల్. సామ్రాట్ స్వర్ణ పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. డిసెంబర్ 14 నుంచి 18 వరకు నాగాలాండ్ రాష్ట్రంలోని దిమాపూర్‌లో జరిగే 70వ జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ఐ అండర్–14 బాలుర తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నాడు.అండర్–20 కిలోల విభాగంలో డి. సాన్విక, 24 కిలోల విభాగంలో బి. ఆద్యరెడ్డి, 25 కిలోల విభాగంలో ఎం. శ్రీమన్, 29 కిలోల విభాగంలో పి. అవినాష్ కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నర్రా భాస్కర్‌రెడ్డి, జిల్లా తైక్వాండో సంఘం గౌరవ అధ్యక్షుడు వేలేటి రాధాకృష్ణశర్మ, ఉపాధ్యక్షుడు డాక్టర్ పెద్ది రామ్మోహన్ అభినందించారు. జాతీయస్థాయిలోనూ సామ్రాట్ ప్రతిభ చాటి పతకం సాధించాలని ఆకాంక్షించారు.



జర్నలిస్టులను ఆదుకోవాలి పింఛన్.. సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

ప్రజావాణిలో డిఆర్ఓ కు వినతి

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి,
నవంబర్ 16(సింగిడి)



జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాలని పించను, సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరుతూ జర్నలిస్టులు సోమవారం ప్రజావాణిలో డిఆర్ఓ జయశ్రీ కివినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఆర్థిక భరోసా, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రత్యేక జర్నలిస్టుల పెన్షన్, సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని సీనియర్ జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన 'జర్నలిస్టుల కోసం జర్నలిస్టులు' ఉద్యమంలో భాగంగా జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా సోమవారం అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో కలెక్టర్, జిల్లా అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. అందులో భాగంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డిఆర్ ఓ జయశ్రీకి వినతి పత్రం ఇచ్చారు.జర్నలిస్టులకు గౌరవప్రదమైన జీవితం కల్పించేందుకు సమగ్ర పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. అర్హత కలిగిన పత్రికలు, మీడియా సంస్థలకు వచ్చే ప్రకటనల ఆదాయంలో పది శాతాన్ని జర్నలిస్టుల పెన్షన్, సంక్షేమ నిధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 3 శాతం మ్యాచింగ్ గ్రాంట్ అందించాలని ప్రతిపాదించారు.నిధి నిర్వహణలో పారదర్శకత కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతా ఏర్పాటు చేసి, పక్కాగా లెక్కలు నిర్వహించడంతో పాటు క్రమం తప్పకుండా ఆడిట్ చేపట్టాలనిసూచించారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ వర్తించేలా సమగ్ర పెన్షన్ విధానాన్ని రూపొందించాలని కోరారు. పెన్షన్ అర్హతలు, చెల్లించాల్సిన మొత్తం, అమలు విధివిధానాలను ఖరారు చేసేందుకు సీనియర్ జర్నలిస్టులు, అనుభవజ్ఞులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరహా, పెద్ద పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల మధ్య ఎలాంటి వివక్షకు తావు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఏ సంఘానికి చెందినవారనే అంశంతో సంబంధం లేకుండా అర్హత ఆధారంగా సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. ఈ ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి, సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లి, జర్నలిస్టుల చిరకాల ఆకాంక్ష అయిన పెన్షన్, సంక్షేమ నిధి ఏర్పాటుకు కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రాపల్లి సంతోష్ కుమార్, దాసరి దేవేందర్, ఏదుల తిరుపతి, చింతకింది శ్యామ్ కుమార్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
153 దరఖాస్తులు స్వీకరణ

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి,
నవంబర్ 16(సింగిడి)

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కాగా ఐడీఓసీలో ప్రజావాణికి మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 02 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. చందుర్తి మండలం 01, ఇల్లంతకుంట మండలం 10, గంభీరావుపేట మండలం 07, కోనరావుపేట మండలం 0, ముస్తాబాద్ 08, రుద్రంగి మండలం 0, తంగళ్లపల్లి మండలం 04, వీర్నపల్లి మండలం 03, వేములవాడ అర్బన్ మండలం 03, వేములవాడ రూరల్ మండలం 06, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 02 చొప్పున వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలిజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేముల వాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఐడీఓసీ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

దుబ్బాక సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలి

మంత్రి వివేక్‌కు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వినతి
బీడీ కార్మికులు, వృద్ధులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలి
పెండింగ్ కాలువల పనులు,
రోడ్ల నిర్మాణానికి నిధులివ్వాలి

సిద్దిపేట ప్రతినిధి, నవంబర్ 16, (సింగిడి):



అక్బర్‌పేట–భూంపల్లి: దుబ్బాక నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బీడీ కార్మికులు, వృద్ధులకు కొత్త పింఛన్లు మంజూరు చేయడంతో పాటు ఎన్నికల హామీ మేరకు ఆసరా పింఛన్లు పెంచాలని కోరారు.అక్బర్‌పేట–భూంపల్లి మండలం నగరం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరామలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కొత్త పింఛన్ల పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో బీడీ కార్మికులు ఉన్నారని, కొత్తగా పీఎఫ్ కార్డులు పొందిన అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. మూడేళ్లుగా కొత్త పింఛన్లు మంజూరు కాకపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కులవృత్తుల వారికి పింఛన్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కాలువల పనులు వేగవంతం చేయాలికొండపోచమ్మసాగర్, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల పరిధిలో దుబ్బాక నియోజకవర్గానికి సంబంధించిన పెండింగ్ ఉప కాలువల పనులు చేపట్టాలని కోరారు. భూసేకరణ పూర్తి చేసి రైతులకు పరిహారం చెల్లించాలని, కాంట్రాక్టర్లను నియమించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.రోడ్లకు ప్రత్యేక నిధులు కేటాయించాలిదుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలో మంజూరైన రూ.20 కోట్లను తిరిగి విడుదల చేయాలని కోరారు. హబ్సిపూర్ నుంచి దుబ్బాక వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని, దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీల్లో నిధుల కొరతతో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని, తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు.కరువు మండలాలుగా ప్రకటించాలినియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని కోరారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కొత్త బోర్లు వేసేందుకు అనుమతులు ఇవ్వాలని, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని తెలిపారు...





ఆలయానికి పోటెత్తిన భక్తులు!

వేములవాడ నవంబర్ 16(సింగిడి)

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో మొదటి కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో అభిషేకాలు, అన్నపూజలు, నిత్య కళ్యాణం, చండీ హోమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, కుంకుమ పూజలు ఘనంగా జరిగాయి. భక్తులు గండ దీపంలో నూనె పోసి, ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు.ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రమాదేవి , ప్రతాప నవీన్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వారి వెంట ఆలయ ఏఈవోలు , పర్యవేక్షకులు, ఇతర సిబ్బంది ఉండి భక్తులకు సేవలు అందించారు.





ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి ప్రత్యేక కేంద్రాలు

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 16 (సింగిడి)

ఈ నెల 19వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ గారి ఆదేశించారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఐకేజేబీపీ అమలులో భాగంగా జిల్లాలోని ఆర్డీవోలు, డీఆర్డీఓ, సీపీఓ, డీపీఓ, డీసీఎస్ఓ, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొత్తం 1,92,000 కుటుంబాలు ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 19వ తేదీ నుంచి మొదలు పెట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో కార్యక్రమానికి సంబంధించి పూర్తి వివరాలు అధికారులు అందజేస్తారని వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి చెంది రేషన్ కార్డు ఉన్నవారు.. లేనివారు సైతం అర్హులని స్పష్టం చేశారు. 18 నుంచి 59 ఏళ్ల వారు బీమాకు అర్హులని వెల్లడించారు. బీమా పొందే వారు నామినీలుగా ఎందరినైనా ఎంచుకోవచ్చని, బీమా పరిహారం వివరాలు దరఖాస్తులో స్పష్టంగా తెలియజేసి సంతకం చేయాలని సూచించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.ఐదు లక్షల విలువైన బీమా వర్తిస్తుందని వెల్లడించారు.అధికారులు ఆయా గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక శిబిరాల వద్ద హెల్ప్ డెస్క్ లు, టెంట్లు, కుర్చీలు, తాగునీటి సదుపాయం కావాల్సిన సిబ్బంది, యంత్రాలు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వీర భద్రయ్య, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు యువత భారీగా తరలిరావాలి!

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 16 (సింగిడి)

తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను విజయవంతం చేసేందుకు విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలను ప్రత్యక్షంగా వీక్షిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు.ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ, విస్తృత ప్రచారం, ప్రజల భాగస్వామ్యంపై సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో క్రీడా పోటీలు జరిగే ప్రాంతాలకు చేరుకుని పోటీలను వీక్షించాలని కోరారు.క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ప్రేక్షకుల ప్రోత్సాహం ఎంతో అవసరమని, ఇలాంటి జాతీయ స్థాయి క్రీడా సంబరాల ద్వారా యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, పోటీతత్వం, క్రీడా స్ఫూర్తి అలవడతాయని పేర్కొన్నారు.ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను కేవలం క్రీడా పోటీలకే పరిమితం చేయకుండా ప్రజా ఉద్యమంలా నిర్వహించాలని మంత్రి ఆకాంక్షించారు. జాతీయ స్థాయి క్రీడా సంస్కృతిని గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించేందుకు విద్యాశాఖ, క్రీడాశాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువజన సంఘాలు, విద్యాసంస్థలు చురుగ్గా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి, కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు. తెలంగాణకు గర్వకారణం కావాలనే లక్ష్యంతో ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకత ఏది?

ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు కనీస ఇన్వర్మేషన్ లేకుండా గ్రామపంచాయతీ పాలకవర్గమే నిర్ణయం తీసుకోవడం ఎంతవరకు న్యాయం

అర్హులకు అన్యాయం జరిగిందంటూ గ్రామసభలో సర్పంచ్, పాలకవర్గాన్ని నిలదీసిన గ్రామస్తులు

ఎమ్మెల్యే పేరు చెప్పి కమిటీ సభ్యుల సంతకాల సేకరణ?

తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకున్నారంటూ ఆరోపణలు

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 16 (సింగిడి)

అక్టోబర్ 2న ఇచ్చిన హామీ ఏమైంది? అధికారుల క్షేత్ర స్థాయి విచారణ ఎక్కడ?వీడియో ఆధారాలతో సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని గ్రామస్తుల నిర్ణయంకామారెడ్డి జిల్లా, సదాశివనగర్: నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లింగంపల్లి గ్రామంలో వివాదానికి దారితీస్తోంది. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించలేదని, నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ గ్రామస్తులు గ్రామసభలో సర్పంచ్, పాలకవర్గం, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులను నిలదీశారు. అర్హుల ఎంపిక ఏ ప్రాతిపదికన జరిగింది? ఎవరిని ప్రాతిపదికగా తీసుకొని జాబితా రూపొందించారు? అసలు గ్రామస్థాయిలో విచారణ జరిగిందా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.అక్టోబర్ 2న ఇచ్చిన హామీ ఏమైంది?గత అక్టోబర్ 2న నిర్వహించిన గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల



ఎంపికపై గ్రామస్తులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. నిజమైన నిరుపేదలను గుర్తించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన సర్పంచ్, గ్రామ కార్యదర్శి ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి అర్హుల ఎంపికపై చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అయితే ఆ హామీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని, అనంతరం రెండు పాలకవర్గ సమావేశాలు జరిగినా ఇందిరమ్మ ఇళ్ల అంశాన్ని ప్రత్యేకంగా చర్చించలేదని ఆరోపిస్తున్నారు.ఈ విషయమై గ్రామ కార్యదర్శిని ప్రశ్నించగా, సర్పంచ్ నుంచి సరైన సమాధానం రాలేదని కార్యదర్శి చెప్పినట్లు గ్రామస్తులు వెల్లడించారు. దీంతో గ్రామస్థాయిలోనే సమస్యకు పరిష్కారం లభించడం లేదనే అసంతృప్తి వ్యక్తమవుతోంది.ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినా స్పందన ఏదీ?అర్హులైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో విచారించి న్యాయం చేయాలని కోరుతూ అక్టోబర్ 16న మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు మండల స్థాయి అధికారులు గ్రామాన్ని సందర్శించి సమగ్ర విచారణ చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ 30న జిల్లా స్థాయిలోనూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినా సమస్య పరిష్కార దిశగా చర్యలు కనిపించడం లేదని గ్రామస్తులు అంటున్నారు.ఎమ్మెల్యే పేరు ప్రస్తావనతో కొత్త వివాదం!తాజా గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై మరోసారి తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. స్థానిక ఎమ్మెల్యే పేరును ప్రస్తావిస్తూ కొందరు వ్యక్తులు ప్రత్యేకంగా సూచించిన పేర్లకే ఇళ్లు మంజూరవుతున్నాయనే ప్రచారం గ్రామంలో చర్చనీయాంశంగా మారిందని గ్రామస్తులు తెలిపారు. అయితే ఈ ప్రచారంలో వాస్తవ మెంత? లబ్ధిదారుల ఎంపికకు అనుసరించిన నిబంధనలేమిటి? కమిటీ సభ్యులు ఏ ప్రాతిపదికన ఆమోదం తెలిపారు? అనే అంశాలపై అధికారిక స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.తెల్ల కాగితాలపై సంతకాలు ఎందుకు?ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల వద్దకు కారోబార్ ద్వారా తెల్ల కాగితాలు పంపించి సంతకాలు తీసుకున్నారనే ఆరోపణలు మరింత వివాదానికి కారణమయ్యాయి. లబ్ధిదారుల జాబితా సిద్ధం కాకముందే కమిటీ సభ్యుల సంతకాలు ఎందుకు తీసుకున్నారు? ఆ సంతకాలను ఏ ప్రయోజనం కోసం ఉపయోగించారు? ఎంపిక ప్రక్రియలో కమిటీ సభ్యుల పాత్ర ఎంత? మండల కార్యాలయంలోనే జాబితా సిద్ధమైందా? అనే ప్రశ్నలను గ్రామస్తులు లేవనెత్తుతున్నారు.గ్రామసభలో ఈ అంశాలపై ప్రశ్నించిన సమయంలో గ్రామ కార్యదర్శి మాట్లాడిన వివరాలను గ్రామస్తులు వీడియో రూపంలో రికార్డు చేసినట్లు తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం నుంచి పేర్లు వచ్చినట్లు, గ్రామస్థాయిలో ఎంపిక చేసినట్లుగా చూపించి పైస్థాయికి పంపించినట్లు కార్యదర్శి వెల్లడించారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. తెల్ల కాగితాలపై సంతకాల అంశానికి సంబంధించి కూడా వీడియో ఆధారాలు ఉన్నాయని చెబుతున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు వాస్తవాలను పరిశీలించి స్పష్టత ఇవ్వాల్సి ఉంది.సోమవారం ప్రజావాణికి వీడియో ఆధారాలతో!ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి పెద్ద సంఖ్యలో హాజరై వీడియో ఆధారాలతో సహా వినతిపత్రం అందజేయాలని నిర్ణయించారు.నిరుపేదల ఇంటి కల రాజకీయాలు, సిఫార్సులు, అధికారుల నిర్లక్ష్యం మధ్య నలిగిపోకూడదని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను గుర్తించాలి. ఎంపిక ప్రక్రియకు సంబంధించిన జాబితాలు, పరిశీలన నివేదికలు, కమిటీ తీర్మానాలను బహిర్గతం చేయాలి. ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని లింగంపల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

అన్నిదానాల్లో అన్నదానం ఎంతో గొప్పది

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ అన్నదాన సేవా సమితి భవనాన్ని ప్రారంభించిన విప్

వేములవాడ నవంబర్ 16(సింగిడి)

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధికి వచ్చే అయ్యప్ప మాలాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భోజనం, అల్పాహార వసతులు కల్పించడమే లక్ష్యంగా అయ్యప్ప అన్నదాన సేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేసుకున్న అన్నదాన భవన ప్రారంభ కార్యక్రమంలో విప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ అయ్యప్ప మాలాధారణ చేసిన భక్తులకు ప్రతి ఏటా ఉచితంగా భోజన ప్రసాదం అందించడంతో పాటు, లోకకళ్యాణం, ప్రజల సుఖసంతోషాలు, ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు.వేములవాడ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, ఇతర జిల్లాలు, తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి కూడా అయ్యప్ప భక్తులు రాజన్న దర్శనానికి వస్తుంటారని తెలిపారు. అలాంటి భక్తులకు నిరంతరాయంగా అన్నదానం, అల్పాహార సేవలు అందించేందుకు సుమారు 60 మంది అయ్యప్ప భక్తులు ఒక ట్రస్ట్‌గా ఏర్పడి, కొన్నేళ్లుగా అద్దె భవనంలో సేవలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు..అయ్యప్ప అన్నదాన సేవా సమితి సభ్యులు సొంత భవనం నిర్మించుకునేందుకు ప్రభుత్వపరంగా స్థలం కేటాయించాలని కోరగా, వారి సేవా సంకల్పాన్ని గుర్తించి ప్రభుత్వం తరఫున స్థలం కేటాయించడం జరిగిందన్నారు. దాతల సహకారంతో సొంత భవనాన్ని నిర్మించుకొని భవిష్యత్తులో మరింత విస్తృతంగా అన్నదాన సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు.సుమారు 20 సంవత్సరాల క్రితం తాను దేవస్థానం చైర్మన్‌గా ఉన్న సమయంలో శివమాల ధరించిన భక్తులకు అన్నదానం, అల్పాహారం అందించేందుకు శివ సేవా సమితికి కూడా m ప్రభుత్వ స్థలం కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. భక్తులకు సేవ చేయడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రోత్సహించడం మన సనాతన ధర్మంలో ఎంతో విశిష్టమైనవని అన్నారుఅన్ని దానాల్లో అన్నదానం అత్యంత పవిత్రమైనదని, ముఖ్యంగా దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు భోజన వసతి కల్పించడం ఎంతో పుణ్యప్రదమైన సేవ అని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. భక్తులకు అందించే ఆహారంలో నాణ్యత విషయంలో



ఎలాంటి రాజీ పడకుండా, పరిశుభ్రమైన వాతావరణంలో సేవలు అందించాలని ట్రస్ట్ సభ్యులకు సూచించారు. ఈ సేవా కార్యక్రమానికి దాతలు మరింతగా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రాచీన ఆలయాల అభివృద్ధి, జీర్ణోద్ధరణ, విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీర ప్రాంతంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తోందన్నారు.దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి సుమారు రూ.250 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రాబోయే గోదావరి పుష్కరాల కంటే ముందే ఆలయ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు.వేములవాడలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించడంతో పాటు, ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన దర్శనం, అన్నప్రసాదం, వసతి సౌకర్యాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.శివరాత్రి సహా వివిధ పర్వదినాల్లో వేములవాడకు వచ్చే వేలాది మంది భక్తులకు సేవా సమితులు, దాతలు స్వచ్ఛందంగా అన్నదానం, అల్పాహారం అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అయ్యప్ప అన్నదాన సేవా సమితి చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు..



దుబ్బాకలో మంత్రి సమక్షంలో సర్పంచుల నిరసన

గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

సిద్దిపేట ప్రతినిధి, నవంబర్ 16, (సింగిడి):

దుబ్బాక: గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచులు మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో తమ గళం వినిపించారు. దుబ్బాక నియోజకవర్గంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సభా వేదికపైనే గ్రామాల సమస్యలను మంత్రి ఎదురు పెట్టారు.గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులు విడుదల కాకపోవడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులుగా గ్రామాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. నిధుల విడుదలలో జాప్యం లేకుండా చూడాలని, గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సర్పంచులు మంత్రి సమక్షంలోనే తమ సమస్యలపై నిరసన గళం వినిపించడం సభలో చర్చనీయాంశమైంది.

ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

ఉమ్మడి నల్గొండ బ్యూరో నవంబర్ 16 (సింగిడి)

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 147 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. పిల్లల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా సాధారణ ప్రజావాణితో పాటు బాలల



ప్రత్యేక ప్రజావాణి జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అందులో రెవిన్యూ శాఖ 71, మండల పరిషత్ 17,గ్రామీణ అభివృద్ధి 11, సంక్షేమ శాఖ 8, సర్వే ల్యాండ్స్ 7, మున్సిపాలిటీ 7,విద్య 5, హౌసింగ్ 4, ఉపాధి కల్పన 4,ఇరిగేషన్ 3, వైద్య ఆరోగ్య శాఖ 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 2,ఎల్.డి.యం,జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,ఎస్సీ సంక్షేమం ,బి.సి సంక్షేమం, సమాచార శాఖ,ఆర్టీసీ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,జెడ్పీ సీఈఓ శోభా రాణి, హౌసింగ్ పీడీ అలివేలు , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్

ఉమ్మడి నల్గొండ బ్యూరో నవంబర్ 16 (సింగిడి)

రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహించనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ – 2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణపైసోమవారం రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ) ఎ.వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ.సోని బాలాదేవితో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ఖేలో ఇండియా కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ప్రతి జిల్లాలో పండుగ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి కూడా హాజరుకానున్న నేపథ్యంలో ప్రతి అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో పర్యవేక్షించాలని ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించారని, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని, పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి క్రీడా వేదికను, సంబంధిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అవసరమైన మౌలిక సదుపాయాలు సిద్ధం చేయాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రాబోయే నెల రోజుల కాలం తెలంగాణ రాష్ట్రానికి అత్యంత కీలకమని, ఒకవైపు భారీ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ నిర్వహణకు సన్నద్ధమవుతుండగా, మరోవైపు 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పోటీలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.హైదరాబాద్‌తో పాటు ఖమ్మం, హనుమకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతను క్రీడల వైపు మళ్లించేందుకు ఖేలో ఇండియా కార్యక్రమాన్ని ఒక ముఖ్యమైన అవకాశంగా భావిస్తున్నారన్నారు. యువత మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా యువజన, క్రీడల అధికారి (డీవైఎస్ఓ) ధనంజనేయులు , జిల్లా విద్యాధికారి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ ప్రజావాణికి 20 దరఖాస్తులు

కరీంనగర్, నవంబర్16(సింగిడి)

నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 20 దరఖాస్తులు అందాయి. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, సంబంధిత విభాగాల అధికారులకు పరిష్కారం కోసం సిఫారసు చేశారు.వీటిలో పట్టణ ప్రణాళిక విభాగానికి 5, రెవెన్యూకు 7, ఇంజనీరింగ్‌కు 5, పారిశుధ్యానికి 1, ఇందిరమ్మ గృహాలకు సంబంధించి 2 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ సమస్యలు, అనుమతులు లేని నిర్మాణాలు, అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అర్జీలు అందాయి. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆయాజ్, ఉప కమిషనర్ ఖాదర్ మొహియుద్దీన్, సహాయ కమిషనర్ రాజమనోహర్, ఈఈ లచ్చిరెడ్డి, పశువైద్యాధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, ఏసీపీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యం.. ఎన్నికలకు సన్నద్ధం కావాలి!

కామారెడ్డి లింగంపేట్ నవంబర్ 16 (సింగిడి)

లింగంపేటలో బీజేపీ మండల కార్యవర్గ విస్తరణ సమావేశం.. కార్యకర్తలకు జిల్లా కార్యదర్శి హోటల్ శ్రీనివాస్ పిలుపులింగంపేట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఇప్పటి నుంచే కార్యాచరణకు సిద్ధమవుతోంది. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.లింగంపేట మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ విస్తరణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా కార్యదర్శి హోటల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ నాయకత్వం ముందుకు సాగుతోందని, అందుకు అనుగుణంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు చేరువ కావాలని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలంతా ఐక్యంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కని దత్తు రాములు, రామచందర్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్, మండల ఉపాధ్యక్షుడు దురిశెట్టి రవి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు తెనుగు మల్లయ్య, బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ వడ్ల ఎల్లేశం, జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన అల్లూరి, వార్డు సభ్యుడు తల్వార్ సాయిలు, పారిపల్లి సంతోష్ కుమార్, మేదరి ప్రసాద్, బూత్ అధ్యక్షులు సున్నం రాజు, బొల్లు గణేష్, మహేష్, శ్రీకాంత్, కాశీరాం, ప్రశాంత్, అశోక్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామగుండం ఆసుపత్రిలో అన్ని వైద్య పరీక్షలు అందాలి

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 16 (సింగిడి):

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు అక్కడే అందుబాటులో ఉండాలని, ఏ ఒక్క పరీక్ష కోసం కూడా బయటకు పంపే పరిస్థితి రాకూడదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. సోమవారం రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాలలో నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో పరీక్షల నిర్వహణకు అవసరమైన వైద్య పరికరాలను వెంటనే సమకూర్చాలని, ఇందుకు సంబంధించిన అంచనా వ్యయంతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధి నిధులను అత్యంత పారదర్శకంగా వినియోగించాలని, నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని తేల్చిచెప్పారు. సమావేశం అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణం నుంచి క్రిటికల్ కేర్ బ్లాక్ వరకు చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు సింగ్, సీఎస్ఆర్ డాక్టర్ కృపాభాయ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కిరణ్, టీజీఎంఐడీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అత్యంత భక్తి శ్రద్ధలతో స్వర్ణగిరిలో గిరి ప్రదక్షిణ

ఉమ్మడి నల్గొండ బ్యూరో నవంబర్ 16 (సింగిడి)

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో సోమవారం రోజు శ్రవణా నక్షత్రం వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించు కొని ఉదయం 6 గంటల 30 నిమిషాలకు స్వర్ణగిరి క్షేత్రంలోని స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీ కృష్ణ , గోపికృష్ణల ఆదేశాల మేరకు గిరి ప్రదక్షణ యొక్క విశిష్టతను విచ్చేసిన భక్తులకు వివరించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్య క్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి గోవింద నామాలను స్మరిస్తూ గిరి ప్రదక్షిణ గావించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించు కోని దివ్యాను భూతిని పొందారు. సాయంత్రం 6:30 నిమిషాలకు పద్మా వతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య విమాన రథోత్సవానికి ఆలయ ఈవో అమర్నాథ్ , ఆలయ సిపిఆర్ఓ సాయిబాబా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ కొబ్బరికాయలు కొట్టి స్వర్ణగిరీషుని దివ్య విమాన రథోత్సవ కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి రథాన్ని లాగి మహతానందాన్ని పొంది ఆనంద పరవశు లయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గిరి ప్రదక్షణ చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. అలాగే గిరి ప్రదక్షణకు వచ్చే చంటి పిల్లల తల్లుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



మద్యమే కాదు.. ఇవి కూడా

కాలేయాన్ని దెబ్బతీస్తాయి!

అతివ Athiva Singidi

ముఖ్యంగా కాలేయ సంబంధిత వ్యాధులు ప్రారంభ దశలో ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకుండా అభివృద్ధి చెందుతాయి. అందుకే చాలామంది సమస్య ముదిరిన తర్వాతే గుర్తిస్తున్నారు. కాలేయం పనితీరు ఎలా ఉంటుంది? దాని ఆరోగ్యం దెబ్బతింటే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి? కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఇప్పుడు తెలుసుకుందాం..



కాలేయం మన పొట్టకు కుడివైపు పైభాగంలో ఉంటుంది. శరీరంలోని అనేక కీలక ప్రక్రియల్లో ఇది పాల్గొంటుంది. ముఖ్యంగా ఈ క్రింది విధులు నిర్వహిస్తుంది.

పోషకాలను ప్రాసెస్ చేయడం: మనం తీసుకునే ఆహారంలోని కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వులను కాలేయం ప్రాసెస్ చేసి శరీరానికి అవసరమైన శక్తి అందేలా సహాయపడుతుంది.

హానికర పదార్థాలను తొలగించడంలో సహాయం: మందులు, మద్యం వంటి పదార్థాలను కాలేయం విచ్ఛిన్నం చేసి శరీరం వాటిని బయటకు పంపే ప్రక్రియలో సహాయపడుతుంది.

పిత్తరసాన్ని ఉత్పత్తి చేయడం: కాలేయం తయారు చేసే పిత్తరసం కొవ్వులు జీర్ణం కావడానికి, కొవ్వులో కరిగే విటమిన్లు శరీరంలో శోషించుకోవడానికి ఉపయోగపడుతుంది.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం: అదనపు గ్లూకోజ్‌ను గ్లైకోజెన్ రూపంలో నిల్వ చేసి, శరీరానికి శక్తి అవసరమైనప్పుడు తిరిగి గ్లూకోజ్‌ను విడుదల చేస్తుంది.

అవసరమైన ప్రోటీన్ల తయారీ: రక్తంలో ఉండే అల్బుమిన్‌తో పాటు రక్తం గడ్డకట్టడానికి అవసర మైన కొన్ని ప్రోటీన్లను కాలేయం తయారుచేస్తుంది.

విటమిన్లు, ఖనిజాలను నిల్వ చేయడం: విటమిన్ A, D, E, K, B12తో పాటు ఐరన్ వంటి పోషకాలను నిల్వ చేస్తుంది.

రోగనిరోధక శక్తికి సహకరించడం: శరీరంలోకి ప్రవేశించే హానికర సూక్ష్మజీవులను గుర్తించి వాటిపై పోరాడటంలో కాలేయంలోని రోగనిరోధక కణాలు సహాయపడతాయి.

ఈ విధుల్లో ఏదైనా దెబ్బతింటే శరీరంలోని ఇతర వ్యవస్థల పనితీరుపైనా ప్రభావం పడుతుంది.

కాలేయ ఆరోగ్యాన్ని దెబ్బతీసే 5 ప్రధాన సమస్యలు

ఫ్యాటీ లివర్ (Fatty Liver)

కాలేయ కణాల్లో సాధారణం కంటే ఎక్కువ కొవ్వు పేరుకుపోవడాన్ని ఫ్యాటీ లివర్ అంటారు. అధిక బరువు, ఇన్సులిన్ నిరోధకత, టైప్-2 మధుమేహం, జీవక్రియలకు సంబంధించిన సమస్యలు దీనికి ప్రధాన కారణాలు. మద్యం తీసుకోని వారిలో కూడా ఫ్యాటీ లివర్ రావచ్చు. ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించకపోవచ్చు. అయితే కొందరిలో కాలక్రమేణా కాలేయంలో వాపు, మచ్చ కణజాలం ఏర్పడటం, చివరకు సిర్రోసిస్ వంటి తీవ్రమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

మద్యం వల్ల కాలేయ సమస్యలు (Alcohol-Related Liver Disease)

అధికంగా లేదా క్రమం తప్పకుండా మద్యం సేవించడం వల్ల కాలేయ కణాలు దెబ్బతింటాయి. కాలేయం సాధారణంగా నిర్వహించే విధులకు ఆటంకం కలుగుతుంది. మొదట ఫ్యాటీ లివర్‌గా ప్రారంభమై, తర్వాత ఆల్కహాలిక్ హెపటైటిస్‌కు దారి తీయవచ్చు. పరిస్థితి మరింత తీవ్రమైతే సిర్రోసిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే మద్యపానానికి దూరంగా ఉండటం, ఇప్పటికే సమస్యలు ఉంటే వైద్యుల సలహా తీసుకోవడం ముఖ్యం.

హెపటైటిస్ (Hepatitis)

కాలేయంలో వాపు ఏర్పడటాన్ని హెపటైటిస్ అంటారు. వైరల్ ఇన్ఫెక్షన్లు, మద్యం, కొన్ని మందులు, ఆటో ఇమ్యూన్ సమస్యల వల్ల ఇది రావచ్చు. ముఖ్యంగా హెపటైటిస్ B, C ఇన్ఫెక్షన్లు దీర్ఘకాలం కొనసాగితే కాలేయానికి తీవ్ర నష్టం కలిగించవచ్చు. తద్వారా సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. హెపటైటిస్ Bకు టీకా అందుబాటులో ఉంది. అవసరమైన పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవడం ద్వారా సమస్యలను తగ్గించుకోవచ్చు.

లివర్ ఫైబ్రోసిస్, సిర్రోసిస్ (Liver Fibrosis and Cirrhosis)

కాలేయం చాలాకాలం పాటు దెబ్బతింటూ ఉంటే అక్కడ మచ్చ కణజాలం ఏర్పడుతుంది. ఈ ప్రక్రియను లివర్ ఫైబ్రోసిస్ అంటారు. ఈ మచ్చ కణజాలం ఎక్కువై కాలేయ నిర్మాణం, పనితీరు తీవ్రంగా దెబ్బతిన్నప్పుడు దానిని సిర్రోసిస్ అంటారు. ఈ సమస్య ముదిరితే పొట్టలో నీరు చేరడం, అంతర్గత రక్తస్రావం, కాలేయ వైఫల్యం వంటి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడవచ్చు.

మందుల వల్ల కాలేయానికి నష్టం (Drug-Induced Liver Injury)

కొన్ని వైద్యులు సూచించే మందులు, సాధారణంగా లభించే మందులు, కొన్ని హెర్బల్ సప్లిమెంట్లు కూడా కాలేయంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. ముఖ్యంగా వైద్యుల సలహా లేకుండా అధిక మోతాదులో తీసుకుంటే ప్రమాదం పెరుగుతుంది. అందుకే సొంతంగా మందులు వాడకూడదు. తీసుకుంటున్న మందులు, సప్లిమెంట్ల వివరాలను వైద్యులకు తెలియజేయాలి.

కాలేయం ఆరోగ్యం దెబ్బతింటే కనిపించే 7 హెచ్చరిక లక్షణాలు

కాలేయ సమస్యలు ప్రారంభ దశలో గుర్తించడం కష్టంగా ఉండవచ్చు. అయితే వ్యాధి తీవ్రత పెరిగే కొద్దీ కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.

నిరంతర అలసట: తగినంత విశ్రాంతి తీసుకున్నప్పటికీ తరచూ అలసట, నీరసం ఉండటం.

కళ్లు, చర్మం పసుపు రంగులోకి మారడం: రక్తంలో బిలిరుబిన్ పెరగడం వల్ల కామెర్లు (Jaundice) రావచ్చు.

ఆకలి తగ్గడం: ఆహారం తినాలనిపించకపోవడం, వికారం, వాంతులు వంటి సమస్యలు రావచ్చు.

మూత్రం ముదురు రంగులో రావడం: మూత్రం సాధారణం కంటే ముదురు రంగులో కనిపించవచ్చు. మలం రంగు కూడా లేతగా మారవచ్చు.

చర్మంపై దురద: స్పష్టమైన కారణం లేకుండా శరీర మంతా దురద రావచ్చు.

పొట్ట కుడివైపు పైభాగంలో నొప్పి: కాలేయం ఉండే ప్రాంతంలో అసౌకర్యం లేదా నొప్పి కనిపించవచ్చు.

కాళ్లు, పొట్ట వాపు: కాలేయ వ్యాధి ముదిరినప్పుడు కాళ్లలో వాపు, పొట్టలో ద్రవం పేరుకుపోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చు.

తీవ్రమైన కాలేయ వ్యాధుల్లో గందరగోళం, సులభంగా గాయాలు కావడం, రక్తస్రావం వంటి సమస్యలు కూడా ఎదురుకావచ్చు. కళ్లు లేదా చర్మం పసుపు రంగులోకి మారడం, పొట్ట వాపు, మానసిక గందరగోళం లేదా రక్తస్రావం కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్య సహాయం తీసుకోవాలి.

కాలేయం ఆరోగ్యంగా ఉందో తెలుసుకోవడం ఎలా?

కాలేయ పనితీరును అంచనా వేయడానికి వైద్యులు సాధారణంగా లివర్ ఫంక్షన్ టెస్ట్ (LFT) చేయించుకోవాలని సూచిస్తారు. ఇది రక్త పరీక్షల సమూహం. కాలేయ కణాలకు నష్టం జరిగిందా? కాలేయం కొన్ని ముఖ్యమైన ప్రోటీన్లను సరిగ్గా తయారుచేస్తుందా? వంటి అంశాలను అంచనా వేయడానికి ఉపయోగపడుతుంది. ఈ పరీక్షలో ముఖ్యంగా కొన్ని అంశాలను పరిశీలిస్తారు.

ALT, AST: కాలేయ కణాలు దెబ్బతిన్నప్పుడు ఈ ఎంజైమ్‌ల స్థాయిలు పెరగవచ్చు.

బిలిరుబిన్ (Bilirubin): శరీరం ఈ వ్యర్థ పదార్థాన్ని ఎంత సమర్థవంతంగా ప్రాసెస్ చేస్తుందో తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

ALP, GGT: కాలేయం, పిత్తనాళాలకు సంబంధించిన సమస్యలను గుర్తించడంలో సహాయపడతాయి.

అల్బుమిన్ (Albumin): కాలేయం తయారుచేసే ముఖ్యమైన ప్రోటీన్. దీని స్థాయి కాలేయ ప్రోటీన్ ఉత్పత్తి సామర్థ్యం గురించి సమాచారం ఇస్తుంది.

పరీక్షల ఫలితాలు, వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యులు పొత్తికడుపు అల్ట్రాసౌండ్ స్కాన్, ఇతర రక్త పరీక్షలు లేదా కాలేయంలో మచ్చ కణజాలాన్ని అంచనా వేసే ప్రత్యేక పరీక్షలను సూచించవచ్చు. అయితే LFTలో విలువలు అసాధారణంగా ఉన్నంత మాత్రాన కాలేయం పూర్తిగా పనిచేయడం ఆగిపోయిందని అర్థం కాదు. పరీక్షల ఫలితాలు సాధారణంగా ఉన్నప్పటికీ కొన్ని కాలేయ వ్యాధులు ఉండవచ్చు. వైద్యుల సలహా మేరకు ఫలితాలను అర్థం చేసుకోవాలి.

కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పాటించాల్సిన 7 అలవాట్లు

బరువును నియంత్రణలో ఉంచుకోండి: అధిక బరువు, ముఖ్యంగా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ఫ్యాటీ లివర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. క్రమంగా ఆరోగ్యకరమైన బరువును సాధించడం కాలేయ ఆరోగ్యానికి మంచిది.

సమతుల్య ఆహారం తీసుకోండి: రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, తగినంత ప్రోటీన్ ఉండేలా చూసుకోవాలి. అధిక చక్కెర, వేయించిన పదార్థాలు, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తగ్గించాలి.

ప్రతిరోజూ వ్యాయామం చేయండి: నడక, సైక్లింగ్, ఈత వంటి శారీరక వ్యాయామాలు చేయడం అలవాటు చేసుకోవాలి. ఆరోగ్య పరిస్థితిని బట్టి వారానికి కనీసం 150 నిమిషాల మితమైన వ్యాయామం చేయడం మంచిది.

మద్యపానానికి దూరంగా ఉండండి: మద్యం కాలేయ కణాలను దెబ్బతీస్తుంది. ఇప్పటికే కాలేయ సమస్యలు ఉన్నవారు మద్యానికి పూర్తిగా దూరంగా ఉండటం చాలా ముఖ్యం.

వైద్యుల సలహా లేకుండా మందులు వాడకండి: అవసరం లేని మందులు, హెర్బల్ ఉత్పత్తులు, లివర్ డిటాక్స్ పేరుతో విక్రయించే సప్లిమెంట్లను సొంతంగా తీసుకోకూడదు. కొన్ని పదార్థాలు కాలేయానికి హాని కలిగించవచ్చు.

హెపటైటిస్ టీకాలు వేయించుకోండి: హెపటైటిస్ A, B వ్యాధులకు టీకాలు అందుబాటులో ఉన్నాయి. వయస్సు, ఆరోగ్య పరిస్థితి, ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదాన్ని బట్టి వైద్యులను సంప్రదించి అవసరమైన టీకాలు వేయించుకోవాలి.

షుగర్, కొలెస్ట్రాల్‌ను నియంత్రించండి: మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక బరువు వంటి సమస్యలు ఫ్యాటీ లివర్ ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవాలి.

మన శరీరంలో కాలేయం చేసే పనులు ఎంతో కీలకమైనవి. ఆహారం జీర్ణం కావడం, పోషకాలను నిల్వ చేయడం, జీవక్రియలను నియంత్రించడం, రోగనిరోధక శక్తికి సహకరించడం వంటి అనేక విధులను ఇది నిర్వహిస్తుంది. అయితే చెడు ఆహారపు అలవాట్లు, మద్యపానం, ఊబకాయం, మధుమేహం, వైరల్ ఇన్ఫెక్షన్ల కారణంగా కాలేయ ఆరోగ్యం క్రమంగా దెబ్బతినే అవకాశం ఉంది. మంచి విషయం ఏమిటంటే.. చాలా కాలేయ సమస్యలను ముందుగానే గుర్తిస్తే సరైన వైద్య చికిత్స, జీవనశైలి మార్పులతో నియంత్రించవచ్చు. అందుకే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, మద్యానికి దూరంగా ఉండటం, అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అలవాటు చేసుకోవాలి. గుర్తుంచుకోండి.. మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి కాలేయం ప్రతిరోజూ నిరంతరం పనిచేస్తుంది. అలాంటి కీలక మైన అవయవాన్ని కాపాడుకోవడం మన బాధ్యత.

లాభాల్లో ముగిసిన భారత స్టాక్ మార్కెట్ సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ జోరుగా సాగాయి. సెన్సెక్స్ 512 పాయింట్లు లాభపడి 82,104కు చేరింది. నిఫ్టీ 25,291 వద్ద ముగిసింది. FII కొనుగోళ్లు, ముడిచమురు ధరల తగ్గుదల కారణాలతో మార్కెట్లు గ్రీన్ లో కనిపించాయి. విదేశీ సంస్థాగత మదుపర్ల (FII) భారీ కొనుగోళ్లు, అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గడం, సానుకూల అంతర్జాతీయ సంకేతాలతో సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. గత సెషన్‌లో నష్టపోయిన సూచీలు తిరిగి పుంజుకుని బలంగా నిలిచాయి.



బీఎస్‌ఈ సెన్సెక్స్ (BSE Sensex): 512.34 పాయింట్లు (0.63%) లాభపడి 82,104.79 వద్ద స్థిరపడింది.

ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ (NSE Nifty): 146.80 పాయింట్లు (0.58%) పెరిగి 25,291.10 వద్ద ముగిసింది. గత సెషన్‌లో సెన్సెక్స్ 81,592.45 వద్ద, నిఫ్టీ 25,144.30 వద్ద ముగిసిన విషయం తెలిసిందే.

ఎఫ్‌ఐఐ (FII) కొనుగోళ్ల వెల్లువ: విదేశీ సంస్థాగత మదుపర్లు శుక్రవారం రూ. 5,736.55 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు. వరుసగా రెండు నెలల పాటు అమ్మకాలు జరిపిన విదేశీ ఇన్వెస్టర్లు, నవంబర్ మొదటి పక్షం రోజుల్లోనే ఏకంగా రూ. 84,290 కోట్లు భారత మార్కెట్లలోకి కుమ్మరించారు. గడిచిన నెల రోజుల్లో 9.4 శాతం రాబడితో ప్రపంచంలోనే అత్యుత్తమ పనితీరు కనబరిచిన పెద్ద మార్కెట్‌గా భారత్ నిలిచింది.

తగ్గిన ముడిచమురు ధరలు: హోర్ముజ్ జలసంధి గుండా రవాణా సాధారణ స్థితికి చేరుకోవడంతో సరఫరా పెరుగుతుందన్న అంచనాల మధ్య అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ధర 0.88 శాతం తగ్గి బ్యారెల్‌కు 95 డాలర్లకు చేరింది.

సానుకూల అంతర్జాతీయ సంకేతాలు: హాంకాంగ్ హాంగ్ సెంగ్ సహా ఆసియా మార్కెట్లు లాభాల్లో ట్రేడయ్యాయి. అమెరికా ఈక్విటీ ఫ్యూచర్స్ (S&P 500, నాస్‌డాక్) సైతం సానుకూలంగా కదలాడటం దేశీయ మార్కెట్లకు బలాన్నిచ్చింది.

బ్యాంకింగ్, ఫైనాన్షియల్ షేర్ల అండ: హెవీవెయిట్ ఫైనాన్షియల్ (0.6%), బ్యాంకింగ్ (1%) రంగాల షేర్లలో కొనుగోళ్లు వెల్లువెత్తాయి.

రూపాయి బలపడటం: ముడిచమురు ధరల తగ్గుదల, స్టాక్ మార్కెట్ల లాభాల మద్దతుతో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 6 పైసలు బలపడి 94.13 వద్ద ముగిసింది.

సయంట్ డీఎల్ఎమ్ (Cyient DLM): హిందుస్థాన్ షిప్‌యార్డ్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఈ కంపెనీ షేరు 3.2 శాతం లాభపడింది.

స్టాక్ మార్కెట్ Stock Market

ఈ యేడు కాసుల వర్షం

2026లో భారత స్టాక్ మార్కెట్లో ఐదు కంపెనీలు 296 శాతం నుంచి 587 శాతం వరకు మల్టీబ్యాగర్ రాబడిని అందించాయి. స్టెరైట్ టెక్నాలజీస్, సిగ్మా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, బ్లిస్ జీవీఎస్ ఫార్మా, ఇండ్-స్విఫ్ట్ లాబొరేటరీస్, టీబీజెడ్ ఈ జాబితాలో ఉన్నాయి. భారీ ఆర్డర్లు, యాజమాన్య మార్పులు ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అయితే అధిక వాల్యుయేషన్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టిన సొమ్మును ఒకే ఏడాదిలో నాలుగు నుంచి ఏడు రెట్లు పెంచే మల్టీ బ్యాగర్ షేర్లు దొరకడం అరుదు. కానీ 2026 ఏడాది కొందరు ఇన్వెస్టర్లకు కలలో కూడా ఊహించని లాభాలను అందించింది. నవంబర్ 11 నాటి గణాంకాల ప్రకారం, ఆప్టికల్ ఫైబర్ నుంచి రక్షణ, ఫార్మా, జ్యువెలరీ రంగాలకు చెందిన ఐదు కంపెనీలు ఏకంగా 296 శాతం నుంచి 587 శాతం వరకు రాబడిని ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచాయి. అయితే ఈ భారీ ర్యాలీ వెనుక బలమైన కారణాలతో పాటు, అంతే స్థాయిలో రిస్క్ కూడా దాగి ఉందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

1. స్టెరైట్ టెక్నాలజీస్ (587% రాబడి)

ఈ ఏడాది అత్యధిక లాభాలు ఇచ్చిన షేర్లలో స్టెరైట్ టెక్నాలజీస్ (STL) అగ్రస్థానంలో నిలిచింది. ఏఐ డేటా సెంటర్ల 2026లో కాసుల వర్షం కురిపించిన టాప్ 5 మల్టీబ్యాగర్ స్టాక్స్.. రూ. లక్ష పెట్టిన వారికి రూ. 5 లక్షల లాభం

2026లో భారత స్టాక్ మార్కెట్లో ఐదు కంపెనీలు 296 శాతం నుంచి 587 శాతం వరకు మల్టీబ్యాగర్ రాబడిని అందించాయి. స్టెరైట్ టెక్నాలజీస్, సిగ్మా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, బ్లిస్ జీవీఎస్ ఫార్మా, ఇండ్-స్విఫ్ట్ లాబొరేటరీస్, టీబీజెడ్ ఈ జాబితాలో ఉన్నాయి. భారీ ఆర్డర్లు, యాజమాన్య మార్పులు ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అధిక వాల్యుయేషన్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టిన సొమ్మును ఒకే ఏడాదిలో నాలుగు నుంచి ఏడు రెట్లు పెంచే మల్టీ బ్యాగర్ షేర్లు దొరకడం అరుదు. కానీ 2026 ఏడాది కొందరు ఇన్వెస్టర్లకు కలలో కూడా ఊహించని లాభాలను అందించింది. నవంబర్ 11 నాటి గణాంకాల ప్రకారం, ఆప్టికల్ ఫైబర్ నుంచి రక్షణ, ఫార్మా, జ్యువెలరీ రంగాలకు చెందిన ఐదు కంపెనీలు ఏకంగా 296 శాతం నుంచి 587 శాతం వరకు రాబడిని ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచాయి. అయితే ఈ భారీ ర్యాలీ వెనుక బలమైన కారణాలతో పాటు, అంతే స్థాయిలో రిస్క్ కూడా దాగి ఉందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

1. స్టెరైట్ టెక్నాలజీస్ (587% రాబడి)

ఈ ఏడాది అత్యధిక లాభాలు ఇచ్చిన షేర్లలో స్టెరైట్ టెక్నాలజీస్ (STL) అగ్రస్థానంలో నిలిచింది. ఏఐ డేటా సెంటర్ల నుంచి ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్‌కు విపరీతమైన డిమాండ్ రావడం దీనికి ప్రధాన కారణం. రెండు భారీ హైపర్‌స్కేలర్ ఒప్పందాలతో పాటు, రెండో త్రైమాసికంలో నికర లాభం రూ. 517 కోట్లకు ఎగబాకడం షేర్ ధరను రూ. 704.20 వద్దకు చేర్చింది. క్యూఐపీ ద్వారా రూ. 1,500 కోట్లు సమీకరించి అప్పులు తగ్గించుకోవడం సంస్థకు కలిసొచ్చింది.

2. సిగ్మా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (367% రాబడి)

గతంలో మెగాసాఫ్ట్‌గా ఉన్న ఈ సంస్థ సాఫ్ట్‌వేర్ నుంచి ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలోకి మారిన తర్వాత దశ తిరిగింది. రోల్స్ రాయిస్ నుంచి రూ. 5,400 కోట్ల ఆర్డర్, ఉత్తర అమెరికా నుంచి రూ. 1,013 కోట్ల ఆర్టిలరీ షెల్ ఎగుమతి ఆర్డర్ రావడంతో సంస్థ ఆర్డర్ బుక్ రూ. 8,000 కోట్లు దాటింది. ఫలితంగా షేర్ ధర రూ. 922.75 స్థాయికి దూసుకెళ్లింది.

3. బ్లిస్ జీవీఎస్ ఫార్మా (307% రాబడి)

సపోజిటరీస్ తయారీలో ప్రత్యేక గుర్తింపు ఉన్న ఈ ముంబై ఫార్మా కంపెనీ షేర్ రూ. 659.90 వద్ద ట్రేడవుతోంది. త్రైమాసిక లాభాలు దాదాపు రెట్టింపు కావడంతో పాటు, అనుపమ్ రసాయన్ సంస్థ 48.2 శాతం వాటాను కొనుగోలు చేసి యాజమాన్య నియంత్రణ చేపట్టడం ఈ షేర్‌కు రెక్కలు తొడిగింది.

4. ఇండ్-స్విఫ్ట్ లాబొరేటరీస్ (302% రాబడి)

ముడిసరుకు ఖర్చులు, వడ్డీ భారాలు తగ్గడంతో పాటు ఏపీఐల నుంచి ఫినిష్డ్ ఫార్ములేషన్స్ వైపు మళ్లడం ఈ సంస్థ లాభాలను నాలుగు రెట్లు పెంచింది. మార్జిన్లు 5.5 శాతం నుంచి 18 శాతానికి ఎగబాకడంతో షేర్ ధర రూ. 362.20 వద్దకు చేరింది.

5. త్రిభువన్‌దాస్ భీమ్‌జీ జవేరి - TBZ (296% రాబడి)

రెండో త్రైమాసికంలో నికర లాభం 55 శాతం పడిపోయినప్పటికీ, ఈ జ్యువెలరీ షేర్ రూ. 651.30 వద్దకు ఎగబాకింది. ప్రమోటర్ల 74.12 శాతం వాటాను జీఆర్టీ జ్యువెలర్స్ కొనుగోలు చేసి యాజమాన్యం మార్చడమే ఈ ర్యాలీకి కారణం.

నిపుణులు ఏమంటున్నారు?

ఈ తరహా భారీ ర్యాలీలపై ముంబైకి చెందిన ఈక్విటీ పరిశోధన నిపుణులు కీలక హెచ్చరికలు జారీ చేస్తున్నారు. "300 శాతం కంటే ఎక్కువ పెరిగిన షేర్లు అంతే వేగంగా కిందకు పడిపోయే ప్రమాదం ఉంటుంది. కొన్ని కంపెనీల షేర్లు కేవలం యాజమాన్య మార్పుల అంచనాలతో లాభాలకు మించి పెరిగాయి. Disclaimer: ఈ వ్యాసాన్ని భరత్ కలకొండ రాశారు. ఈయన SEBI నమోదిత పరిశోధన విశ్లేషకుడు లేదా పెట్టుబడి సలహాదారు కాదు. ప్రచురణ తేదీ నాటికి, భరత్ కలకొండ మరియు అతని బంధువులకు (2013 కంపెనీల చట్టంలోని సెక్షన్ 2(77) ప్రకారం నిర్వచించినట్లు) ఈ వ్యాసంలో పేర్కొన్న కంపెనీలలో ఎటువంటి ఆర్థిక ప్రయోజనాలను కలిగి లేరు. ఈ వ్యాసంలో పేర్కొన్న అభిప్రాయాలు లేదా సిఫార్సులు సంబంధిత SEBI నమోదిత పరిశోధన విశ్లేషకుడు లేదా బ్రోకరేజ్‌కు చెందినవి మరియు సరైన గుర్తింపుతో పునరుత్పత్తి చేయబడ్డాయి. వాటిని ది ఎకనామిక్ టైమ్స్ డిజిటల్ లేదా జర్నలిస్ట్ యొక్క అభిప్రాయాలు లేదా సిఫార్సులుగా భావించరాదు. పాఠకులు అసలు పరిశోధన నివేదికను పరిగణించి, వారి స్వంత అంచనా ఆధారంగా పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవాలి. రెండు భారీ హైపర్‌స్కేలర్ ఒప్పందాలతో పాటు, రెండో త్రైమాసికంలో నికర లాభం రూ. 517 కోట్లకు ఎగబాకడం షేర్ ధరను రూ. 704.20 వద్దకు చేర్చింది. క్యూఐపీ ద్వారా రూ. 1,500 కోట్లు సమీకరించి అప్పులు తగ్గించుకోవడం సంస్థకు కలిసొచ్చింది.



2. సిగ్మా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (367% రాబడి)

గతంలో మెగాసాఫ్ట్‌గా ఉన్న ఈ సంస్థ సాఫ్ట్‌వేర్ నుంచి ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలోకి మారిన తర్వాత దశ తిరిగింది. రోల్స్ రాయిస్ నుంచి రూ. 5,400 కోట్ల ఆర్డర్, ఉత్తర అమెరికా నుంచి రూ. 1,013 కోట్ల ఆర్టిలరీ షెల్ ఎగుమతి ఆర్డర్ రావడంతో సంస్థ ఆర్డర్ బుక్ రూ. 8,000 కోట్లు దాటింది. ఫలితంగా షేర్ ధర రూ. 922.75 స్థాయికి దూసుకెళ్లింది.

3. బ్లిస్ జీవీఎస్ ఫార్మా (307% రాబడి)

సపోజిటరీస్ తయారీలో ప్రత్యేక గుర్తింపు ఉన్న ఈ ముంబై ఫార్మా కంపెనీ షేర్ రూ. 659.90 వద్ద ట్రేడవుతోంది. త్రైమాసిక లాభాలు దాదాపు రెట్టింపు కావడంతో పాటు, అనుపమ్ రసాయన్ సంస్థ 48.2 శాతం వాటాను కొనుగోలు చేసి యాజమాన్య నియంత్రణ చేపట్టడం ఈ షేర్‌కు రెక్కలు తొడిగింది.

4. ఇండ్-స్విఫ్ట్ లాబొరేటరీస్ (302% రాబడి)

ముడిసరుకు ఖర్చులు, వడ్డీ భారాలు తగ్గడంతో పాటు ఏపీఐల నుంచి ఫినిష్డ్ ఫార్ములేషన్స్ వైపు మళ్లడం ఈ సంస్థ లాభాలను నాలుగు రెట్లు పెంచింది. మార్జిన్లు 5.5 శాతం నుంచి 18 శాతానికి ఎగబాకడంతో షేర్ ధర రూ. 362.20 వద్దకు చేరింది.

5. త్రిభువన్‌దాస్ భీమ్‌జీ జవేరి - TBZ (296% రాబడి)

రెండో త్రైమాసికంలో నికర లాభం 55 శాతం పడిపోయినప్పటికీ, ఈ జ్యువెలరీ షేర్ రూ. 651.30 వద్దకు ఎగబాకింది. ప్రమోటర్ల 74.12 శాతం వాటాను జీఆర్టీ జ్యువెలర్స్ కొనుగోలు చేసి యాజమాన్యం మార్చడమే ఈ ర్యాలీకి కారణం.

నిపుణులు ఏమంటున్నారు?

ఈ తరహా భారీ ర్యాలీలపై ముంబైకి చెందిన ఈక్విటీ పరిశోధన నిపుణులు కీలక హెచ్చరికలు జారీ చేస్తున్నారు. "300 శాతం కంటే ఎక్కువ పెరిగిన షేర్లు అంతే వేగంగా కిందకు పడిపోయే ప్రమాదం ఉంటుంది. కొన్ని కంపెనీల షేర్లు కేవలం యాజమాన్య మార్పుల అంచనాలతో లాభాలకు మించి పెరిగాయి. కాబట్టి ఇన్వెస్టర్లు గుడ్డిగా ర్యాలీ వెంట పడకుండా కంపెనీ ఫండమెంటల్స్, కార్పొరేట్ గవర్నెన్స్, వాల్యుయేషన్లను క్షుణ్ణంగా పరిశీలించాలి" అని నిపుణులు స్పష్టం చేశారు.

నటుడు తేజసజ్జా నిశ్చితార్థ వేడుకలో గవర్నర్



హైదరాబాద్, నవంబర్ 16(సింగిడి):
ప్రముఖ తెలుగు సినీ నటుడు తేజ సజ్జా నిశ్చితార్థ (రింగ్ సెర్మనీ) వేడుకకు తెలంగాణ గవర్నర్ శ్రీ శివప్ర తాప్ శుక్లా హాజరయ్యారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో ఈ వేడుక ఘనంగా జరిగింది.ఈ సంతోషకరమైన సందర్భంలో గవర్నర్ నూతన జంటకు తన హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు

ఐజేయు ఎన్నికల్లో విజయ బావుటా

నారాయణపేట, నవంబర్ 16, (సింగిడి):
ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) ఎన్నికల్లో నారాయణపేట జిల్లాకు చెందిన జర్నలిస్టులు సత్తా చాటారు. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో కీలకమైన ప్రతినిధి స్థానాలను దక్కించుకుని జిల్లా జర్నలిస్టుల విజయ బావుటాను ఎగురవేశారు. ఐజేయు జాతీయ మెంబర్లుగా ముగ్గురు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మరో నలుగురు ఎన్నిక కావడంతో నారాయణపేట జిల్లా జర్నలిస్టుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతు న్నాయి.ఐజేయు జాతీయ మెంబర్లుగా వారధి నవీన్ కుమార్, అవుటి రాజశేఖర్, కోస్గి మోహన్ ఎన్నిక య్యారు. అదేవిధంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా శ్రీధర్ సర్దం, మహమ్మద్ జహీర్ సోఫీ, ఉట్కూర్ ఎల్లారెడ్డి, మక్తల్ విజయ్ కుమార్ గౌడ్ ఎన్నికై తమ ప్రతినిధిత్వాన్ని చాటుకున్నారు.జిల్లాకు చెందిన ఏడుగురు జర్నలిస్టులు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకోవడం పట్ల జర్నలిస్టు వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగు లోకి తీసుకువస్తున్న జర్నలిస్టులకు సంఘటిత వేదికల్లో గుర్తింపు లభించడం సంతోషకరమని పలువురు అభిప్రాయపడు తున్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన స్వేచ్ఛ, ఉద్యోగ భద్రత, అక్రిడి టేషన్లు, ఆరోగ్య భద్రత వంటి అంశాలపై ఐజేయు వేదికగా తమ గళాన్ని వినిపించేందుకు ఎన్నికైన ప్రతి నిధులకు అవకాశం లభించనుంది. ముఖ్యంగా గ్రామీణ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంలో వీరి ప్రాతినిధ్యం ఉపయోగపడుతుందని జిల్లా జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులకు జిల్లా జర్నలిస్టులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తూ, నారా యణపేట జిల్లా సమస్యలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రస్తావించాలని ఆకాంక్షించారు. ఒకే జిల్లాకు చెందిన ఏడుగురు జర్నలిస్టులు ఐజేయు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రాతినిధ్యం దక్కించుకోవడం జిల్లాలో జర్నలిజం రంగానికి గుర్తింపు లభించిన సందర్భమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహక రించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ లకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జాతీయ, రాష్ట్ర సభ్యులుగా ఎన్నుకోవడంలో సహకరించిన నారాయణపేట జర్నలిస్టులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆత్మ లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పూజలు

బోధన్ ప్రతినిధి, నవంబర్ 16:(సింగిడి)
బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర ఆలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. తెల్ల వారు జామున నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సోను మహారాజ్ మంత్రోచ్ఛారణల మధ్య భక్తులు స్వామి వారికి రుద్రాభిషేకం, అభిషేకాలు, బిల్వార్చన, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమః శివాయ నామ స్మరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసరావు దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

నాగర్‌కర్నూల్ నవంబర్ 16 (సింగిడి):
జిల్లా ప్రజలకు అత్యవసర వైద్య సేవలను చేరువ చేసేందుకు నిర్మించిన క్రిటికల్ కేర్ ఆసుపత్రిని త్వరితగ తిన పూర్తిస్థాయిలోఅందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి భవనంలో మిగిలి ఉన్న చిన్నచిన్న మరమ్మతులతో పాటు అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నాగర్‌కర్నూల్ మెడికల్ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనాన్ని కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవనంలోని వివిధ విభాగాలు, గదులను పరిశీలించి, రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మరమ్మతు పనులు, ఆసుపత్రి వినియోగంలోకి తీసుకురావడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలి ఉన్న పనులను గుర్తించి తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, అంబులెన్సులు, వైద్య సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని టీఎస్ఎంఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భవనంలో గుర్తించిన చిన్నచిన్న మరమ్మతులను కూడా వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు. క్రిటికల్ కేర్ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ప్రమాదాలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలు, ఇతర అత్యవ సర పరిస్థితుల్లో ఉన్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అత్యవసర వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించి, జిల్లాలోనే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తవడమే కాకుండా, ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చా లని సూచించారు. టీఎస్ఎంఐడీసీ ఇంజనీరింగ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ సుప్రియ, డాక్టర్ రోహిత్, టీఎస్ఎంఐడీసీ డీఈ బాలరాజ్ తదితరులు ఉన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 16 (సింగిడి):
సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గం విస్తృతంగా పర్యటించి పలు సామాజిక, ఆధ్యాత్మిక, శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు.గంభీరావుపేట మండలం జగదంబ తండాలో యూకేకు చెందిన ఎన్నారై భూక్యా ప్రశాంత్ వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరైన కేటీఆర్ నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఎల్లారె డ్డిపేట మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్దోగ వేడుకలు, విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. హోమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వీర్నపల్లి మండలం అడవిపదలో మాజీ సర్పంచ్ భాస్కర్ కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.తదుపరి సిరిసిల్ల పట్టణానికి చేరుకున్న కేటీఆర్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు జగ్గారా వుపల్లెలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని, బాబాజీనగర్‌లో కమ్యూనిటీ హాల్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, స్థానిక కౌన్సిలర్‌తో కలిసి ప్రారంభింపజేశారు.అనంతరం సిరిసిల్ల మున్సిపల్ పరి ధిలోని బోనాలలో శ్రీ రుక్మిణి వేణుగోపాల స్వామి కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు.సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్ రెడ్డి ఇటీవల నూతన గృహప్రవేశం చేసుకున్న నేపథ్యంలో ఆయన నివాసానికి వెళ్లిన కేటీఆర్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. అలాగే బీఆర్ఎస్వీ నాయకుడు కత్తెర వరుణ్ సోదరుడి ఇటీవల జరిగిన వివాహం సందర్భంగా వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీ ర్వదించారు.ఈ సందర్భంగా పలువురు స్థానికులు కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలు, విజ్ఞప్తులను వివరిస్తూ వినతిపత్రాలు అందజేశారు. ఇటీవల నిర్వహించిన పలు క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరి చిన క్రీడాకారులు కేటీఆర్‌ను కలవగా, వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు.చివరగా సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేటలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కల్లూరు రాజును కేటీఆర్ పరామర్శించారు. ఇటీవల ఆయన తల్లి మృతి చెందడంతో, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కల్లూరు రాజు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

సిద్దిపేట ప్రతినిధి, నవంబర్ 16, (సింగిడి)
:తొగుట: రైతులకు మద్దతు ధర కల్పించడంతో పాటు మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ (అమర్)రెడ్డి అన్నారు. తొగుట మండలం ఎల్. బంజర్‌పల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోళ్ల సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎల్. బంజర్‌పల్లిని గతంలో ముత్యంరెడ్డి హయాంలోనే గ్రామ పంచాయతీగా ప్రకటించారని గుర్తుచేశారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. అనంతరం మహిళా సంఘాల కోసం వీవో భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. శ్రీనిధి పథకం ద్వారా మహిళా సంఘాలకు ఈవీ స్కూటీలు అందించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి పిట్ల నర్సింలు, మండల పార్టీ అధ్యక్షుడు పంది రాజు, ఏపీఎం బాబురావు, మార్కెట్ డైరెక్టర్ జిడిపల్లి స్వామి, నాయకులు బండారు రమేష్‌గౌడ్, అనుముల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర అల్ప్రాజోలం తయారీ ముఠా గుట్టురట్టు!

- **రూ.38 లక్షల విలువైన డ్రగ్స్, తయారీ సామగ్రి స్వాధీనం.. ఆరుగురు అరెస్ట్ ఒకరు పరారీ..**
- **తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు విస్తరించిన ముఠా కార్యకలాపాలు..**

నాగర్ కర్నూల్ నవంబర్ 16 (సింగిడి):
జిల్లాలో అక్రమంగా అల్ప్రాజోరం తయారు చేసి విక్ర యిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. బిజినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా, మరో కీలక నిందితుడు పరారీలో ఉన్నాడు. నిందితుల నుంచి 2.6 కిలోల అల్ప్రాజోలం, తయారీకి ఉపయోగించే పరికరాలు, రసాయనాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.38 లక్షలుగా పోలీసులు వెల్లడిం చారు. ఆదివారం (15.11.2026) అందిన పక్కా సమాచారంతో బిజినపల్లి ఎస్సై ఎస్.కె. శంషుద్దీన్ పోలీసు సిబ్బందితో కలిసి బిజినపల్లి గ్రామ శివారు లోని సర్వే నంబర్ 455లో ఉన్న వ్యవసాయ పొలంలోని రేకుల షెడ్డుపై దాడి చేశారు. అక్కడ అల్ప్రాజోలం తయారు చేస్తున్న నలుగురిని అదుపు లోకి తీసుకుని 2.6 కిలోల అల్ప్రాజోలం, తయారీ పరికరాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకు న్నారు. ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 287/2026 కింద ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మూడు రాష్ట్రాలకు విస్తరించిన నెట్‌వర్క్...
పోలీసుల విచారణలో ఈ ముఠా కార్యకలాపాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు విస్త రించినట్లు వెల్లడైంది. జైలులో ఉన్న హనుమంతు రెడ్డి వద్ద నుంచి ప్రధాన నిందితుడు నిరంజన్ రెడ్డి అల్ప్రాజోలం తయారీ విధానాన్ని నేర్చుకున్నట్లు విచా రణలో తేలింది. కర్ణాటకలోని రాయచూర్‌కు చెందిన వేణుగోపాల్ రెడ్డి ముడిసరుకులు సరఫరా చేయగా, జగన్ మోహన్ రెడ్డి వాటిని సేకరించి ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా కాజీపేట మండలం కూనర్‌పల్లికి తరలించేవాడు.
అక్కడ వెంకట కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో మొదటి మూడు దశల తయారీ ప్రక్రియ పూర్తిచేసిన అనంతరం ఆ పదార్థాన్ని బిజినపల్లికి తీసుకొచ్చే





వారు. ఇక్కడ నిరంజన్ రెడ్డి నాలుగు, ఐదు దశల్లో తుది ప్రక్రియ పూర్తి చేసి అల్ప్రాజోలం తయారు చేసేవాడు. అనంతరం సుభాష్ గౌడ్ ద్వారా కల్లు కాంపౌండ్లకు సరఫరా చేసి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.
నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఆంధ్ర ప్రదేశ్‌లోని కూనర్‌పల్లి గ్రామంలో కూడా దాడులు నిర్వహించి వెంకట కృష్ణ రెడ్డి, ఏనుగు రాజశేఖర్ రెడ్డిలను అరెస్ట్ చేశారు. తయారీకి ఉపయోగిస్తున్న సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాలో కీలకంగా వ్యవహరించిన కర్ణాటకకు చెందిన వేణు గోపాల్ రెడ్డి ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

అరెస్టయిన నిందితులు వీరే..
నెల్లికంటి నిరంజన్ రెడ్డి @ బాల్ రెడ్డి (53) – బిజి నపల్లి.
దాదన గురు మోహన్ రెడ్డి @ జగన్ మోహన్ (41) – జడ్చర్ల.
పంగా సుభాష్ గౌడ్ (35) – పోతిరెడ్డిపల్లి, తిమ్మా జిపేట మండలం.
బొల్లారం వెంకట కృష్ణ రెడ్డి (34) – బ్రాహ్మణపల్లి, నంద్యాల జిల్లా.
ఏడుదుడ్ల భాస్కర్ రెడ్డి (30) – బిజినపల్లి.
ఏనుగు రాజశేఖర్ రెడ్డి @ రాజి రెడ్డి (30) – పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
వేణుగోపాల్ రెడ్డి (రాయచూర్, కర్ణాటక) పరారీలో ఉన్నాడు.

రూ.38 లక్షల సొత్తు స్వాధీనం
పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో 2.6 కిలోల అల్ప్రాజోలం విలువ సుమారు రూ.26 లక్షలు కాగా, తయారీ పరికరాలు, రసాయనాలు, పౌడర్ విలువ సుమారు రూ.12 లక్షలుగా అంచనా వేశారు. వీటితో పాటు ఆరు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.
ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన నాగర్ కర్నూల్ డీఎస్పీ ఆధ్వర్యంలోని సీఐ అశోక్ రెడ్డి, సీసీఎస్ సీఐ శంకర్, బిజినపల్లి ఎస్సై శంషుద్దీన్, కేయూఎం ఎస్సైతో పాటు సీసీఎస్, ఐడీ పార్టీ సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ అభినందించారు. మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు సంబం ధించిన సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసు వారికి చెప్పి సహకరించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతా యని ఎస్పీ తెలిపారు.

చదువులపై డీఈఓ నజర్

నాగర్ కర్నూల్ నవంబర్ 16 (సింగిడి):
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగు పరచడంతో పాటు పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వసపట్ల, నర్సాయపల్లి, మంతటి గ్రామాల్లో ఉన్న ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యా బోధన, ఉపాధ్యా యుల హాజరు, విద్యార్థుల హాజరు శాతం, అభ్యసన సామర్థ్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
తనిఖీల్లో భాగంగా ప్రాథమిక పాఠశాలల విద్యార్థు లతో నేరుగా మాట్లాడిన డీఈఓ వారి చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలను పరీక్షించారు. తర గతుల వారీగా విద్యా ప్రమాణాలను సమీక్షిస్తూ, ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి బోధన అందిం చాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
అనంతరం మంతటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. సబ్జెక్టుల వారీగా బోధన, సిలబస్ పూర్తి, పునశ్చరణ, పరీక్షల సన్నద్ధతపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలు



సుకున్నారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీ లించి, మెరుగైన ఫలితాల సాధనకు చేపడుతున్న కార్యాచరణను సమీక్షించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. నిర్దేశిత సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయడంతో పాటు, ఇప్పటికే బోధించిన పాఠ్యాంశాలపై పునశ్చరణ నిర్వహించాలని తెలిపారు. నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో పరీక్షల పట్ల ఆత్మవిశ్వాసం పెంపొందించాలనిసూచించారు.సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, చదువులో వెనుకబడిన వారికి అదనపు బోధన అందించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యా పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పదో తరగతిలో మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించేం దుకు ఉపాధ్యాయులంతా సమన్వయంతో, అంకిత భావంతో పనిచేయాలని డీఈఓ ఏ. రమేష్ కుమార్ సూచించారు. ఈ తనిఖీల్లో డీఈఓ వెంట జీసీడీఓ నిర్మల తదితరులు ఉన్నారు.

చొప్పదండిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

కరీంనగర్, నవంబర్16(సింగిడి)
చొప్పదండి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.సోమవారం చొప్పదండిలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి కొత్తగా మంజూరైన చేయూత పింఛన్ల పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మైనారిటీ మహిళలకు కుట్టు యంత్రాలు అందజే శారు. చొప్పదండి మున్సిపాలిటీలో 424 మందికి, మండలంలో 490 మందికి కొత్తగా పింఛన్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, వైద్యం, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నామని, గుడి చెరువును చిన్న జలాశయంగా అభివృద్ధి చేసి మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు.కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో పింఛన్ల కోసం అందిన 24 వేల దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన 14,834 మందిని ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అర్హులైన పేదలు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్నాల సరిత, వైస్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల మానస, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లంచం తీసుకున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



గద్వాల ప్రతినిధి నవంబర్ 16 (సింగిడి):
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం తుపత్రాల గ్రామంలో రైతుల నుంచి లంచం తీసుకున్న ఇద్దరు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఈ మేరకు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ.. తుపత్రాల గ్రామానికి చెందిన రైతుల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.5 వేల చొప్పున ఇద్దరు అధికారులు మొత్తం రూ.10 వేలు తీసుకున్నారని ఆరోపించారు. రైతులు స్వయంగా డబ్బులు ఇచ్చినట్లు చెబుతున్నప్పటికీ, జిల్లా డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (డీటీఓ) విచారణలో అలాంటిదేమీ జరగలేదని చెప్పడం అనుమానాలకు తావిస్తోం దన్నారు. లంచం తీసుకున్న అధికారులను రక్షించే ప్రయత్నం చేయడం సరికాదని విమర్శించారు.
ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. రైతులకు న్యాయం జరగకపోతే జిల్లా రైతు సంఘాలు, రైతు సంఘీభావ నాయకులతో కలిసి త్వరలో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రైతుల ఆరోపణలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిష్ప క్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి, మహేష్, రఘు తది తరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞాన వికాసం

సిద్దిపేట ప్రతినిధి, నవంబర్ 16, (సింగిడి):
చిన్నకోదూరు: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం అన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చిన్నకోదూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మూడో రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి పాఠ్యపుస్త కాలు, ఇతర విజ్ఞాన సంబంధిత పుస్తకాలపై వారికున్న అవగాహనను తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల గ్రంథాలయాన్ని పరిశీలించారు. గ్రంథాలయ అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమైన పుస్తకాల సమకూర్చునకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను చదవాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు మెమెంటోలు, పెన్నులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు మంజుల, భిక్షపతి, అరుణ, నర్సింలు, కనకరాజు, మనోజ్, నరసింహులు, ఎల్లయ్య, స్వప్న, వసంత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల వ్యాఖ్యలు సరికాదు

కల్వకుర్తి నవంబర్ 16 (సింగిడి):
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని దేశద్రోహి అంటూ బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలకలపల్లి మాజీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాజకీయ విమర్శలకు కూడా ఒక హద్దు ఉంటుందని, దేశం కోసం పోరాడిన కుటుం బానికి చెందిన రాహుల్ గాంధీపై ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయడం బీజేపీ నాయకుల రాజకీయ దిగజారుడుతనానికి, అహంకార ధోరణికి నిదర్శనమని విమర్శించారు. విదేశీ ప్రతినిధులను



గౌరవించి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించడం దేశద్రోహమా? లేక అంతర్జాతీయ ప్రతిని ధులు రాష్ట్రానికి వచ్చిన సమయంలో నిరసనలు, ఆందోళనల ద్వారా ఇబ్బందులు కలిగించడం, రాష్ట్ర ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యవహరించడం దేశ ప్రయోజనాలకు అనుకూలమా? అని బీజేపీ నాయకు లను దోకూరి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ నాయకులు ఇప్పటికైనా చౌకబారు విమర్శలు మానుకుని, తెలంగాణ అభివృద్ధికి నిర్మాణాత్మకంగా సహకరించా దోకూరి ప్రభాకర్ రెడ్డి హితవు పలికారు. ప్రజల సంక్షేమం, రాష్

హరీష్ రావు చేసిన అవినీతిపై నిగ్గు తేల్చాల్సిందే

త్వరలో బైరవ వాహనంలో రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపడుతాం
తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (సింగిడి) :
మాజీ మంత్రి హరీష్ రావు అవినీతిపై నిగ్గు తేల్చాల్సిందేనని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల మరోసారి డిమాండ్ చేశారు. ఆయన చేసిన అవినీతిపై ప్రజాక్షేత్రంలో కొట్లాడటంతో పాటు చట్టపరంగా, న్యాయపరంగా ఉన్న అన్ని మార్గాల ద్వారా పోరాటం చేస్తామని చెప్పారు. సోమవారం నిజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న ఆమె మీడియాతో మాట్లాడారు. హరీష్ రావు అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలను సీబీసీఐడీకి, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కు కూడా పంపిస్తామని చెప్పారు. తప్పు చేసిన వారెవరైనా సరే కచ్చితంగా వారికి శిక్ష పడాలన్నదే తమ విధానమన్నారు. ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో కరువు పరిస్థితులుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కవిత మండిపడ్డారు. నిన్న ప్రధాని మోడీని కలిసిన ఆయన కనీసం ఈ అంశంపై మాట్లాడకపోవటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. రాష్ట్రంలో కరువు, రైతుల బాధలు, పంటల పరిస్థితిని ప్రధానికి వివరించి సాయం కోరాలన్న సోయి కూడా సీఎం కు లేదన్నారు. పెండింగ్ లో ఉన్న బీసీ బిల్లు గురించి కూడా ప్రధానితో ప్రస్తావించక పోవటం అన్యాయమని ధ్వజమెత్తారు. ప్రజలకు సంబంధించిన అంశాలను పక్కన పెట్టి కేవలం కాంట్రాక్ట్ లు, కమీషన్ల గురించి మాట్లాడుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో గానీ, తెలంగాణ వచ్చిన తర్వాత గానీ రైతులను పంటలు వేయవద్దని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని చెప్పారు. పంటలు వేయకపోతే రైతులకు ఏం పరిహారం ఇస్తారో చెప్పాలన్నారు. ఎకరాకు రూ. 25 వేలు పరిహారం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా వాహన యాత్ర
ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందాలన్న సంకల్పంతో ఉందని, అదే విధంగా సామాజిక న్యాయం ప్రతి వర్గానికి అందాలన్నదే తమ అభిమతమని కవిత అన్నారు.పాంచజన్య సంకల్పంలో భాగంగా బైరవ వాహనంలో త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపడతామన్నారు. నిరుద్యోగులను మోసం చేసి కనీసం జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించని కాంగ్రెస్ కు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పాలని కోరారు. ప్రతిపక్షం బీఆర్ఎస్, బీజేపీ లు కాంగ్రెస్ ను ప్రశ్నించకుండా కాలం వెళ్లదీస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల్లో చైతన్య శక్తిని నింపేలా తాము కృషి చేస్తున్నామని గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఇంటర్మీడియేట్ బోర్డును రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం సరికాదని దానిపై మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామని చెప్పారు.

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఖమ్మం జిల్లా పర్యటన

- అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
-కేంద్ర మంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నవంబర్ 16(సింగిడి):
కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ నెల 19న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కేంద్రమంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఖమ్మం జిల్లా జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ దివ్య కేంద్రమంత్రి పర్యటనకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈ నెల 19న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నందున, కేంద్రమంత్రి పర్యటనకు సంబంధించి ఈవెంట్ మేనేజర్ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మినిట్ టు మినిట్ ప్రోగ్రాం రూపొందించి, కార్యక్రమాల షెడ్యూల్‌ను ముందుగానే ఖరారు చేయాలని కలెక్టర్ సూచించారు. పర్యటనలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి సంబంధించి స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని, ఆయా శాఖలకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రహదారుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి
కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాట్లను అవసరమైన ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు పర్యటన మార్గాల్లో రహదారులకు ఇరువైపులా అవసరమైన మరమ్మతులు, ఇతర మౌళిక సదుపాయాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.కేంద్రమంత్రి పర్యటనలో పాల్గొనే వీవీఐపీ లు, వీఐపీలు, సాధారణప్రజలకు వేర్వేరుగా పాసులు జారీ చేయాలని, వారి ప్రవేశ మార్గాలు, కూర్చునే ఏర్పాట్లను ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సీటింగ్, పార్కింగ్, భద్రత, ఇతర సౌకర్యాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని తెలిపారు.కేంద్ర మంత్రి పర్యటనకు సంబంధించి అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, వారికి కేటాయించిన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ రామానుజం, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు, సంబంధిత శాఖల అధికారులు, జాతీయ రహదారుల శాఖ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌తో జర్మనీ రాయబారి భేటీ



హైదరాబాద్, నవంబర్ 16(సింగిడి):
భారతదేశంలోని జర్మనీ రాయబారి డాక్టర్ జాస్పర్ వీక్ సోమవారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో తెలంగాణ గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లాతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.ఈ భేటీలో భారత్, జర్మనీ దేశాల మధ్య చిరకాలంగా కొనసాగుతున్న బలమైన మైత్రిని ఇరువురు ప్రముఖులు గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంతో జర్మనీ భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసి, బలోపేతం చేసే అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు.రాష్ట్రంలో ఆర్థిక, వాణిజ్య రంగాలతో పాటు విద్య, సాంస్కృతిక విభాగాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించుకునే అవకాశాలపై ఇరువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అదేవిధంగా, ఇరు ప్రాంతాల ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత దృఢంగా మార్చే మార్గాలపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది.

రబీ సాగుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి!

కలెక్టర్ హేమంతా కేశవ్ పాటిల్



నాగర్‌కర్నూల్ నవంబర్ 16 (సింగిడి):
రానున్న రబీ సీజన్‌లో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, నీటి లభ్యత తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ సాగుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 43 శాతం లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగిస్తూ రైతులు పంటలు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎల్‌నినో ప్రభావం, రబీ సాగు ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 13 కరువు మండలాలతో పాటు అన్ని మండలాలు, గ్రామాల వారీగా నీటి వనరులు, సాగుకు అందుబాటులో ఉన్న భూములను పరిశీలించి పంటల ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. బిందు సేద్యం ద్వారా నీటి వృథాను అరికట్టి తక్కువ నీటితో పంటలు సాగు చేసే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రబీ సీజన్‌లో నీటి లభ్యతకు అనుగుణంగా కూరగాయలు, ఆకుకూరల సాగును ప్రోత్సహించాలని, సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించి రైతులకు అవసరమైన విత్తనాలు, సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు.
రైతు వేదికలు, గ్రామసభలు, క్షేత్రస్థాయి సమావేశాల ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. పశువులకు పశుగ్రాసం, తాగునీరు, ఆరోగ్య సంరక్షణకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని పశుసంవర్ధక శాఖను ఆదేశించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చూడటంతో వ్యవసాయ రుణాలు, మార్కెటింగ్ సమస్యల పరిష్కారానికి శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, ఉద్యానవన శాఖ అధికారి వెంకటేశం, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, మత్స్యశాఖ అధికారి రహమాన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, సహకార శాఖ అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి



గద్వాల బ్యూరో నవంబర్ 16(సింగిడి):
చిన్న వయసులోనే వివాహాలు చేయడం వలన మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, బాల్యవివాహాల రహిత జిల్లాగా జోగులాంబ గద్వాలను ప్రకటించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం బాల్య వివాహ ముక్తభారత్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య, వైద్య, సంక్షేమ శాఖలు సమన్వయంతో బాల్యవివాహాలను నిర్మూలించేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గట్టు, కేటీ దొడ్డి, మల్దకల్, ధరూర్ మండలాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నందున అక్కడ ప్రతి గ్రామంలో సర్పంచ్, ఇతర అధికారులను ఆహ్వానించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు గట్టు మండలంలో ప్రత్యేకంగా ఒక సమన్వయకర్తను కూడా నియమించామన్నారు. అన్ని విద్యాసంస్థల్లో, గ్రామాల్లో బాల్యవివాహాల నిర్మూలనపై వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈనెల 30న బాల్యవివాహాల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా రథయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిడబ్ల్యూఓ సునంద, డీసీపీవో నరసింహ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధి చిన్నమ్మ థామస్, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం ఆదివాసీలంతా తరలిరావాలి

గుండాల, నవంబర్ 16 (సింగిడి):
ఆదివాసీల హక్కుల సాధన, ఆత్మగౌరవ పరిరక్షణ లక్ష్యంగా డిసెంబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్ ఆదివాసీ జన గర్జన' భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటాలని కోరారు.తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ మహాసభను నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. జల్-జంగల్-జమీన్ (నీరు-అడవి-భూమి) హక్కుల పరిరక్షణ, ఐదవ షెడ్యూల్ సమర్థవంతమైన అమలు, ఎస్టీ రిజర్వేషన్ల పరిరక్షణ, ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనతో పాటు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడమే ఈ సభ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఆదివాసీల సమస్యలు, హక్కుల పరిరక్షణపై ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించేలా ఈ మహాసభను భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష విల్లంబులతో, అంబలి బుర్రలతో, ఆకుపచ్చ జెండాలతో ఆదివాసీలు తమ సంప్రదాయ పద్ధతిలో హైదరాబాద్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ జాతీయ నాయకులు కోడెం వెంకటేశ్వర్లు, ఆదివాసీ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ వూకే రామకృష్ణ, తుడుం దెబ్బ గుండాల మండల అధ్యక్షులు చేబోతు రంజిత్ కుమార్, గుండాల మండల ప్రధాన కార్యదర్శి సుతారి సత్యనారాయణ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గుండాల మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని,హలో ఆదివాసీ.. ఛలో హైదరాబాద్. అనే నినాదంతో ఆదివాసీ సమాజమంతా ఏకతాటిపైకి వచ్చి హక్కుల సాధన కోసం తమ గళాన్ని వినిపించాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఆసరా పెన్షన్లపై గౌతంపూర్ వాసుల ఆవేదన

చుంచుపల్లి, నవంబర్ 16(సింగిడి):
మండల పరిధిలోని గౌతంపూర్ గ్రామపంచాయతీలో ఆసరా పెన్షన్ల మంజూరులో అర్హులకు అన్యాయం జరుగుతోందని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ల కోసం 100కు పైగా దరఖాస్తులు సమర్పించగా, కేవలం 15 మందికి మాత్రమే పెన్షన్లు మంజూరు చేయడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం గౌతంపూర్‌కు చెందిన బీజేపీ నాయకుడు సొప్పరి క్రాంతితో పాటు పలువురు గ్రామస్థులు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.ముఖ్యంగా సదరం ధ్రువీకరణ పత్రాల్లో 80 నుంచి 100 శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు సైతం పెన్షన్లు మంజూరు కాకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారుప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో సమగ్రంగా, పారదర్శకంగా పరిశీలించి నిజమైన అర్హులను గుర్తించి పెన్షన్లు మంజూరు చేయాలని అధికారులను కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కేశవ నగర్ కాలనీలో వెలుగులు

కల్వకుర్తి నవంబర్ 16 (సింగిడి):
ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందించడమే లక్ష్యంగా ప్రజాసేవలో ముందుకు సాగుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ ముఖ్య నిర్వహణాధికారి (సీఓఓ) సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ప్రజల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కేశవ నగర్ కాలనీలో సొంత నిధులతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించి కాలనీవాసుల మన్ననలు పొందారు.
కేశవ నగర్ కాలనీలో రాత్రివేళల్లో సరైన వీధి వెలుతురు లేక స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో రాకపోకలు సాగించే ప్రజలు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కాలనీవాసులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ఆయన వెంటనే స్పందించి, తన సొంత నిధులతో కాలనీలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు చొరవ తీసుకున్నారు. హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో కాలనీలో రాత్రివేళల్లో వెలుతురు మెరుగుపడటంతో పాటు, ప్రజల రాకపోకలకు సౌకర్యం కలగనుంది. మహిళలు, వృద్ధులు సహా కాలనీవాసులకు భద్రతాపరంగా కూడా ఈ లైట్లు ఎంతో ఉపయోగపడనున్నాయి.



ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలందిస్తాం: సుంకిరెడ్డి
ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అభివృద్ధి అంటే కేవలం పెద్ద పెద్ద పనులు చేపట్టడం మాత్రమే కాదని, ప్రజల నిత్యజీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపించడం కూడా నిజమైన అభివృద్ధిలో భాగమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రామకృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నరేష్ చారి, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాలనీవాసులు మల్లేష్, శ్రీనివాస్, వరప్రసాద్, రామకృష్ణ, రాఘవాచారి, కె. రాములు, బి. రాములు, సత్యనారాయణ, విశ్వనాథం, అనంత రాములు, చెన్నయ్య, నరసింహ, బాలు, రామ్మోహన్, లక్ష్మణ్ గౌడ్, ఎన్. శ్రీనివాస్, రాందెడ్డి శేఖర్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజల అవసరమే ప్రాధాన్యంగా.. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాగుతున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయి.

పత్తి పంటను నాశనం చేసేందుకు కుట్ర

కల్వకుర్తి నవంబర్ 16 (సింగిడి):
కోర్టు విచారణలో ఉన్న కుటుంబ వారసత్వ భూవివాదాన్ని అడ్డుపెట్టుకుని తమ పత్తి పంటను నాశనం చేసేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని కురుమిద్ద గ్రామానికి చెందిన దాయాదులు సుల్తాన్, భాస్కర్, సాయి, బాలస్వామి, వెంకటయ్య ఆరోపించారు. శీను, మల్లేష్‌తో పాటు వారి బామ్మర్ది కలిసి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కురుమిద్ద గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 140, 136/ఆ/ఆఇ1లో ఉన్న భూములకు సంబంధించి ఐదుగురు అన్నదమ్ముల కుమారుల మధ్య వారసత్వ వివాదం కొనసాగుతోందని, ప్రస్తుతం ఈ వ్యవహారం న్యాయస్థానం పరిధిలో ఉందని బాధితులు తెలిపారు. ఈ భూవివాదానికి సంబంధించి ఇటీవల పత్రికలు, ప్రసార మాధ్యమాల్లో వచ్చిన కథనాలు ఏకపక్షంగా ఉన్నాయని పేర్కొంటూ ఒక ప్రకటనలో తమ వాదనను వెల్లడించారు. శీను, మల్లేష్‌ల నుంచి తమ కుటుంబాలకు ముప్పు ఉందని సుల్తాన్, భాస్కర్, సాయి, బాలస్వామి, వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. తమ పత్తి పంటకు ఎలాంటి నష్టం కలగకుండా చూడటంతో పాటు కుటుంబ సభ్యులకు తగిన రక్షణ కల్పించాలని కోరారు. ఈ మేరకు త్వరలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను కలిసి పూర్తి వివరాలతో అధికారికంగా ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

ఖమ్మం ప్రతినిధి నవంబర్ 16:(సింగిడి)
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.
జర్నలిస్టులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, మాస్ లైన్, జనసేన పార్టీ,కవిత టిఆర్ఎస్ పార్టీ, ఆధార్ పార్టీ తోపాటు విద్యార్థి, యువజన, కుల సంఘాల నేతలు తరలివచ్చి జర్నలిస్టులు చేపట్టిన ధర్నాలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ... ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆనాడు కెసిఆర్ స్వయంగా ఖమ్మం సభలో ప్రకటించి ఇచ్చిన మాట ప్రకారం క్యాబినెట్లో ఆమోదం పొంది జీవో 147ను విడుదల చేసి 23.2 ఎకరాల ఎన్ఎస్పి స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్య పరిష్కారం కోసం ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ కు జర్నలిస్టుల బృందం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, గడల శ్రీనివాస్, టి జే ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ్, బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, ప్రముఖ వైద్యులు గోంగూర వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది తిరుమల రావు,టి జె ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, మందుల ఉపేందర్, బిగ్ టీవీ భాస్కర్, ఉదయ్, మందటి వెంకటరమణ, వనం నాగయ్య, కలువకోలను హరీష్ రావు, యలమందల జగదీష్, శర్మ, కె.వి. మోహన్ ,నగర కార్యదర్శి అమర వరపు కోటేశ్వరరావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి, జర్నలిస్టు నేతలు జీవన్ రెడ్డి, ముత్యాల కోటేశ్వరరావు, పానకాల రావు, తిరుపతి రావు, మహిళ ప్రతినిధులు పంగూరి ఈశ్వరి,రోజా, మాధవి, కిరణ్మయి, సాయి, కళ్యాణ్ పొదిలి నరసింహారావు,ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, రమేష్, గౌరీ శంకర్, కూరపాటి నరేష్, యాదగిరి ,లింగయ్య, నాగ శేఖర్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు హుస్సేన్, రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య,సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సి వై.పుల్లయ్య, అవుల అశోక్, జార్జి రెడ్డి పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్, పీడీఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ, ఐఎఫ్.టీయు జిల్లా అధ్యక్షుడు గౌని మోహన రావు, లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

టిజీ 'గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్–2026'కు నామినేషన్ల ఆహ్వానం



హైదరాబాద్,నవంబర్ 16(సింగిడి):
సమాజ సేవ, వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలను గుర్తించి గౌరవించేందుకు తెలంగాణ లోక్‌భవన్ 'గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్–2026'కు నామినేషన్లను ఆహ్వానించింది. గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం లోక్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. దాన కిషోర్, జాయింట్ సెక్రటరీ శ్రీ కోమండూర్ శశికిరణ్‌తో కలిసి అవార్డుల వివరాలను వెల్లడించారు.అవార్డుల వివరాలు & నగదు పురస్కారం:ఈ ఏడాది మొత్తం నాలుగు ప్రధాన రంగాల్లో అవార్డులను ప్రకటించారు. ఒక్కో విభాగంలో వ్యక్తిగత, సంస్థాగత కేటగిరీల కింద ఒక్కొక్కటి చొప్పున మొత్తం 8 అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఎంపికైన ప్రతి విజేతకు రూ. 2 లక్షల నగదు పురస్కారంతో పాటు ప్రత్యేక జ్ఞాపికను గవర్నర్ అందజేసి సత్కరిస్తారు.ముఖ్యమైన తేదీలు & దరఖాస్తు విధానం:★ దరఖాస్తులకు చివరి తేదీ: 2026 డిసెంబర్ 10.★ ప్రదానోత్సవం: 2027 జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా లోక్‌భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డులను అందజేస్తారు.తెలంగాణకు చెందిన అర్హులైన వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు (NGOs), ట్రస్టులు ఆన్‌లైన్ లేదా

రహదారి విస్తరణ పనుల్లో
నాణ్యత ప్రమాణాలను పాటించాలి





నారాయణపేట ప్రతినిధి, (సింగిడి): నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల పరిధిలోని పెద్ద జట్రం గేటు నుంచి మక్తల్ మండల పరిధిలోని జక్లేర్ అంతర్రాష్ట్ర రహదారి వరకు చేపడుతున్న రహదారి విస్తరణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పాలమూరు ఎంపీ దీకే అరుణ సహకారంతో 36 కోట్లతో నిర్మిస్తున్న రెండు వరుసల రహదారిని సోమవారం ఆయన పరిశీలించారు. గుత్తేదారులు పూర్తిస్థాయిలో నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదని ఆయన ఆరోపించారు. రహదారి విస్తరణ కోసం రహదారికి పక్కన మట్టిని తీసి ఎలాంటి ప్రమాద సూచికలు కానీ రేడియం స్టిక్కర్లు కానీ అంటించడం లేదని కేవలం మట్టితో నింపిన సంచులను మాత్రమే పెట్టడంతో రాత్రి సమయంలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తక్షణమే గుత్తేదారులు వాటిని గుర్తించి రేడియం స్టిక్కర్లను అంటించి ప్రమాదాలను నివారించాలని ఆయన కోరారు. అదేవిధంగా విస్తరణ పనుల్లో భాగంగా రహదారిపై వేసిన కంకరను రోడ్డు రోడ్డు రోలర్ తో చదును చేసే సమయంలోనే కాకుండా మిగతా సమయంలో కూడా పూర్తిస్థాయిలో నీటితో క్యూరింగ్ చేయాలని, కల్వర్టుల నిర్మాణాలలో కూడా నాణ్యతను పాటించాలని దీనికిగాను అధికారులు మొద్దు నిద్రను వీడి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రహదారి విస్తరణ పనులను నాణ్యతతో చేపట్టాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

కుట్కనూరు పాఠశాలకు ఉపాధ్యాయుడిని
నియమించాలని కలెక్టర్‌కు వినతి
విద్యా వాలంటీర్‌ను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ



గద్వాల ప్రతినిధి (సింగిడి): జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం కుట్కనూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలని కోరుతూ కుట్కనూరు మాజీ సర్పంచ్ బెంజిమెన్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.
గ్రామంలోని పాత, కొత్త ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు కొత్త పాఠశాలకు అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ త్వరలోనే ప్రభుత్వ ఉపాధ్యాయుడిని లేదా విద్యా వాలంటీర్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీలర్ బండె నవాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌కు స్వస్తి.. పర్యావరణహిత పాఠశాలలే లక్ష్యం!
విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, వాటర్ బాటిళ్ల పంపిణీ..
క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో 320వ సేవా కార్యక్రమం..



తాడూరు (సింగిడి): జాతీయ పత్రికా దినోత్సవం, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ జన్మదినం, స్విమ్మర్ మీర్ సేన్ జయంతిని పురస్కరించుకుని క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఆటలపై అవగాహనతో పాటు సేవా కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ చేపడుతున్న 365 రోజులు--365 కార్యక్రమాల్లో భాగంగా 320వ కార్యక్రమాన్ని తాడూరు మండలం యంగంపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. క్లాస్‌మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ ఆర్థిక సహకారంతో క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి రమణ విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి చేపట్టిన ప్లాస్టిక్ రహిత పాఠశాల రూపకల్పన కార్యక్రమానికి మద్దతుగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా పర్యావరణహితమైన స్టీల్ వస్తువులను అందించడం ద్వారా విద్యార్థుల్లో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. చిన్నతనం నుంచే విద్యార్థులు పర్యావరణహిత అలవాట్లను అలవర్చుకోవాలని, పాఠశాలలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకుల కొండూర్ ప్రాథమిక పాఠశాలకు గ్రీన్ బోర్డుల విరాళం



నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): శ్రీ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకుల కొండూరు ప్రాథమిక పాఠశాలకు నాలుగు గ్రీన్ బోర్డులను అందజేశారు. దీని విలువ సుమారు రూ. 10 వేల వరకు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, తరగతి గదుల్లో డస్ట్-లెస్ బోర్డులు ఉండాలనే ఉద్దేశంతో గ్రీన్ బోర్డులను పాఠశాలకు అందించించామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ



బోధన్ ప్రతినిధి, (సింగిడి): సాలూరా మండలం లోని కుమ్మన్ పల్లి గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత కొత్త పెన్షన్ల పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి పెన్షన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ,వీడిసి చైర్మన్ తోకల అంజయ్య,గంగన్ పోశెట్టి,వార్డ్ సభ్యులు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

చదువులపై డీఈఓ నజర్.. ఆకస్మిక తనిఖీలు!
పదో తరగతి ప్రత్యేక తరగతులపై ప్రత్యేక దృష్టి.. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరిశీలన

నాగర్ కర్నూల్ (సింగిడి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్‌కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల, నర్సాయపల్లి, మంతటి గ్రామాల్లో ఉన్న ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యా బోధన, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు శాతం, అభ్యసన సామర్థ్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు .తనిఖీల్లో భాగంగా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులతో నేరుగా మాట్లాడిన డీఈఓ వారి చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలను పరీక్షించారు. తరగతుల వారీగా



విద్యా ప్రమాణాలను సమీక్షిస్తూ, ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



అనంతరం మంతటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. సబ్జెక్టుల వారీగా బోధన, సిలబస్ పూర్తి, పునశ్చరణ, పరీక్షల సన్నద్ధతపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి, మెరుగైన ఫలితాల సాధనకు చేపడుతున్న కార్యాచరణను సమీక్షించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. నిర్దేశిత సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయడంతో పాటు, ఇప్పటికే బోధించిన పాఠ్యాంశాలపై పునశ్చరణ నిర్వహించాలని తెలిపారు. నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో పరీక్షల పట్ల ఆత్మవిశ్వాసం పెంపొందించాలని సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, చదువులో వెనుకబడిన వారికి అదనపు బోధన అందించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యా పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పదో తరగతిలో మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించేందుకు ఉపాధ్యాయులంతా సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని డీఈఓ ఏ. రమేష్ కుమార్ సూచించారు. ఈ తనిఖీల్లో డీఈఓ వెంట జీసీడీఓ నిర్మల తదితరులు ఉన్నారు.

క్రిటికల్ కేర్ ఆసుపత్రి ప్రారంభానికి అడుగులు వేగవంతం!
పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి.. అప్రోచ్ రోడ్డు నిర్మాణంపై కలెక్టర్ ఆదేశాలు..

నాగర్‌కర్నూల్(సింగిడి): జిల్లా ప్రజలకు అత్యవసర వైద్య సేవలను చేరువ చేసేందుకు నిర్మించిన క్రిటికల్ కేర్ ఆసుపత్రిని త్వరితగతిన వ్యూర్తి స్థా ాయిలో అం ద ు బా టు లో కి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి భవనంలో మిగిలి ఉన్న చిన్నచిన్న మరమ్మతులతో పాటు అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నాగర్‌కర్నూల్ మెడికల్ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవనంలోని వివిధ విభాగాలు, గదులను పరిశీలించి, రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మరమ్మతు పనులు, ఆసుపత్రి వినియోగంలోకి తీసుకురావడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలి ఉన్న



పనులను గుర్తించి తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, అంబులెన్సులు, వైద్య సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని టీఎస్ఎంఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భవనంలో గుర్తించిన చిన్నచిన్న మరమ్మతులను కూడా వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు. క్రిటికల్ కేర్ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ప్రమాదాలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అత్యవసర వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించి, జిల్లాలోనే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.
ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తవడమే కాకుండా, ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. టీఎస్ఎంఐడీసీ ఇంజనీరింగ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రియ, డాక్టర్ రోహిత్, టీఎస్ఎంఐడీసీ డీఈ బాలరాజ్ తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకుల వ్యాఖ్యలను ఖండించిన డోకూరి ప్రభాకర్ రెడ్డి



కల్వకుర్తి(సింగిడి):: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని దేశద్రోహి అంటూ బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలకలపల్లి మాజీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాజకీయ విమర్శలకు కూడా ఒక హద్దు ఉంటుందని, దేశం కోసం పోరాడిన కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీపై ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయడం బీజేపీ నాయకుల రాజకీయ దిగజారుడుతనానికి, అహంకార ధోరణికి నిదర్శనమని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దేశ ఐక్యత, సమగ్రత కోసం నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వంటి నాయకులు చేసిన సేవలు, త్యాగాలను దేశ ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని పేర్కొన్నారు. అలాంటి కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీపై దేశద్రోహి అనే ముద్ర వేయాలని చూడటం సరికాదని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ గురించి మాట్లాడుతున్నప్పుడు దేశంలోని అన్ని రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఆలోచనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదే లక్ష్యంతో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భారత్ సమ్మిట్, గ్లోబల్ సమ్మిట్ వంటి అంతర్జాతీయ కార్యక్రమాల ద్వారా తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని తెలిపారు.అంతర్జాతీయ ప్రతినిధులను రాష్ట్రానికి ఆహ్వానించడం, వారికి ఆతిథ్యం అందించడం, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించడం రాష్ట్ర అభివృద్ధిలో భాగమని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమేనా బీజేపీ విధానం?
విదేశీ ప్రతినిధులను గౌరవించి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించడం దేశద్రోహమా? లేక అంతర్జాతీయ ప్రతినిధులు రాష్ట్రానికి వచ్చిన సమయంలో నిరసనలు, ఆందోళనల ద్వారా ఇబ్బందులు కలిగించడం, రాష్ట్ర ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యవహరించడం దేశ ప్రయోజనాలకు అనుకూలమా? అని బీజేపీ నాయకులను డోకూరి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు.రాజకీయంగా అధికార, ప్రతిపక్షాల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండవచ్చని, అయితే రాష్ట్ర అభివృద్ధి, దేశ ప్రయోజనాల విషయంలో అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సింది పోయి, వ్యక్తిగత విమర్శలు, నిరాధార ఆరోపణలతో రాజకీయాలు చేయడం తగదని అన్నారు.బీజేపీ నాయకులు ఇప్పటికైనా చౌకబారు విమర్శలు మానుకుని, తెలంగాణ అభివృద్ధికి నిర్మాణాత్మకంగా సహకరించాలని డోకూరి ప్రభాకర్ రెడ్డి హితవు పలికారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర ప్రగతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై రాజకీయ పార్టీలు దృష్టి సారించాలని ఆయన కోరారు.

ఐజేయు ఎన్నికల్లో నారాయణపేట జర్నలిస్టుల విజయ బావుటా
– జాతీయ స్థాయిలో ముగ్గురికి.. – రాష్ట్ర కౌన్సిల్‌లో నలుగురికి స్థానం
– జిల్లా జర్నలిస్టుల్లో హర్షాతిరేకం









నారాయణపేట ప్రతినిధి, (సింగిడి): ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) ఎన్నికల్లో నారాయణపేట జిల్లాకు చెందిన జర్నలిస్టులు సత్తా చాటారు. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో కీలకమైన ప్రతినిధి స్థానాలను దక్కించుకుని జిల్లా జర్నలిస్టుల విజయ బావుటాను ఎగురవేశారు. ఐజేయు జాతీయ మెంబర్లుగా ముగ్గురు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మరో నలుగురు ఎన్నిక కావడంతో నారాయణపేట జిల్లా జర్నలిస్టుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఐజేయు జాతీయ మెంబర్లుగా వారధి నవీన్ కుమార్, అవుటి రాజశేఖర్, కోష్గి మోహన్ ఎన్నికయ్యారు. అదేవిధంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా శ్రీధర్ సర్గం, మహమ్మద్ జహీర్ సోఫీ, ఉట్కూర్ ఎల్లారెడ్డి, మక్తల్ విజయ్ కుమార్ గౌడ్ ఎన్నికై తమ ప్రతినిధిత్వాన్ని చాటుకున్నారు.జిల్లాకు చెందిన ఏడుగురు జర్నలిస్టులు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకోవడం పట్ల జర్నలిస్టు వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టులకు సంఘటిత వేదికల్లో గుర్తింపు లభించడం సంతోషకరమని పలువురు అభిప్రాయపడు తున్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన స్వేచ్ఛ, ఉద్యోగ భద్రత, అక్రిడిటేషన్లు, ఆరోగ్య భద్రత వంటి అంశాలపై ఐజేయు వేదికగా తమ గళాన్ని వినిపించేందుకు ఎన్నికైన ప్రతినిధులకు అవకాశం లభించనుంది. ముఖ్యంగా గ్రామీణ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంలో వీరి ప్రాతినిధ్యం ఉపయోగపడుతుందని జిల్లా జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులకు జిల్లా జర్నలిస్టులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తూ, నారాయణపేట జిల్లా సమస్యలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రస్తావించాలని ఆకాంక్షించారు. ఒకే జిల్లాకు చెందిన ఏడుగురు జర్నలిస్టులు ఐజేయు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రాతినిధ్యం దక్కించుకోవడం జిల్లాలో జర్నలిజం రంగానికి గుర్తింపు లభించిన సందర్భమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ లకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జాతీయ, రాష్ట్ర సభ్యులుగా ఎన్నుకోవడంలో సహకరించిన నారాయణపేట జర్నలిస్టులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







19న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఖమ్మం జిల్లా పర్యటనకు రాక
– అధికారులు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి.
–కేంద్ర మంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.

ఖమ్మం, (సింగిడి): కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ నెల 19న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కేంద్రమంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఖమ్మం జిల్లా జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ దివ్య కేంద్రమంత్రి పర్యటనకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈ నెల 19న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నందున, కేంద్రమంత్రి పర్యటనకు సంబంధించి ఈవెంట్ మేనేజర్ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మినిట్ టు మినిట్ ప్రోగ్రాం రూపొందించి, కార్యక్రమాల షెడ్యూల్‌ను ముందుగానే



ఖరారు చేయాలని కలెక్టర్ సూచించారు. పర్యటనలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి సంబంధించి స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని, ఆయా శాఖలకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
–హెలిప్యాడ్, రహదారుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి.
కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాట్లను అవసరమైన ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు పర్యటన మార్గాల్లో రహదారులకు ఇరువైపులా అవసరమైన మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.కేంద్రమంత్రి పర్యటనలో పాల్గొనే వీవీఐపీ లు, వీఐపీలు, సాధారణప్రజలకు వేర్వేరుగా పాసులు జారీ చేయాలని, వారి ప్రవేశ మార్గాలు, కూర్చునే ఏర్పాట్లను ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. సభా ప్రాంగణంలో ఎలాంటి గందరగోళం లేకుండా వేర్వేరు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సభా వేదిక సామర్థ్యానికి అనుగుణంగా వేదికపై ఉండే వారి సంఖ్యను ముందుగానే నిర్ధారించాలని, ప్రసంగించేవారి వివరాలు, ప్రసంగాల క్రమం, యాంకర్ నిర్వహణ తదితర అంశాలను ఖరారు చేయాలని పిడి దివ్య కు సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సీటింగ్, పార్కింగ్, భద్రత, ఇతర సౌకర్యాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని తెలిపారు.కేంద్ర మంత్రి పర్యటనకు సంబంధించి అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, వారికి కేటాయించిన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ రామానుజం,ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్‌రావు, పిఆర్ ఎస్ఇ వెంకట్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాస చారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు, సంబంధిత శాఖల అధికారులు, జాతీయ రహదారుల శాఖ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల నుంచి లంచం తీసుకున్న
అధికారులపై చర్యలు తీసుకోవాలి
ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కురువ పల్లయ్య
అధికారులపై చర్యలు తీసుకోకపోతే కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరిక



గద్వాల ప్రతినిధి (సింగిడి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం తుపత్రాల గ్రామంలో రైతుల నుంచి లంచం తీసుకున్న ఇద్దరు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఈ మేరకు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ.. తుపత్రాల గ్రామానికి చెందిన రైతుల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ. 5 వేల చొప్పున ఇద్దరు అధికారులు మొత్తం రూ. 10 వేలు తీసుకున్నారని ఆరోపించారు. రైతులు స్వయంగా డబ్బులు ఇచ్చినట్లు చెబుతున్నప్పటికీ, జిల్లా డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (డీటీఓ) విచారణలో అలాంటిదేమీ జరగలేదని చెప్పడం అనుమానాలకు తావిస్తోందన్నారు. లంచం తీసుకున్న అధికారులను రక్షించే ప్రయత్నం చేయడం సరికాదని విమర్శించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారు లపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. రైతులకు న్యాయం జరగకపోతే జిల్లా రైతు సంఘాలు, రైతు సంఘీభావ నాయకులతో కలిసి త్వరలో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రైతుల ఆరోపణలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి, మహేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు
ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.



గద్వాల బ్యూరో (సింగిడి): చిన్న వయసులోనే వివాహాలు చేయడం వలన

ప్రజావాణికి 231 దరఖాస్తులు

పిల్లల ప్రజావాణిలో 21 అర్జీలు సమస్యల పరిష్కారానికి అదనపు కలెక్టర్ ఆదేశం

కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి):
ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణికి 231 దరఖాస్తులు అందగా, మున్సిపల్ కార్పొరేషన్‌కు 75, గృహ నిర్మాణ శాఖకు 51 వచ్చాయి. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పిల్లల ప్రజావాణికి 21 అర్జీలు అందాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, అధికారులు పాల్గొన్నారు.



రేకుర్తి 22ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి

సీసీఎల్ఏకు సమగ్రనివేదిక.. బాధితులకు న్యాయం చేస్తాం : జిల్లా కలెక్టర్

కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): రేకుర్తి, విద్యానగర్ ప్రాంతాల్లో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్ల సమస్య పరిష్కారానికి జిల్లా యంత్రాంగం చర్యలు వేగవంతం చేసిందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదిక, ప్రతిపాదనలను భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌కు (సీసీఎల్ఏ) పంపించినట్లు వెల్లడించారు. ప్రజావాణిలో బాధితులు సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఇప్పటివరకు చేపట్టిన చర్యలను వివరించారు. దాదాపు 50 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పాత రెవెన్యూ, మున్సిపల్, సర్వే రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించి నివేదిక రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ పరిశీలన అనంతరం న్యాయశాఖ సలహాతో తుది నిర్ణయం తీసుకునే ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. బాధితులు అపోహలకు గురికావద్దని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నారని భరోసా ఇచ్చారు. న్యాయస్థానాల్లో ఉన్న కేసుల పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ ప్రత్యేక సమావేశంపై బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



గణిత ఒలింపియాడ్ తుది దశకు అల్ఫోర్స్ విద్యార్థులు

41 మంది విద్యార్థుల ఎంపిక..
ఉత్సాహంగా తుది దశ పరీక్ష రాసిన విద్యార్థులు



కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన 41 మంది విద్యార్థులు 37వ జాతీయ గణిత ప్రతిభా అన్వేషణ పోటీల్లో భాగంగా నిర్వహించిన రామానుజన్ గణిత ఒలింపియాడ్ తుది దశకు ఎంపికయ్యారు. ఆదివారం పాఠశాలలో నిర్వహించిన తుది దశ పరీక్షను విద్యార్థులు ఉత్సాహంగా రాశారు. అఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లా డుతూ.. గణిత ఒలింపియాడ్‌లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో తార్కిక, విశ్లేషణాత్మక ఆలోచనా శక్తి, సమస్యల పరిష్కార నైపు ణ్యాలు పెరుగుతాయని తెలిపారు. గణితంపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు తమ ప్రతిభను నిరూపిం చుకునేందుకు ఈ పోటీలు చక్కని అవకాశమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే అల్ఫోర్స్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు, బాధిత కుటుంబానికి అండగా ఆకుల నరసన్న పటేల్

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం..
అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): కరీంనగర్ రూరల్ మండలం నగునూరు, జూబ్లీ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ ప్రారంభించారు. రైతులకు కనీస మద్దతు ధర అందేలా పారదర్శకంగా కొనుగోళ్లు చేపట్టాలని, అవసరమైన సదుపా యాలు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఫకీర్‌పేట్‌లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన వెల్పుల సురేందర్ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, కష్టకాలంలో ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్ విండో చైర్మన్ శ్యాసుందర్ రెడ్డి, సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రమేష్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలతో వృద్ధురాలి ఇంటిని కాజేసినట్లు ఫిర్యాదు

మరిది కుమారుడిపై ఆరోపణలు..
కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితురాలు



కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): సంతానం లేని వితంతు వృద్ధురాలి ఇంటిని నకిలీ పత్రాలతో తన భార్య పేరుపై మార్చుకు న్నాడని మరిది కుమారుడిపై ఆరోపణలు వచ్చాయి. గంగాధర మండలం ఉప్పరమల్యా లకు చెందిన వేల్పుల రాధమ్మ సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. తన భర్త మరణా నంతరం ఒంటరిగా ఉంటున్న తన వద్దకు వచ్చిన మరిది కుమారుడు వేల్పుల వెంకటేష్, బ్యాంకులోని రూ. 50 వేలు ఇప్పిస్తానని నమ్మించి పత్రాలపై వేలిముద్రలు తీసుకున్నాడని రాధమ్మ ఆరోపించింది. అనంతరం తన ఇంటిని భార్యవేల్పుల శోభ పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించడంతో పాటు, ఆ ఇంటిపై రుణం కూడా పొందాడని తెలిపింది. ఇటీవల ఈ విషయం తెలుసుకుని అధికారులను ఆశ్రయించినా న్యాయం జరగలేదని, ఇంటి నుంచి వెళ్లిపోవాలని వేధిస్తున్నాడని, తన భూమి విక్రయానికి కూడా అడ్డంకులు సృష్టిస్తు న్నాడని వాపోయింది. గతంలో ప్రజావాణి, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొంది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరింది.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు విజయ్ ఆజాద్ పరామర్శ

వేములవాడలోని నివాసానికి వెళ్లి ?
ఆరోగ్యపరిస్థితిపై ఆరా



మెట్‌పల్లి (సింగిడి): ఇటీవల ప్రమాదవశాత్తు కాలికి గాయమై తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను టీపీసీసీ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ సోమవారం పరామర్శిం చారు. వేములవాడలోని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆది శ్రీనివాస్ కాలికి అయిన గాయం నుంచి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని శ్రీరాజరాజేశ్వర స్వామివారిని ప్రార్థించారు. కొమి రెడ్డి కుటుంబంతో ఆది శ్రీనివాస్‌కు ఉన్న సన్నిహిత అనుబం ధాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం ఆది శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి పండ్లు అందజేశారు. స్పందించిన ఆది శ్రీనివాస్ సంతో షం వ్యక్తం చేస్తూ కొమిరెడ్డి విజయ్ ఆజాద్‌ను శాలువాతో సత్కరిం చారు. శ్రీ రాజరాజేశ్వర స్వామివారి చిత్రపటా లను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, న్యాయ వాది సురభి అశోక్, నాగరాజు, కిషన్, రాజేందర్, తేజ తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్ సభకు భారీగా తరలిరావాలి

బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపు
కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులకు సాగునీటి కష్టాలు

జమ్మికుంట, (సింగిడి): ఈనెల 29న కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న దీక్షా దివస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దీక్షా దివస్ సభ ఏర్పాట్లు, జన సమీకరణ, మండలాలు, గ్రామాల వారీగా నాయకులకు అప్పగించాల్సిన బాధ్యతలు, ప్రజలను సభకు తరలించే కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ సభ విజయవంతానికి కృషి చేయాలని సూచించారు.

కాంగ్రెస్ నిర్లక్ష్యంతోనే సాగునీటి కష్టాలు

అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి పరిస్థితులపై కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. లానినో ప్రభావం పేరుతో రైతుల కష్టాలను పక్కదారి పట్టించలేరని, ఇది కాలం తెచ్చిన కరువు కాదని.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కరువుగా రైతులు భావించే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సాగు నీటిని ఎత్తిపోసి రైతులకు అందించాల్సిన సమయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి సాగునీరు అందించేందుకు కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించి వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రస్తుతం సాగునీటి విషయంలో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోవడంతో రైతులు పంటలు సాగు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు అవసరమైన సమయంలో సాగునీరు అందించకుండా వారి నోట్లో మట్టి కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రైతులకు సాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని, రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించేలా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



ఉద్యమ స్ఫూర్తిని చాటే దీక్షా దివస్

నవంబర్ 29న కరీంనగర్‌లో నిర్వహించనున్న దీక్షా దివస్ బహిరంగ సభ కేవలం రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని, ప్రజల ఆకాంక్షలను గుర్తుచేసే సందర్భమని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఐక్యంగా కదిలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ దిలీప్, వైస్ చైర్మన్ జావీద్, పీఏసీఎస్ చైర్మన్ సంపత్ రావు, కౌండల్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, గందె శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ బాలకిషన్ రావు, సత్యనారాయణ రావు, మాజీ జడ్పీటీసీ నవీన్, లక్ష్మణ్ రావు, సాదవ రెడ్డి, మాజీ ఎంపీపీ తిరుపతి రెడ్డి, వెంకటేష్, సీనియర్ నాయకులు తిరుపతి రావు, సత్యనారాయణ రావు, ఇంద్రసేనా రెడ్డి, రంజిత్, లక్ష్మణ్ రావు, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రకృతి ఆరాధనకు ప్రతీక ఛఠ్ పూజ

తీగలగుట్టపల్లి చెరువు వద్ద ఘనంగా వేడుకలు..
పూజల్లో పాల్గొన్న మేయర్ కోలగాని శ్రీనివాస్



కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): ప్రకృతి పరిరక్షణ, కుటుంబ సంక్షేమం, సామాజిక ఐక్యతకు ఛఠ్ పూజ ప్రతీకగా నిలుస్తుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కార్తీక శుక్ల షష్ఠి సందర్భంగా సోమవారం తీగలగు ట్టపల్లి చెరువు వద్ద నిర్వహించిన ఛఠ్ వేడుకల్లో ఆయన పాల్గొని, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మహిళలతో కలిసి సూర్యభగవానుడికి అర్ఘ్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ,కుటుంబ సంక్షేమం కోసం మహిళలు ఉపవాస దీక్షలతో నాలుగు రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను నిర్వహిస్తారని తెలిపారు. ఉదయ, అస్తమయ సూర్యుడికి అర్ఘ్యం సమర్పించడం ఈ వేడుకల ప్రత్యేకతని, ప్రకృతి ఆరాధనతో పాటు సమానత్వం, సామాజిక ఐక్యత, వ్యవసాయ సంస్కృతికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చి తమ సంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ప్రవాస మహిళలు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

జగిత్యాల మార్కెట్‌ను తక్షణమే చల్గల్‌కు తరలించాలని డిమాండ్..

ధాన్యం కొనుగోలు, రైతులకు మద్దతు ధర కల్పించాలి
నిజామాబాద్ జాతీయ రహదారిపై జీవన్ రెడ్డి, రైతుల బైఠాయింపు

జగిత్యాల ప్రతినిధి (సింగిడి): ధాన్యం కొనుగోలు చేయడం లేదని, మద్దతు ధర కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ మార్కెట్ వద్ద రైతులు, బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావా వసంత సురేష్ మార్కెట్‌ను సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. మార్కెట్‌కు ధాన్యం తెచ్చాక ట్రేడర్లు ధర తగ్గిస్తున్నారని, స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారుల తీరుపై జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులు మాట్లాడుతుండగా మార్కెట్ కార్యదర్శి అక్కడి నుంచి వెళ్లిపోవడంతో ఆగ్రహించిన జీవన్ రెడ్డి, నాయకులు, రైతులతో కలిసి నిజామాబాద్ జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తన పంటను కొనుగోలు చేయాలని ఓ మహిళా రైతు సీఐ కాళ్లు మొక్కడం అక్కడి వారిని కలచివేసింది. అనంతరం జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు మార్కెట్‌కు వస్తున్నారని, ఇంటిగ్రేటెడ్ వెజ్-నాన్ వెజ్ మార్కెట్ కోసం స్థలం కేటాయించడంతో మార్కెట్ యార్డులో స్థలం కొరత ఏర్పడిందని విమర్శించారు. మొన్నటి వరకు క్వింటాల్‌కు రూ. 3 వేలు పలికిన ధర ఇప్పుడు రూ. 2,200కు ఎలా పడిపోయిందని ప్రశ్నించారు. వే-బ్రిడ్జి సదుపాయం ఉన్న చల్గల్ మార్కెట్‌కు తక్షణమే కొనుగోళ్లను పూర్తిస్థాయిలో తరలించి, ట్రేడర్లందరూ అక్కడే మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చల్గల్ మార్కెట్‌కు ధాన్యం తరలిస్తామని మార్కెట్ కార్యదర్శి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శీలం సురేందర్, పోలిశెట్టి మహేష్, నాయకులు శీలం ప్రవీణ్, గాజుల రాజేందర్, గంగారెడ్డి, రాధా కిషన్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు



ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను కమబద్ధీకరించాలి

హామీలు అమలు చేయకుంటే ఉద్యమిస్తాం
కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): జాతీయ ఆరోగ్య మిషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, పొరుగు సేవల ఉద్యోగులందరినీ వెంటనే క్రమబద్ధీకరించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించడంతో పాటు సమ్మె కాలపు జీతాలను పూర్తిగా విడుదల చేయాలని కోరారు. హామీలు అమలు చేయకుంటే ఉద్యోగుల పక్షాన భాజపా ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షుడు రమేశ్ ఆధ్వర్యంలో ఉద్యోగులు బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులకు పూర్తి వేతనాలు, వేతన సవరణ ప్రయోజనాలు కల్పించాలని, ప్రైవేటు ఏజెన్సీలను రద్దుచేసి రాష్ట్ర ఆరోగ్య సంఘం పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బండి సంజయ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, ఉపమేయర్ యాదగిరి సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కుల పరిరక్షణే టీఎన్జీవోల లక్ష్యం

సభ్యత్వం ద్వారా నిబద్ధత కలిగిన ఉద్యోగులను సంఘటితం చేయాలి
టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి



కరీంనగర్: ప్రతినిధి, (సింగిడి): మాతా శిశు ఆసుపత్రిలో టీఎన్జీవోల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి నర్సింగ్ సిబ్బందికి సభ్యత్వాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీఎన్జీవోల సభ్యత్వం కేవలం చందాల సేకరణ కాదని, నిబద్ధత కలిగిన ఉద్యో గులను, హక్కుల కోసం పోరాడే వారిని సంఘటితం చేయడమని అన్నారు. ఎనిమిది దశాబ్దాల చరిత్ర కలిగిన సంఘం ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలందించిన నర్సింగ్ సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. ఉద్యోగులకు ఏ సమస్య ఎదురైనా జిల్లా, రాష్ట్ర సంఘాలు అండగా నిలిచి న్యాయం జరిగే వరకు పోరాడతాయని భరోసా ఇచ్చారు. ప్రతి సభ్యుడు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సంఘం గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, పోలు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీక శోభ

కార్తీక మాసం తొలి సోమవారం ప్రత్యేక పూజలు
భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు.. శివనామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణాలు

జమ్మికుంట, (సింగిడి):: కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దీంతో ఆలయాలన్నీ భక్తి పారవశ్యంతో కార్తీక శోభను సంతరించుకున్నాయి.

కార్తీక మాసంలో పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన సోమవారం కావడంతో భక్తులు పంచామృతాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. విభూది, బిల్వదళాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. మరికొందరు భక్తులు ఆలయ ప్రాంగణాల్లో కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. హరహర మహాదేవ, శంభో శంకర నామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. పట్టణంలోని అత్యంత పురాతనమైన బొమ్మల గుడి శివాలయానికి ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని మరో పురాతన ఆలయమైన విశ్వేశ్వర స్వామి దేవాలయం కూడా భక్తులతో కిటకిటలాడింది.



ఇల్లందకుంటలో భక్తుల సందడి

అపర భద్రాద్రిగా ప్రసిద్ధిగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలోనూ కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మార్మోగింది. అర్చకులు నవీన శర్మ ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలు

తొమ్మిది రోజుల పాటు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు

జమ్మికుంట, (సింగిడి): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 101వ జయంతి మహోత్సవాలను పురస్కరించుకొని స్థానిక సత్యసాయి మందిరంలో ఈ నెల 14, 15 తేదీలలో అఖండ భజన కార్యక్రమంతో జయంతి వేడుకలను ఘనంగా ప్రారంభించినట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలిపారు. నవంబర్ 23న స్వామివారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 16వ తేదీన సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో రుద్రాభిషేకం, విద్యార్థులకు అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నారు. 17వ తేదీన స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో 160 మంది మున్సిపల్ కార్మికులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నారు. 18వ తేదీన స్పందన అనాథ శరణాలయంలోని చిన్నారులకు స్వామివారి తరపున చిరుకానుకలు అందజేయనున్నారు. అలాగే, ఈ నెల 19వ తేదీ గురువారం సత్యసాయి సేవా సంస్థల అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సత్యసాయి మందిరంలో సాయంత్రం 6 గంటలకు త్రిదేవత శక్తి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ నెల 20, 21, 22 తేదీలలో కూడా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 23న స్వామివారి జన్మదినోత్సవం సందర్భంగా ఉదయం మహానగర సంకీర్తన, అనంతరం అభిషేకం, భక్తులకు అన్నప్రసాద వితరణ (నారాయణ సేవ) నిర్వహించనున్నారు. సాయంత్రం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వామివారి ఉయ్యాల సేవ, దివ్య మంగళ హారతి నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేయనున్నట్లు గన్ను సతీష్ కుమార్ వివరించారు. "అందరినీ ప్రేమించు -- అందరినీ సేవించు" అనే భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సందేశాన్ని ఆదర్శంగా తీసుకొని స్థానిక సత్యసాయి సేవా సమితి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోందని, సమాజంలోని ప్రతి ఒక్కరి శ్రేయస్సు కోసం భగవంతుడిని ప్రార్థిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో భక్తులు, మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులు పొందాలని సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.





Singidi Sports
స్పోర్ట్స్ సింగిడి

22 పరుగులతో భారత్ విజయం

ఇదిలా ఉంటే.. ఐదో వన్డేలో భారత్ 22 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 209 పరుగులకు ఆలౌట్ కాగా.. లక్ష్య ఛేదనలో కివీస్ 187 పరుగులకే పరిమితమైంది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ మూడు వికెట్లు పడగొట్టగా.. మహమ్మద్ సిరాజ్ రెండు వికెట్లతో రాణించాడు. ఈ విజయంతో భారత్ వన్డే సిరీస్‌ను కైవసం చేసుకుంది. అయితే మ్యాచ్ ఫలితం కంటే సిరాజ్ జాతీయ జెండాకు ఇచ్చిన గౌరవమే ఇప్పుడు అభిమానుల మధ్య చర్చనీయాంశంగా మారింది.

జాతీయ జెండాకు సిరాజ్ సెల్యూట్..
నెట్టింట ప్రశంసల వర్షం!

న్యూజిలాండ్‌తో జరిగిన ఐదో వన్డేలో టీమిండియా పేసర్ మహమ్మద్ సిరాజ్ చేసిన పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఓ అభిమాని భారత జాతీయ జెండాతో మైదానంలోకి దూసుకొచ్చాడు. అయితే భద్రతా సిబ్బంది అతడిని పట్టుకునే క్రమంలో జాతీయ జెండా కిందపడిపోయింది. అక్కడే ఉన్న ఆటగాళ్లు ఎవరూ స్పందించకపోయినా.. సిరాజ్ మాత్రం బౌండరీ దగ్గరి నుంచి పరుగెత్తుకుంటూ వచ్చి జెండాను చేతుల్లోకి తీసుకున్నాడు. అనంతరం దానిని భద్రంగా మైదానం బయటకు తీసుకెళ్లాడు. జాతీయ జెండా పట్ల సిరాజ్ చూపిన గౌరవానికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. అతడి చర్యను ప్రశంసిస్తూ అభినందనలు తెలుపుతున్నారు.



సచిన్‌తో కలిసి గల్లీ క్రికెట్ ఆడిన
ప్రిన్స్ విలియం దంపతులు



బ్రిటన్ యువరాజు ప్రిన్స్ విలియం, యువరాణి కేట్ మిడిల్టన్ దాదాపు పదేళ్ల విరామం తర్వాత భారత్‌లో పర్యటిస్తున్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ముంబయికి చేరుకున్న వీరిద్దరూ క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌తో సరదాగా గల్లీ క్రికెట్ ఆడారు. అనంతరం సచిన్‌తో కలిసి ముంబయి వీధుల్లో సందడి చేశారు. స్థానిక స్ట్రీట్ ఫుడ్‌ను ఆస్వాదించారు. మంగళవారం ఎర్త్‌షాట్ ప్రైజ్ కార్యక్రమంలో పాల్గొననున్న విలియం దంపతులు.. ఆ తర్వాత దిల్లీ చేరుకుని బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశం కానున్నారు. సచిన్‌తో కలిసి ముంబయి వీధుల్లో సందడి చేస్తున్న విలియం దంపతుల ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

డబ్ల్యూటీఏ ఫైనల్స్‌లో
స్వితోలినా, మిరా ఆండ్రీవా



మహిళల టెన్నిస్ సీజన్ ముగింపు టోర్నీ డబ్ల్యూటీఏ ఫైనల్స్‌లో ఉక్రెయిన్ స్టార్ స్వితోలినా, రష్యా యువతార మిరా ఆండ్రీవా టైటిల్ పోరుకు అర్హత సాధించారు. సెమీఫైనల్లో స్వితోలినా 6--2, 6--1తో చెక్ రిపబ్లిక్ ప్లేయర్ లిండా నొస్కోవాపై సునాయాస విజయం సాధించింది. మరో సెమీఫైనల్లో మిరా ఆండ్రీవా 6--3, 6--4తో అమెరికా క్రీడాకారిణి జెస్సికా పెగూలాను ఓడించింది. దీంతో ఇద్దరూ ఫైనల్లో తలపడేందుకు సిద్ధమయ్యారు. కాగా, స్వితోలినా 2018లో ఛాంపియన్‌గా నిలవగా, 2019లో రన్నరప్‌గా నిలిచింది.

బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్ బై
ప్రియుడిని పెళ్లి చేసుకుని ఫొటోలు పంచుకున్న బ్యూటీ!



తమిళ, తెలుగు సినిమాల్లో నటిగా గుర్తింపు తెచ్చుకున్న మిర్నాళిని రవి వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టారు. తన చిరకాల ప్రియుడు, ఆధ్యాత్మిక ప్రసంగకర్త మహావిష్ణును ఆమె వివాహం చేసుకున్నారు. నవంబర్ 15న మలేషియాలోని లంకావి ద్వీపంలో కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో హిందూ సంప్రదాయం ప్రకారం వీరి వివాహ వేడుక జరిగింది. తాజాగా మిర్నాళిని తన పెళ్లి ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అభిమానులు, సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. విశేషమేమిటంటే.. వీరిద్దరి పరిచయం ఏడేళ్ల క్రితమే మొదలైంది. స్నేహంగా మొదలైన పరిచయం ప్రేమగా మారడంతో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ ఏడాది ఆగస్టులోనే వీరి నిశ్చితార్థం జరిగగా.. నవంబర్ 15న పెళ్లి చేసుకుని ఒక్కటయ్యారు. ఇక మిర్నాళిని రవి సినీ ప్రయాణం విషయానికి వస్తే.. సోషల్ మీడియాలో టిక్‌టాక్, డబ్‌స్మాష్ వీడియోలతో గుర్తింపు తెచ్చుకున్న ఆమె 'సూపర్ డీలక్స్' సినిమాతో వెండితెరకు పరిచయమయ్యారు. 'గద్దలకొండ గణేష్', 'ఎనిమీ', 'కోబ్రా', 'మామా మశ్చీంద్ర', 'రోమియో' వంటి చిత్రాల్లో నటించారు. ముఖ్యంగా 'ఎనిమీ' సినిమాలోని 'డమ్ డమ్' పాటతో మరింత పాపులర్ అయ్యారు.

ఆకట్టుకుంటోన్న 'అన్బుడన్ మహి' ఫస్ట్ లుక్



తమిళ నటుడు, సంగీత దర్శకుడు జి. వి. ప్రకాష్ కుమార్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'అన్బుడన్ మహి'. 'జో' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు హరిహరన్ రామ్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాళవిక మనోజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. క్రికెట్ నేపథ్యంలో సాగే ప్రేమకథగా రూపొందుతోన్న ఈ చిత్రంలో జి. వి. ప్రకాష్ గతంలో ఎన్నడూ కనిపించని విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. ఆయన క్రికెటర్‌గా నటించడంతో పాటు, ఈ చిత్రానికి సంగీతాన్ని కూడా అందిస్తున్నారు. మాజీ భారత క్రికెట్ కెప్టెన్ ఎంఎస్ ధోనీకి అభిమానిగా ఆయన పాత్ర ఉంటుందని సమాచారం. అనౌన్స్‌మెంట్‌తోనే మంచి బజ్ క్రియేట్ అయిన ఈ చిత్రం నుంచి తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. 'ఆమె కళ్లలో అతనికి ప్రేమ దొరుకుతుంది' అనే క్యాప్షన్‌తో విడుదల చేసిన ఈ ఫస్ట్ లుక్‌లో క్రికెట్, ప్రేమను మేళవిస్తూ ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో సినిమాపై అంచనాలు పెంచారు. లార్క్ స్టూడియోస్, ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉండగా.. 2027 ప్రారంభంలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

మన కలలు మాత్రం ఎప్పుడూ చిన్నవిగా ఉండకూడదు
రుహాణి శర్మ



యంగ్ బ్యూటీ రుహాణి శర్మ 'ఆకాశంలో ఒక తార' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, పవన్ సాదినేని కాంబోలో రాబోతున్న ఈ చిత్రంలో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా నటిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా నవంబర్ 20న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో, తాజాగా మూవీ మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఇక ఈ వేడుకలో పాల్గొన్న రుహాణి శర్మ సినిమా గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. 'ఆకాశంలో ఒక తార' సినిమా కథ తనకు వ్యక్తిగతంగా ఎంతో దగ్గరైందని ఆమె తెలిపారు. ఎందుకంటే తాను కూడా హిమాచల్ ప్రదేశ్‌లోని ఒక చిన్న గ్రామం నుంచి ఇండస్ట్రీకి వచ్చానని గుర్తు చేసుకున్నారు.

చిన్నతనంలో తనను చూసి ఎవరైనా.. ఒక రోజు నువ్వు ఈ పెద్ద స్టేజీ మీద ఇలా నిలబడతావు అని చెప్తే, తాను అసలు నమ్మి ఉండేదాన్ని కాదని చెప్పారు. ఈ సినిమాలోని భావోద్వేగాలు తన నిజ జీవిత ప్రయాణానికి చాలా దగ్గరగా ఉండటంతో తాను ఈ చిత్రంతో పూర్తిగా కనెక్ట్ అయ్యానని రుహాణి తెలిపారు. తాను జీవితంలో గట్టిగా నమ్మే విషయం ఒక్కటేనని.. మన పరిస్థితుల కారణంగా ఎప్పుడూ మన కలలను పరిమితం చేసుకోకూడదని ఆమె స్పష్టం చేశారు. మన చుట్టూ ఎలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ, మన కలలు మాత్రం ఎప్పుడూ చిన్నవిగా ఉండకూడదని, పెద్ద కలలు కంటూ వాటి సాధనకోసం కష్టపడాలని రుహాణి శర్మ చెప్పుకొచ్చారు.



ఇష్టం లేకపోయిన ఒప్పుకోవాల్సి వచ్చింది..

సిద్ధార్థ్, త్రిష జంటగా నటించిన 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' చిత్రంపై షాకింగ్ కామెంట్స్ చేసింది నటి అర్చన. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయినప్పటికీ ఇందులో త్రిష స్నేహితురాలు (లల్లి) పాత్రలో నటించడం వల్ల తన కెరీర్‌కు నష్టం వాటిల్లిందని రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. 'అప్పటికే హీరోయిన్‌గా పరిచయమై అవకాశాలు అందుకుంటున్న సమయంలో, 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' చిత్రంలో సహాయ నటి పాత్ర చేయడం నా కెరీర్‌ను దెబ్బతీసింది. ఆ సినిమా తర్వాత పెద్ద నిర్మాణ సంస్థలు నన్ను మెయిన్‌స్ట్రీమ్ హీరోయిన్‌గా కాకుండా కేవలం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానే చూడటం మొదలు పెట్టాయి' అని తెలిపింది. అలాగే సినిమాలో నా పాత్రకు కళ్ళద్దాలు పెట్టడం నాకు ఏమాత్రం ఇష్టం లేదు. కానీ నటికి కళ్ళు ప్రధానమని చెప్పి ఇష్టం పెట్టించారు. దీంతో ఇష్టం లేకపోయిన ఒప్పుకోవాల్సి వచ్చింది. హీరోయిన్ స్నేహితురాలిగా నటిస్తే భవిష్యత్తులో హీరోయిన్‌గా అవకాశాలు రావడం కష్టమని నాకు ముందే తెలుసు.

ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
మంగళవారం
17-11-2026

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737